వనితా
గత వారంలో జరిగిన వార్తలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital

పరువు హత్యలకు అడ్డుకట్ట వేసిన కర్ణాటక 5లో

పనిమనిషికి కూడా కోటి విలువైన ఫ్లాట్

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-4-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 66 పేజీలు: 16 వెల: 6.50

# పుష్కరాల్లోగా 'పోలవరం'

## ప్రతి ఎకరా భూమికి జలహారతి ఇస్తా
## శ్రీశైలం నీరంతా సీమకే వినియోగించే అవకాశం
## 2014 సిబిఎన్‌ను కాదు.. 1995నాటి చంద్రబాబును
## అమరావతే ఇక మన రాజధాని
## యాడికి సభలో సిఎం చంద్రబాబు



**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో గోదావరి నదిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టును 2027 గోదావరి పుష్కరాల్లోగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తానని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాడు ప్రజల హర్ష ధ్వనులమధ్య వెల్లడించారు. పోల వరం పూర్తి అయితే గోదావరి జలాలను, కృష్ణ డెల్టాకు, విశాఖ పట్నం వరకు తీసుకెళ్ల వచ్చని వెల్లడించారు. గోదావరి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు నల్లమల సాగర్‌కు తదితర వాటికి వినియోగించ వచ్చని తద్వారా శ్రీశైలం జలాశయంలో మన వాటా నీళ్లన్నీ రాయలసీమకు ఇచ్చే అవకాశం ఉంటుందని, ప్రతి ఎకరాకు నీరిచ్చి జల హారతి ఇవ్వాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అమరావతే ఇక మనరాజధాని అని ప్రజల హర్ష ధ్వనులమధ్య సీఎంచెబుతూ పిచ్చి ముదిరి మావిగాన్ మాటలు మాట్లాడుతున్నాడని వైసిపి అధినేత వైఎస్.జగన్ మోహన్‌రెడ్డిపై సీఎం తీవ్రసస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారులు జాగ్రత్తగా పని చేసి ప్రజలకు సేవలు అందించాలని నేను 2014 సీబిఎన్ కాదు 1995 సిబిఎన్ అనేది గుర్తించుకోవాలని, రాబోయే రోజుల్లో ఆకస్మిక తనిఖీలకు జిల్లాలకు వస్తానని, బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించి మంచిపేరు తెచ్చుకోవాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అనంతపురంజిల్లా యాడికిలో జలధార నీటి >>2



సోమవారం యాడికిలో సిఎం చంద్రబాబు సభకు హాజరైన రైతులు, అభిమానులు

**ప్రజల ముందే ప్రగతి నివేదికలపై సిఎం చంద్రబాబు ప్రెజెంటేషన్** 2లో



# అమరావతి బిల్లుకు రాష్ట్రపతి ముర్ము ఆమోద ముద్ర

## గెజిట్ నోటిఫికేషన్ విడుదల
## ఆంధ్రప్రదేశ్ రాజధానికి పూర్తి చట్టబద్ధత



**విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని విషయంలో కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజ ధానిగా అమరావతిని నిర్ధారిస్తూ కేంద్ర న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీ యాల్లో, అభివృద్ధి పథంలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది. అమ రావతికి ఏకైక రాజ ధానిగా శాశ్వత చట్టబద్ధత కల్పించే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన (సవరణ) బిల్లు 2026 సోమవారం రాష్ట్రపతి ఆమోదించారు. తదనంతరం వెనువెంటనే కేంద్ర న్యాయశాఖ అమ రావతి రాజధాని గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇప్పటికే పార్లమెంట్‌లోని ఉభయ సభల ఆమోదం పొందిన ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం తర్వాత ఈ >>2

# ఏలూరును ముంచిన తుఫాను

**విరిగిపడిన హోర్డింగులు**

**ఎండల నుంచి తాత్కాలిక ఉపశమనం**

**ఏప్రిల్ 6, ఏలూరు జిల్లా బ్యూరో :** ఏలూరు జిల్లాలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాల్లో సోమవారం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసి బీభత్సం సృష్టించింది, ఇది వేసవి ఎండల నుండి తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, పలుచోట్ల చెట్లు విరిగిపడటం వంటి నష్టానికి దారితీసింది. సాధారణ నుంచి విస్తారమైన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ముందుగానే హెచ్చరించింది అయితే ఈదురు గాలులతోపాటు ఏలూరు పట్టణంలో సుడిగాలి బీభత్సం సృష్టించడంతో నగరంలోని ఫ్లెక్సీలు, హోర్డింగులు విరిగిపడ్డాయి అలాగే రోడ్డు ప్రక్కనగల షెడ్లపై రేకులు ఎగిరి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి దీంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది. ఊహించని ఈ గాజులు వర్షాలు కారణంగా ఏలూరు పట్టణంతో పాటు చుట్టుపక్కల మం డలాల్లో చెట్లు కూలిపోవడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్నిచోట్ల రోడ్లు జలమయం కావడం వంటి పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు.





# 9 మంది పోలీసులకు మరణశిక్ష

## తమిళనాట లాకప్‌డెత్ కేసులో మదురై కోర్టు సంచలన తీర్పు

**మదురై, ఏప్రిల్ 6:** ఆరేళ్ల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తమిళనాడులోని సాతన్‌కుళం పోలీస్‌స్టేషన్‌లో తండ్రీకొడుకుల లాకప్‌డెత్ కేసులో మదురై కోర్టు సోమ వారం సంచలన తీర్పు వెలువరించింది. సాతన్‌కుళంలో బెన్నిక్స్, జయరాజ్‌లను చిత్రహింసలకు గురిచేసి హత్య చేసిన 9 మంది పోలీసులకు మరణశిక్ష విధించింది. 2020జూన్‌లో పి.జయరాజ్, అతని కుమా రుడు జె.బెన్నిక్స్‌ల కస్టడీ చిత్రహింసలు, మరణాలలో వారిపాత్రకు గాను మదురైలోని మొదటిఅదనపు జిల్లా, సెషన్స్ కోర్టు తొమ్మిది మంది నిందితులను >>2

**28న విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన** 2లో



సనత్ నగర్‌రోడ్డు

## విజయవాడలో ట్రాఫిక్ నియంత్రణకు
# ప్రత్యామ్నాయ రోడ్లు

## రూ.105 కోట్లు మంజూరు
## 80 అడుగుల సనత్‌నగర్ రోడ్డు ప్రారంభం

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరాన్ని శివారు ప్రాంతాలతో కలిపే ప్రధానమైన నిర్మాణానికి ముహర్తం ఖరారైంది. మంగళవారం మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ చేతుల మీదుగా సనత్‌నగర్ రహదారి ప్రారంభోత్సవంతోపాటు, ఈ మూడు రోడ్ల నిర్మాణానికి కూడా శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడించారు. ఈ విస్తరణ వల్ల తాడిగడప మున్సిపాలిటీతో పాటు పెనమలూరు నియోజకవర్గ ముఖచిత్రమే మారబో తోందని పేర్కొన్నారు. సనత్‌నగర్‌లో ప్రస్తుతం విస్తరించిన రోడ్డుని నేరుగా తాడిగడప వందడుగుల రోడ్డు వరకూ పొడిగించనున్నట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. మహానాడు రోడ్డును పోరంకి నుం చి నిడమానూరు ప్రధాన రహదారి (మురళీ రిసార్ట్స్ రోడ్డు) వరకూ, ఆటోనగర్ బస్టాండ్ పక్క నుంచి ఉన్న రోడ్డును నేరుగా మురళీనగర్ వరకూ 80అడుగుల రోడ్డుగా విస్తరణ, బల్లెంవారివీధి నుంచి నిడమానూరు ప్రధాన రహదారి వరకూ మరో రోడ్డు విస్తరణ పనులకు ఈ నెల 7వ >>2

# సౌర ఫలకాలతో కోతలు లేని విద్యుత్

## రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
## రానున్న రోజుల్లో వ్యవసాయ కనెక్షన్లకు సౌర విద్యుత్
## ఈ విద్యా సంవత్సరంలోనే పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ప్రారంభం



సోమవారం పిడుగురాళ్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

**గుంటూరు ఏప్రిల్ 6 ప్రభాత వార్త ప్రతినిధి :** పీఎం సూర్య ఘర్ పథకం క్రింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గృహ అవసరాలకు కోతలు లేని విద్యుత్ అందుతుందని రాష్ట్ర ఇంధన శాఖ , పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా మాచవరం మండలంలోని నాగేశ్వరపురం తం డాలో 79 గృహాలకు సౌర ఫలకాల ఏర్పాటు చేసే కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి , జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, గుర జాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావులు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ 200యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం ఉన్న ఎస్సీ,ఎస్టీగృహాలకు వంద శాతం సబ్సిడీతో ఉచితంగా సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేస్తా మన్నారు. రానున్న రోజుల్లో వ్యవ సాయ కనె క్షన్లకు సైతం సౌర విద్యుత్ అంది స్తామన్నారు. పీఎం సూర్యఘర్‌లో 2 కిలోవాట్ సోలార్ ప్యా నెల్స్ ఏర్పాటుకు రూ1.25 లక్షలు ఖర్చు అవు తుందని రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీలకు ఉచితంగా 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తు న్నామన్నారు. ఓసీ, బీసీ కులాలకు చెందిన లక్షకు పైగా సూర్యఘర్ కనెక్షన్లు రాయితీ మీద అం దించామన్నారు.బీసీలకు రూ.20 వేలు అదనంగా చెల్లించి రూ.98 వేల రాయితీని కూటమి ప్రభుత్వం అందిస్తోందని అన్నారు.ఈ వేసవికాలం లోపు 6 లక్షల సూర్యఘర్ ఉచిత కనెక్షన్లు పూర్తి చేస్తామని రాబోయే రోజుల్లో వ్యవసాయానికి పగటి పూట 9 గంటల సోలార్ విద్యుత్ ను అందిస్తామని స్పష్టం చేశారు.22 నెలల్లో విద్యుత్ చార్జీలను ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. పేదలకు వెయ్యి రూపా యిల పింఛను పెంచేందుకు వైసీపీ ప్రభుత్వానికి ఐదేళ్లు పట్టిందని గత ప్రభుత్వంలో కిలో మీటర్ రోడ్డు కూడా వేయ లేదని ఎద్దేవా చేశారు.

**ఈ ఏడాదిలోనే అందుబాటులోకి పిడుగురాళ్ల మెడికల్ కాలేజి** :పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో నిర్మాణమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రిని ఈ విద్య సంవత్సరంలోనే ప్రారంభిస్తామని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కళాశాల, ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ >>2



# ఐపిఎల్.. విషాదం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కోర్టు ఉద్యోగులు దుర్మరణం

**గంగవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా గంగవరం మండలం వైయస్సార్ జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెం దిన ఇద్దరు కోర్టు ఉద్యోగులు దుర్మరణం చెం దారు. మృతులిద్దరూ ఆప్తమిత్రులు కావడం విశేషం. ఇద్దరు తిరుపతిలోని కోర్టులో పని చేస్తూ వారాంతపు సెలవును బెంగళూరు లోని ఐపీఎల్ మ్యాచ్ తిలకించి వస్తు విగత జీవులుగా మారడంఅందరిని కలిసి వేసింది. ఈ దుర్ఘటకు సంబంధించిన వివరాలకు వెళ్తే.. తిరుపతికి చెందిన ఐదు మంది ఈనెల 5న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్ తిలకించడానికి కారులో వెళ్లారు. రాత్రి మ్యాచ్ ముగిసిన అనంతరం బెంగళూరు నుండి తిరుపతికి బయలుదేరారు. సరిగ్గా గంగవరం వైఎస్ ఆర్ జంక్షన్ వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ హఠాత్తుగా బ్రేక్ వేయటంతో లారీని తప్పించబోయి పక్కకు తిప్పటంతో కాదు వెనుక భాగంలో కుర్చోవున్న హరీష్, యుగంధర్ దుర్మరణం >>2



# టెహ్రాన్ వర్సిటీపై ఇజ్రాయెల్ దాడులు

## ఓ పెట్రోకెమికల్ ప్లాంట్ ధ్వంసం
## ఐఆర్‌జిసి ఇంటెలిజెన్స్ చీఫ్ మృతి
## ఒప్పందానికి రాకుంటే ఇరాన్‌కు నరకమే: ట్రంప్
## 45రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదన తిరస్కరించిన ఇరాన్

**టెహ్రాన్, టెల్ అవీవ్, వాషింగ్టన్, ఏప్రిల్ 6:** ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికాల వైమానిక దాడుల కారణంగా 13 మంది మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున టెహ్రాన్‌కు నైరుతి దిశలో ఉన్న బహారెస్థాన్‌లోని ఒక నివాస భవనంపై వైమానిక దాడి జరిగింది. టెహ్రాన్‌లోని షరీఫ్ యూని వర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పైనా దాడులు అమెరికా, ఇజ్రాయెల్‌సేనలు దాడులు చేసాయి. క్యాంపస్ సమీపంలోని సహజవాయువు సరఫరా చేసే పైపులైన్ లక్ష్యంగా దాడులుజరిగాయి. క్యాంపస్ పక్కనే ఉన్న సహజవాయువు పంపిణీ కేంద్రం కూడా వైమానిక దాడుల్లో దెబ్బతిందని ఇరాన్ ప్రకటించింది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ దాడులపై ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. ఇరాన్‌లోని కుర్దులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌లో నిరసనకారులకు చేరవేసేందుకు తాము రహస్యంగా ఆయుధాలు పంపిస్తే, అవి వారికి చేరలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో నిరసనకారులకు ఆయుధాలు చేరవేయాలనే ఉద్దేశంతో కుర్దుల ద్వారా వాటిని పంపించామని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున తుపాకులు పంపించినట్లు తెలిపారు. కానీ ఈ ఆయుధాలు నిరసనకారులకు చేరలేదని అనుకుంటున్నానని, వాటిని కుర్దులు తమ వద్దనే ఉంచుకున్నట్లుగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇరాన్‌లో ఆందోళనలు చెలరేగిన విషయం తెలిసిందే. ఇక్కడి ప్రభుత్వాన్ని పడగొట్టాలనే ఉద్దేశంతో అమెరికా ఆయుధాలను పంపించే ప్రయత్నం చేసింది. ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న కుర్దుల ద్వారా నిరసనకారులకు ఆయు ధాలను చేరవేయాలనుకుంది. కానీ ఈ ఆయుధాలు నిరసనకారులకు చేరకుండా కుర్దులు తమ వద్దనే ఉంచుకున్నారని తాజాగా ట్రంప్ ఆరోపిం చడం గమనార్హం. అలాగే ఇజ్రాయెల్ తాజాగా సోమవారం సౌత్‌పార్స్ పెట్రో కెమికల్‌ప్లాంట్‌పై దాడిచేసింది. ఈ దాడిలో ఒక ఐఆర్‌జిసి సైనికుడు కూడా చనిపోయాడు. ఇదిలా ఉంటే ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జిసి >>2

# పిడుగు పడి ఇద్దరు మృతి

## మరో నలుగురికి తీవ్ర గాయాలు

**పుల్లలచెరువు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పుల్లలచెరువులో ఓ విషాధకరమైన సంఘటన చోటు చేసుకుంది. అదేమనగా సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం ఉరుములు మెరుపులతో కురవడంతో పిడుగు పాటు సంఘటనలు రెండు కుటుంబాల్లో విషా ధాన్ని నింపాయి. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ దుర్ఘటనల్లో ఇద్దరు ప్రాణాలుకోల్పోగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అకాల వర్షాలతో కూడిన ఉరుములు, మెరుపులు ఒక్క సారిగా విరుచుకుపడడంతో ఈప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

**పొలం పనుల నుంచి వస్తూ ప్రాణాలు కోల్పోయిన రైతు :** మండలంలోని ఎండ్రపల్లి గ్రామంలో మురారిపల్లెకు చెందిన బొందలపాటి చిన్న చెన్నయ్య కుమారుడు నాగయ్య సోమవారం పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా అకాలంగా వర్షం మొదలైంది. ఉరుములు, మెరుపులతో వాతావరణం మారిన క్షణాల్లోనే అతడిపై పిడుగు పడింది. తీవ్రంగా గాయపడిన చెన్నయ్యను స్థానికులు వెంటనే యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతడు మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో మురా రిపల్లె గ్రామంలో విషాధం అలుముకుంది.

**ఫ్యాక్టరీలో వలస కార్మికులపై పిడుగు :** మండలకేంద్రంలోని మొక్కజొన్న ఫ్యాక్టరీ పరిధిలో జరిగిన మరో ఘటనలో ఐదుగురు వలస కార్మికులు పిడుగుపాటుకు గురయ్యారు. బీహార్ రాష్ట్రానికి చెందిన కన్నయ్య(18) అనే యువకుడు ఈ ఘటనలో మృతిచెందగా అజిత్ కుమార్, రజినిసుకుమార్, నితీష్ కుమార్, రాజు కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరం దరూ బీహార్‌లోని అచరా గ్రామానికి చెందిన వారని సమాచారం. సోమవారం మధ్యాహ్నం వరకు సాధారణంగా సాగిన పనులు, ఒక్క సారిగా మారిన వాతావరణంతో ప్రమాదకరంగా మారాయి. ఆకాశం మబ్బులతో కమ్ముకుని, ఉరుములు, మెరుపులు తీవ్ర రూపం దాల్చాయి. ఈసమయంలో ఒక్క సారిగా భారీ పిడుగు పడటంతో అక్కడ పని చేస్తు న్న కార్మికులు నేలకొరిగి పోయారు. >>2

7-4pg2exHMNWJQE.qxd:7-4pg2exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1





# పుష్కరాల్లోగా 'పోలవరం'

>> భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమంలో 100రోజులయాక్షన్ ప్లాన్‌ను సీఎం విడుదలచేశారు. ఈ సందర్భంగా నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత పేరుతో రూపొందించిన యాప్‌ను సీఎం ఆవిష్కరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు ప్రత్యేకప్రాధాన్యత ఇస్తోందన్నారు. సాగునీటి విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గేమ్ ఛేంజర్‌గా మారబోతున్నాయన్నారు. నేరేడు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి వచ్చిందన్నారు. ఏలూరు ప్రాంతంలో చింతలపూడి ప్రాజెక్టును చేపడుతామన్నారు. ప్రకాశం జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టును కూడా పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. రాయలసీమ జిల్లాలో సాగునీటి సౌకర్యాలు పెంపొందించి ప్రతి ఎకరాకు నీరిచ్చేందుకు చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. నీరు మనందరి సర్వస్వమని నీటిని కాపాడుకోవడానికి 100 రోజుల యాక్షన్‌ప్లాన్‌ను చేపట్టామని సీఎం చంద్రబాబు తెలియజేశారు. నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు,తుంపెర సేద్యం, సూక్ష్మసేద్యం లాంటి ప్రయత్నాలు చేసి ముందుకెళ్లామని, నీటి భద్రత కార్యక్రమలో రైతులు సాగునీటి సంఘాల భాగస్వాములుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ప్రస్తుతం మైక్రో ఇరిగేషన్‌కు 1031 కోట్లు కేటాయిస్తూ దేశంలోనే 1గా ఉన్నామని, లిఫ్ట్ ఇరిగేషన్‌తో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మారిందన్నారు. హార్టికల్చర్‌లో దేశంలోనే అగ్రస్థానంలో ఆంధ్ర ఉందని సీఎం తెలియజేశారు. మన రాష్ట్రంలో జల సంరక్షణ చర్యల్లో భాగంగా 1.92 మీటర్ల మేర అదనంగా పెంచగలిగామని,గత ఏడాది వేసవి ముందు 8 వేసవి తర్వాత 3 మీటర్లుగా భూ గర్భ జలాలు ఉన్నాయన్నారు. అనంతపురం జిల్లాలో 13 మీటర్ల మేర ఉంటే ఇప్పుడు 11 మీటర్లకు భూ గర్భ జలాలు అందుబాటులోకి వచ్చాయని తెలుపుతూ, అన్నమయ్య జిల్లాలో దీనిని ఒక ప్రజా ఉద్యమంగా చేపట్టి విజయం సాధించారని, అనంతపురం, ఇక్కడ జిల్లాలు కూడా ఆ విధంగా ప్రజా ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఖరీఫ్‌కు 547 టీఎంసీలు, రబీకి 343 టీఎంసీలు, పరిశ్రమలకు 28టీఎంసీలు,సాగునీటికి 158 అవసరం అవుతుందన్నారు. ఈ ఏడాది 74 టీఎంసీల నీరు అనంతపురం వరకు హంద్రీనీవా నీటిని తీసుకొచ్చామని హంద్రీనీవా ద్వారా చిట్టచివరి భూమికి నీరుతీసుకెళ్తున్నట్లు, విద్యుత్ చార్జీలను పెంచకుండా ప్రభుత్వం ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు.

**పిచ్చి ముదిరి వైఎస్.జగన్ మావిగన్ మాటలు :** ఒక దిక్కుమాలిన వైసిపి మాత్రమే రాష్ట్రానికి ద్రోహం చేసిందని, పిచ్చి ముదిరి మావిగన్ అంటూ పెద్ద పేరు తీసుకొచ్చారని రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. గత పాలకులు రాష్ట్ర ప్రజలకు అడ్రస్ లేకుండా చేశారని, ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి గర్వంగా చెప్పేరోజు వచ్చిందని సీఎం వ్యాఖ్యానించారు.

గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అని సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు. పార్లమెంట్‌లో 50 పార్టీలు ఉంటే వైసిపి మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని ఆయన స్పష్టం చేశారు. అమరావతి అని పలకడానికి ఇష్టం లేని వ్యక్తులు మా విగన్ అంటున్నారని, బాబాయిని చంపి నా చేతుల్లో కత్తిపెట్టిన వారు ఏ రకం రాజకీయాలు చేస్తారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే ఓర్వలేక ప్రస్టేషన్‌లో అవినీతి జరిగిందంటున్నారని ఆయన ఆరోపించారు. 2047 నాటికి ఏపిని ప్రపంచంలోనే అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యతతీసుకున్నానని, దీని కోసం ప్రణాళికలు సిద్ధం చేశానని, రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే ఓర్చుకోలేక పోతున్నారన, గత పాలకులు రాష్ట్రంపై పగబట్టా రాష్ట్రానికి పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తుంటే ఓర్వలేకపో తున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడులు తీసుకొస్తుంటే వారిని బెదిరిస్తున్నారని, ఇలాంటి వారిని దూరం పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ సూపర్-6 పథకాల ద్వారా చేయూతనందిస్తున్నామని సుపరిపాలనకు ప్రజలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నేను 2014 సీబీఎన్ కాదని 1995 సిబిఎన్ అనే విషయాన్ని గుర్తించుకోవాలని అధికారులకు హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో అమరావతి చట్టబద్దతపై ప్రజలను సీఎం అడగగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సభకు ముందు వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు.అనంతరం పెండేకల్లు రిజర్వాయర్‌ను పరిశీలించారు.

యాడికి మండల వేములపాడు తాడిపత్రి నియోజకవర్గం టిడిపి కార్యకర్తలు, నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, ఎంపి అంబికా లక్ష్మినారాయణ, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి, ప్రభుత్వవిప్ కాలువశ్రీనివాసులు, టిడిపి యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి, అనం తపురం, శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, గుమ్మనూరు జయరామ్, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణిశ్రీ తదితర నేతలు రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లాఎ స్పీ జగదీష్ తదితర అధికారులు సభను పర్యవేక్షించారు.



సోమవారం యాడికి సభ వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

## ప్రజల ముందే ప్రగతి నివేదికలపై సిఎం చంద్రబాబు ప్రెజెంటేషన్

### యాడికి సభలో అధికారులకు ముచ్చెమటలు

### అమరావతి చట్టబద్ధతపై ప్రజల నుంచి మంచి స్పందన

### ఇసుక, కరెంటుపై సిఎం ఎదుటే అసంతృప్తి: సీరియస్ అయిన ముఖ్యమంత్రి

**అనంతపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడపత్రి శాసనసభ నియోజకవర్గం యాడికి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ మైదానంలో జలధారనీటి భద్రతసాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై సోమవారం జరిగిన సీఎం చంద్రబాబు నాయుడు సభ గ్రాండ్ సక్సెస్ అయింది. సభలో ఉన్న రైతులు, ఇతర వర్గాల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. సభలో ప్రజల ముందే నియోజకవర్గ, జిల్లాస్థాయి అధికారుల సమక్షంలో రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రగతి నివేదికలపై సమీక్ష జరపడం ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ ప్రక్రియ అధికారుల గుండెల్లో బెంబేలు పుట్టించింది. ప్రగతి నివేదికలు సరిగా లేని వారిపై మెమో జారీ చేయాలని, సస్పెండ్ చేయాలని సీఎం చంద్రబాబు ఇలాంటి ఆదేశాలు సభలో ఇవ్వకపోయినప్పటికీ తనదైన శైలిలో చురకల అంటించారు. ఐ వి ఆర్ ఎస్ సర్వే ప్రకారం వివిధ శాఖల పనితీరు రాష్ట్రస్థాయిలోను, జిల్లాస్థాయిలోను, నియోజకవర్గస్థాయిలోనూ ఎలా ఉందో తాను తెలుసుకున్న వివరాలను సభలో సీఎం చంద్రబాబు ప్రజల ముందు ఉంచుతూ వచ్చారు. ఒక్కొక్క శాఖ తరపున వివరిస్తూ సంబంధిత అధికారిని వేదిక వద్దకు పిలిపించి ప్రజల ముందే సీఎం మాట్లాడడం విశేషం. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తూ ప్రగతి నివేదికలు తక్కువగా ఉన్న అధికారులను సరి చేసుకోవాలని సీఎం హెచ్చరించారు. ఒకానొక సమయంలో కొందరు అధికారులు రాకపోవడంతో వాళ్ళు ఎందుకు రాలేదని జిల్లా కలెక్టర్ ఆనంద్ ను ప్రశ్నిస్తూ వివరణ అడగడం కలెక్టర్ కూడా తగిన సమాధానం ఇవ్వడం జరిగింది. ప్రగతి నివేదికలు సీఎం చంద్రబాబు నాయుడు చదివే సమయంలో విద్యుత్ సరఫరా, ఇసుక సరఫరా విషయంలో ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తం అయ్యింది. విద్యుత్ సరఫరా ను 24 గంటలు అందిస్తున్నామని , రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని విద్యుత్ ట్రాన్స్కో అధికారి సహజ ధోరణిలో సభలో సీఎం సమక్షంలో చెప్పేందుకు ప్రయత్నించాడు. విద్యుత్ సరఫరా సరిగా లేదని, అధికారులు చెప్పింది కరెక్ట్ కాదని సభలో ఉన్న పలువురు రైతులు చేతులు ఊపుతూ అసంతృప్తి వ్యక్తం చేయడంతో సీఎం సీరియస్ అయి రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను సీఎం వివరిస్తూ ఉచితంగా ఇసుకను తీసుకెళ్లేందుకు ఎవరైనా అడ్డుకుంటున్నారా అని సీఎం సభలో ప్రజలను ప్రశ్నించారు. ఉచితంగా తీసుకెళ్లని ఇవ్వడం లేదని, అడ్డుకుంటున్నారని సభలో కొందరు ప్రజలు లేచి చెప్పడంతో సభలోనే సీఎం సంబంధిత అధికారులపై సీరియస్ అయ్యారు. రాబోయే రోజుల్లో ఎక్కడైనా ఇలాంటివి జరిగితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశానికి హాజరు గాని అధికారుల గురించి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రసంగానికి ముందు ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. సభ ముగిసిన తర్వాత పెండేకల్లు రిజర్వాయర్ వద్ద కు సీఎం వెళ్లారు. అక్కడ రైతులతో ముచ్చటించారు. వేములపాడు వద్ద తాడపత్రి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు, నాయకులతో సీఎం చంద్రబాబు ముచ్చటించారు. సీఎం పర్యటన సక్సెస్ కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## విజయవాడలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ రోడ్లు

>> తేదీన శంకుస్థాపన చేయనున్నారు.విజయవాడ నగరంలో ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేస్తామంటూ గత సంవత్సరం ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని ఈ మూడు ప్రధాన రహదారులను సీఆర్‌డీఏ ( ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ) ఆధ్వర్యంలో చేపట్టేందుకు దాదాపు రూ.105 కోట్లు మంజూరు చేశారు.విజయవాడను శివారు ప్రాంతాలతో కలిపేలా : విజయవాడ తూర్పు, గన్నవరం, పెనమలూరు ఈ మూడు నియోజకవర్గాలను అనుసంధానం చేసే కీలక రహదారులివి. వీటి విస్తరణ పూర్తయితే విజయవాడ శివారులోని పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాలకు అత్యంత సులభంగా వెళ్లిపోవచ్చు. అంతేకాకుండా విజయవాడలోని బందరురోడ్డు, ఎన్‌హెచ్ 16 జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీ కూడా భారీగా తగ్గే అవకాశముంది. ప్రధానంగా కానూరు, తాడిగడప, పోరంకి, నిడమానూరు, గంగూరు, ఎనికేపాడు, పెనమలూరు, కంకిపాడు ప్రాంతాలకు వెళ్లే వాహనాలను ఈ ప్రత్యామ్నాయ దారుల్లోకి మళ్లించేందుకు వీలవుతుంది. మహానాడు రోడ్డులోకి జాతీయ రహదారి నుంచి ప్రవేశిస్తే విజయవాడతో ఎటువంటి సంబంధం లేకుండా నేరుగా పోరంకి, నిడమానూరు ప్రధాన రహదారిలోకి వెళ్లిపోవచ్చు. అక్కడి నుంచి ఎన్‌హెచ్ 16తో పాటు ఎన్‌హెచ్ 65 రెండు జాతీయ రహదారులపైకి వాహనదారులు తేలికగా చేరుకోవచ్చు. సనత్‌నగర్ రోడ్డు విస్తరణ పూర్తి అయింది. మహానాడు రోడ్డును, పోరంకి నుంచి నిడమానూరు ప్రధాన రహదారి వరకూ విస్తరించేందుకు దాదాపు రూ.33.55 కోట్లు, ఆటోనగర్ బస్టాండ్ నుంచి మురళీనగర్ వరకు ఉన్న రోడ్డుకు సుమారు రూ.29.80 కోట్లు, బల్లెంవారివీధి నుంచి తాడిగడప- నిడమానూరు వరకు రోడ్డుకు సుమారు రూ.34.95 కోట్లు మంజూరు చేశారు. ఆటోనగర్ నుంచి సనత్‌నగర్‌కు వచ్చే రహదారిని ఇప్పటికే 80 అడుగులకు విస్తరించారు.



సోమవారం పల్నాడులో నూతనంగా ఏర్పాటు చేసిన సౌర ఫలకాలను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని,కలెక్టర్ కృత్తిక శుక్లా

## సౌర ఫలకాలతో కోతలు లేని విద్యుత్

>> అధికారులను ఆదేశించారు. గుత్తేదారులు రాత్రి పగలు అనే తేడా లేకుండా నిర్మాణ పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 13 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణమోతున్న కాలేజీ రాష్ట్రంలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ఒక్కటనని అన్నారు. ఇది జిల్లాకే గర్వ కారణమని పేర్కొన్నారు.

## అమరావతి బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర

>> గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. అప్పుడు రాష్ట్రపతి ఆమోదంతో ఏపీ రాజధాని అమరావతి కానుంది. అమరావతి చట్టబద్ధత బిల్లును ఏప్రిల్ 1, 2 తేదీల్లో పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించాయి. సుమారు 5గంటల పాటు లోక్‌సభ, రాజ్యసభల్లో బిల్లుపై చర్చలు జరిగాయి. ఎలాంటి సవరణలు లేకుండానే బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అమరావతి చట్టబద్ధత బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో అమరావతి ప్రాంత ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారు. బెజవాడ కనకదుర్గమ్మ ఆలయానికి పాదయాత్రగా వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు అమరావతి రైతులు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చట్టబద్దతో అమరావతి అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో పాటు, అంతర్జాతీయ సంస్థల నుంచి నిధుల సేకరణకు, పెట్టుబడుల రాకకు పూర్తి స్థాయి భరోసా లభిస్తుందని ప్రజలు భావిస్తున్నారు. ములిచ్చిన తమ త్యాగానికి ప్రభుత్వం చట్టబద్ధమైన గుర్తింపునిచ్చిందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అమరావతి కోసం సుదీర్ఘకాలం సాగిన పోరాటానికి ఇది ఒక విజయంగా వారు భావిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ నోటిఫికేషన్‌లో పలు కీలకఅంశాలను పొందుపరిచింది. గతంలో చర్చకు వచ్చిన మూడు రాజధానుల ప్రతిపాదనను పక్కన పెట్టి, అమరావతిని పూర్తిస్థాయి పాలనా, శాసన, న్యాయ రాజధానిగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.రాజధాని ప్రాంతఅభివృద్ధి ప్రాధికార సంస్థ సీఆర్డీయే పరిధిలోని భూములను మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసేందుకు గెజిట్ ద్వారా అనుమతులు మంజూరయ్యాయి. నిలిచిపోయిన ఐకానిక్ భవనాలు (సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ), మౌలిక సదుపాయాల కల్పన పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించేందుకు ఈ నోటిఫికేషన్ మార్గం సుగమం చేసింది.

## అమరావతిలో ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**గుంటూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర రాజధాని అమరావతిలో ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య కలకలం రేపింది. గత కొంతకాలంగా మానసిక ఒత్తిడిలో కొట్టుమిట్టాడుతూ ఆదివారం ఆమె బలవన్మరణానికి పాల్పడింది. తల్లిదండ్రులకు తీరని గర్భ శోకాన్ని మిగిల్చింది. మంగళగిరి రూరల్ ఎస్ ఐ చిరు మామిళ్ల వెంకట్ కథనం ప్రకారం హైదరాబాద్ నిజాంపేట్‌కు చెందిన గొట్టిముక్కల గోపాలరావు కుమార్తె శ్రీవల్లిశ్వేత రాజధాని అమరావతి ప్రాంతంలో వున్న అమ్రిత విశ్వవిద్యాలయంలో బి టెక్ నాల్గవ సంవత్సరం చదువుతుంది. ఆమె గత కొంతకాలంగా మానసిక సమస్యతో బాధ పడుతుందని.. ఇందుకు సంబంధించి వైద్యుల సలహా మేరకు చికిత్స జరుగుతోందని తెలిపారు .గతంలోను ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనలు కూడా ఉన్నాయని యువతి తండ్రి తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం నుండి తనకు మనశాంతి కావాలంటూ హాస్టల్ గదిలోని విద్యార్థులను బయటకు పంపి రాత్రి 9 గంటల సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

## టెహ్రాన్ వర్సిటీపై ఇజ్రాయెల్ దాడులు

>> ఇంటెలిజెన్స్ చీఫ్ మాజీదిఖాదేమిని హతంచేసామని ఇజ్రాయెల్ ఐడిఎఫ్‌ప్రకటించింది. ఇదిలా ఉంటే ఇరాన్ గల్ఫ్‌దేశాలపై దాడులు ముమ్మరంచేస్తోంది. సౌదీ అరేబియా, యుఎఇ, బ్రహెయిన్‌లే లక్ష్యంగా దాడులు ఉధృతంచేసింది. దీనితో ఈమూడుదేశాలు కూడా తమతమ సొంత రక్షణ బృందాలను రంగంలోకి దించాయి. ఇదిలా ఉంటే కాల్పుల విరమణ అనేది ఉండకూడదని, యుద్ధ శాశ్వత విరమణ ఉండాలని ఇరాన్ తన డిమాండ్లుప్రకటించింది. సైనిక ఉపసంహారణ, నష్టానికి పరిహారం చెల్లింపులు, తక్షణమే శాశ్వతప్రాతిపదికన యుద్ధవిరమణ, భవిష్యత్తులో దాడులు ఉండవన్న స్పష్టమైన హామీ ఉండాలనిప్రకటించింది. అయితే ఈజిప్టు, తుర్కియే, పాకిస్తాన్‌ల ఆధ్వర్యంలో 45 రోజులపాటు కాల్పుల విరమణ ప్రతిపాదన, హార్మూజ్ జలసంధిని పూర్తిస్తాయిలో రాకపోకలకు అనువుగా మార్చుడం వంటివి పేర్కొంటూ డిమాండ్ల వివరాలను ఇరాన్‌కు చేరవేసాయి. వీటిని పరిశీలించిన ఇరాన్ నిష్కర్షగా తిరస్కరించింది. ఇదిలా ఉంటే ఎప్పటిలాగే ట్రంప్ తన ట్రూత్ సోషల్‌మీడియా పోస్టులో గడువు ముగిసింది, ఇక నరకమే తరువాయి అని పోస్టులుచేస్తూ ఇరాన్ పాలకులపై అప్రజాస్వామిక రీతిలో దూషణపర్వంతోపోస్టులుపెట్టారు. మంగళవారం పవర్‌ప్లాంట్ డే, బ్రిడ్జ్ డే ఒకదానివెంట ఒకటి వస్తాయని హార్మూజ్ జలసంధి తెరవనిపక్షంలో ఇరాన్ భూస్థాపితం ఖాయమని ట్రంప్ తన పోస్టుల్లో వెల్లడించారు. ఇప్పటికైనా మించిపోలేదని ఒప్పందానికి రావాలని ఆయన డిమాండ్‌చేయడం ఇరాన్ వాటిని బేషరతుగా తిరస్కరించడం వంటివి చోటుచేసుకోవడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత రెచ్చగొట్టినట్లయింది.




## రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లు అమరావతికి లింక్

### అమరావతి-హైదారాబాద్‌కు భారీగా తగ్గనున్న ప్రయాణ సమయం

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతికి హైదారాబాద్ నడుమ రైల్వే రవాణా సదుపాయాలు మరింత మెరుగ్గా అందుబాటులోకి రానున్నాయి.ప్రయాణ సమయం 90 -120 నిమిషాలకు పరిమితం కానున్నది.దక్షిణ మధ్య రైల్వే ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది.రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లకు ఏపీ రాజధాని అమరావతితో లింకు ఏర్పడనుంది. తొలుత హైదరాబాద్ -చెన్నై కారిడార్‌లో మాత్రమే అమరావతిని కేంద్రం చేర్చింది. తాజా ప్రతిపాదనల మేరకు అమరావతితో లింకు చేస్తూ మ్యాప్‌లో చేర్చింది. ఈ రైలు కారిడార్ రాజధాని ప్రాంతంలోని పశ్చిమ బైపాస్, ఎన్6 రోడ్డు గుండా సాగనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నుంచి అమరావతికి కేవలం 90 నిమిషాల్లో, అమరావతి నుంచి చెన్నైకి అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు. దక్షిణాదిన రెండు హైస్పీడ్ రైల్ కారిడార్లకు ఏపీ రాజధాని అమరావతితో లింకు ఏర్పడనుంది. తొలుత హైదరాబాద్‌చెన్నై కారిడార్‌లో మాత్రమే అమరావతిని కేంద్రం చేర్చింది. ఏపీ ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు అమరావతిని లింకు చేస్తూ ఆమోదించి మ్యాప్‌లో చేర్చింది. దీని వల్ల అమరావతి నుంచి గుంటూరు, చీరాల, ఒంగోలు, నెల్లూరు, నాయుడుపేట, శ్రీసిటీ మీదుగా చెన్నైకి ఒక కారిడార్ ఏర్పాటవుతుంది. నాయుడుపేట, తిరుపతి, చిత్తూరు, బంగారపేట, బెంగళూరు, మాండ్య మీదుగా మైసూరుకు మరొకటి వస్తుంది. దేశంలో ప్రస్తుతం అహ్మదాబాద్- ముంబై మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఇందుకోసం నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ కార్పొరేషన్‌ను కేంద్రం ఏర్పాటు చేసింది. ఈ సంస్థ ద్వారానే వివిధ కారిడార్ల డీపీఆర్‌ల రూపకల్పన, మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్, కారిడార్ నిర్మాణం వంటి పనులు పూర్తి చేస్తోంది. ఇటీవలి బడ్జెట్‌లో కేంద్రం కొత్తగా మరికొన్ని హైస్పీడ్ రైల్ కారిడార్లను చేర్చింది. తెలంగాణ, ఆంధ్ర తమిళనాడు, కర్ణాటకలకు ఉపయోగపడేలా 2 కారిడార్లను మంజూరుచేసింది.కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లతో అమరావతికి రైల్వే లైన్‌ను మంజూరు చేసింది. తెలంగాణ లోని ఎర్రుపాలెం నుండి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు సుమారు 57 కిలోమీటర్ల మేర కొత్త లైన్ నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నదిపై సుమారు 3 కిలోమీటర్ల పొడవైన ఐకానిక్ రైల్వే వంతెన నిర్మించనున్నారు. ఇది అమరావతి ప్రాంతంలోనే అతిపెద్ద రైల్వే వంతెన గా, పర్యాటక ఆకర్షణగా నిలవనుంది. కాగా, కేంద్రం మంజూరు చేసిన కారిడార్ లో ఒకటి హైదరాబాద్.- శంషాబాద్.-నల్గొండ- ,సూర్యా పేట - కోదాడ -.నందిగామ -అమరావతి/ విజయవాడ, గుంటూరు -చీరాల -ఒంగోలు -నెల్లూరు -నాయుడుపేట-శ్రీసిటీచెన్నై. అదే విధంగా మరొకటి మైసూరు -మాండ్య -బెంగళూరు- బంగారుపేట -చిత్తూరు -అరక్కోణం-పూనమల్లె- చెన్నయి వచ్చే ఏడాది నాటికి వీటి డీపీఆర్‌లు రూపొందించి.. నిర్మాణ పనులకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. 2029కి ముందే శంకుస్థాపనలు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించే అవకాశాలున్నాయి.

## పిడుగు పడి ఇద్దరు మృతి

>> ఘటనను చూసిన ఇతర కార్మికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఆసుపత్రికి తరలింపు ఒక్కరు మార్గమధ్యంలో మృతి గాయపడిన వారిని వెంటనే యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే కన్నయ్య అనే కార్మికులు ఆసుపత్రికి చేరుకునే లోపే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. మిగిలిన నలుగురికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. నలుగురి పరిస్థితి స్థిరం గాయపడిన అజిత్ కుమార్, రజనిసు కుమార్, నితీష్ కుమార్, రాజు కుమార్, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వారికి ఐవీ ఫ్లూయిడ్స్, యాంటీ బయాటిక్స్ అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నప్పటికి నిరంతరం పర్యవేక్షణలో ఉంచినట్లు వెల్లడించారు. డాక్టర్ మనోజ్ ఖన్నా నేతృత్వంలోని వైద్య బృందం ప్రత్యేకంగా చికిత్స అందిస్తోంది.

అధికారులు అప్రమత్త సూచనలు ఈఘటనలపై ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు మెడికల్ సూపరిం టెండెంట్ తెలిపారు. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. పుల్లలచెరువు మండలంలో చోటు చేసుకున్న ఈవరుస పిడుగు పాటు ఘటనలు ప్రజలను కలిచివేశాయి.

అకాల వర్షాల సమయంలో మెరుపులు, పిడుగులు అధికంగా ఉండే నేపథ్యంలో రైతులు, కార్మికులు బహిరంగ ప్రదేశాల్లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రకృతి విరుచుకుపడితే ప్రాణ నష్టం తప్పదనే నిజాన్ని ఈ ఘటన మరో సారి గుర్తు చేసింది.

## ఐపిఎల్.. విషాదం

>> పాల్యయ్యారు. ఈ ఇద్దరూ తిరుపతి కోర్టులో జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. గంగవరం పోలీసులు మృతదేహాలను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 9 మంది పోలీసులకు మరణశిక్ష

>> వారం రోజుల క్రితమే దోషులుగా నిర్ధారించగా, సోమవారం నిందితులకు శిక్ష ఖరారు చేస్తూ సోమవారం తుది తీర్పు వెల్లడించింది. "సాధారణ పౌరులు ఇదే నేరం చేసి ఉంటే, సాధారణ శిక్ష విధించి ఉండవచ్చు. కానీ ఈ నేరాన్ని చేసింది పోలీసులే" అని తీర్పునిస్తూ న్యాయమూర్తి ముత్తుకుమారన్ అన్నారు. పోలీసు కస్టడీలో తండ్రీకొడుకులపై దారుణంగా దాడి జరిగిందని సాక్ష్యాధారాలు చూపించడంతో ఈ కేసు కస్టడీ హింసకు స్పష్టమైన ఉదాహరణ అని కోర్టు నిర్ధారించింది. ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీధర్ ఈ దాడిని ప్రేరేపించారని, ఇతర సిబ్బంది కూడా ఈ హింసలో పాలుపంచుకుని, ఆ తర్వాత దానిని కప్పిపుచ్చారని కోర్టు తేల్చింది. నిందితులందరిపై హత్య అభియోగాలతోపాటు, తీవ్రమైన గాయాలు కలిగించడం, సాక్ష్యాలను తారుమారు చేయడం, తప్పుడు కేసులు పెట్టడం వంటి అభియోగాలు కూడా మోపబడ్డాయి. జయరాజ్(58), బెన్నిక్స్(31)లను జూన్ 19, 2020న కొవిడ్-19 లాక్‌డౌన్ నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలపై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా హింసించడంతో ఆస్పత్రికి తరలించారు. కోవిల్‌పట్టి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. వారిపై తీవ్రమైన కస్టడీ హింస జరిగినట్లు దర్యాప్తులో తర్వాత నిర్ధారణ అయింది. ఈ కేసును దర్యాప్తు చేసిన సిబిఐ, సాతన్‌కుళం పోలీస్‌స్టేషన్ లోపల జరిగిన దాడి నిరంతరాయంగా, క్రూరంగా ఉందని నిర్ధారించడానికి ఫోరెన్సిక్ సాక్ష్యాలు, వైద్య నివేదికలు, సాక్షుల వాంగ్మూలాలు సేకరించింది. స్టేషన్ అంతటా కనిపించని రక్తపుమరకలు, పోస్టుమార్టం నివేదికలలో నమోదైన గాయాలు కీలక సాక్ష్యాలుగా నిలిచాయి. నిందితులలో ఒకరైన స్పెషల్ సబ్ ఇన్‌స్పెక్టర పాల్దురై,విచారణ జరుగుతున్న సమయంలో కోవిడ్-19 బారిన పడి మరణించారు. పాతన్‌కుళం కేసు దేశవ్యాప్తంగా తీవ్రఆగ్రహాన్ని రేకెత్తించింది. కస్టడీ హింస, పోలీసుల జవాబుదారీతనంపై జరిగే చర్చలలో ఒక కీలక ప్రస్తావనగా నిలిచింది. ఇప్పుడు శిక్ష ఖరారు కావడంతో మరోమారు మదురై కోర్టుతీర్పు దేశ వ్యాప్తంగా చర్చకు తెరలేపింది.

## పిఠాపురం స్టేషన్‌కు ఇక కొత్తరూపు

### డి.సిఎం పవన్ ప్రతిపాదనలకు రైల్వేశాఖ ఆమోదం

**విజయవాడ ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి ఫలించింది. పిఠాపురం రైల్వేస్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలోకి చేరుస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేయాలన్న పవన్ కల్యాణ్ ప్రతిపాదనకు రైల్వేశాఖ ఆమోదం తెలిపింది. ఆయన కృషితో ఈ స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. రూ.37.25 కోట్లతో ఇక్కడ మౌలిక వసతులు కల్పించనున్నారు. జనవరి నెలలో ఢిల్లీ పర్యటనకు వెళ్లిన పవన్ కల్యాణ్. రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సం దర్భంగా పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా చర్చించారు. అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఆయన ప్రతిపాదనలను రైల్వేశ్వాఖ అంగీకరిం చింది. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్, సీఎం చంద్రబాబుకు పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## 28న విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌కు శంకుస్థాపన

**విజయవాడ,ఏప్రిల్ 6, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న గూగుల్ డేటా సెంటర్‌కు ఏప్రిల్ 28న శంకుస్థాపన జరగనుంది. ఆపై ప్రాజెక్టు పనులు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఏపీ ప్రభుత్వ అధికార యంత్రాంగం ఈ విషయం వెల్లడించింది.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు పాల్గొననున్నారు. అంతేకాకుండా గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సైతం పాల్గొననున్నారు. విశాఖ సమీపంలో మొత్తం మూడుచోట్ల డేటా సెంటర్‌కు భూముల కేటాయింపులు జరిగాయి. ప్రాజెక్టుకు 601.4 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించడం విశేషం. ఈ ప్రాజెక్టు జులై 2028 నాటికి అందుబాటులోకి వస్తుందని ఓ అంచనా. గూగుల్ అనుబంధ సంస్థ రైడెన్ ఇన్ఫోటెక్, అదానీ ఇన్‌ఫ్రా సంయుక్త భాగస్వామ్యంతో ప్రాజెక్టు రూపొందనుంది.

## వారం - వర్జ్యం

07-04-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, రేవతి కార్తె
పంచమి సా.4.35
జ్యేష్ఠ తె.5.53
వర్జ్యం : ఉ.9.14-ఉ.11.02
దు.ఉ.8.26-ఉ.9.16, 2)రా.11.18-రా.12.08
శుభసమయం : ఉ.5.30-6.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సమస్యల నుండి బయట పడతారు. ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం తగదు.నూతన విద్యావకాశాలు కలవు.

**వృషభం:** చిన్న పనికీ, పెద్ద పనికీ ఒకే విధంగా శ్రమ చేయవలసి ఉంటుంది. శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**మిథునం:** మీలో ఉన్న చిన్న లోపాన్ని పెద్దదిచేసి మీ ప్రతిష్ఠను భంగపరచాలనుకునే వారి సంఖ్య పెరుగుతుంది.

**కర్కాటకం:**రహస్యపు వ్యూహాలు విజయవంతమవుతాయి. జీవితభాగస్వామి నుండి శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:** అదృష్టము కలిసివచ్చినా అది సంపూర్ణంగా మీ ఒక్కరికి సొంతం కాదు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కన్య :** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారాన్ని అందుకుంటారు. కానీ పెద్దగా ఉపయోగించుకోలేకపోతారు.

**తుల :**చాలా కాలంగా అపరిష్కారంగా ఉన్న ఓ కుటుంబ సమస్య పరిష్కార దశకు చేరుకుటుంది. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**వృశ్చికం:**గృహ విషయంలో కాని, ఇతరత్రా విషయాలలో గాని బంధువుల జోక్యము రానీయకండి.నూతన విద్యావకాశాలు కలవు.

**ధనుస్సు:** అదనపు సౌకర్యాలు ఏర్పరచుకుంటారు. ముఖ్యమైన ప్రయాణ సంబంధిత ప్రయత్నాలు ఆలస్యంగా అనుకూలిస్తాయి.

**మకరం:**కార్యక్రమాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కుంభం:**వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సన్నిహితులు నుండి సహాయసహకారాలు అందుకుంటారు.

**మీనం :** ఆధ్యాతిక కార్యక్రమాలలో పాల్గోనడం వలన మానసిక ప్రశాంతత పొందుతారు. వాహనసౌఖ్యం కలదు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

7-4Pg3exHMNWJQEKR.qxd:7-4Pg3exHMNWJQEKR.qxd 1/1/02 5:59 AM Page 1



## తిరుమల సమాచారం



### కోదండరామస్వామి ఆలయంలో 23న పుష్పయాగం

తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో కోదండరామస్వామి ఆలయంలో ఈనెల 23వ తేదీన పవిత్రమైన పుష్పయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 22వ తేదీ సాయంత్రం పుష్పయాగానికి అంకురార్పణ జరుగుతుంది. 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్వామివారు, అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారికి వివిధ రకాల సువాసన పుష్పాలతో పుష్పయాగం నిర్వహించబడుతుంది. తరువాత రాత్రి 7 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరామస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిస్తూ అనుగ్రహిస్తారు.

ఈ పుష్పయాగంలో గృహస్తులు (ఇద్దరు) రూ.1,000/ చెల్లించి టికెట్ కొనుగోలు చేసి పాల్గొనవచ్చు. శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మార్చి 17 నుండి 25 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగిన విషయం విదితమే. ఆ బ్రహ్మోత్సవాలు, నిత్యకైంకర్యాల్లో తెలియక జరిగిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఈ పుష్పయాగాన్ని నిర్వహిస్తారు. ఈ యాగం ద్వారా సమస్త దోషాలు తొలగి, లోకక్షేమం కలుగుతుందని అర్చకులు తెలిపారు.



### తిరుపతిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవాలు

తిరుపతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తిరుపతిలో సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం తిరుపతిలోని భారతీయ జనతా పార్టీ గంగమ్మ గుడి శక్తి కేంద్రం వద్ద నిర్వహించగా, పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి బిజెపి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అలాగే నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా మౌలిక వసతులు, డిజిటల్ రంగం, పేదల సంక్షేమ పథకాలు, రైతులకు అందుతున్న సహాయంపై వారు వివరించారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రారెడ్డి పార్టీ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రబాబు యాదవులు మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతాలు దేశాభివృద్ధి, జాతీయత, ప్రజాసేవ అనే మూడు మూలస్థంభాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువ కావాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బి చంద్రారెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా మాజీ ఉపాధ్యక్షులు కట్టమంచి చంద్రబాబు యాదవ్, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్‌రెడ్డి, బిజెపి నాయకులు ఎస్ మస్తాన్, లోక ప్రభాకర్ నాయుడు, విగ్రహాల కళ్యాణి, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి ప్రసాద్, 82, 83, 84, 85, బూత్ అధ్యక్షులు ప్రసాద్, బాబు, విజయ్ భాస్కర్‌రెడ్డి, రమణప్ప, బిజెపి నాయకులు వాసు, శ్రీకాంత్, మస్తాన్, పేరం బాయ్ పాల్గొన్నారు.

### ఉపాధి శ్రామికులకు తొలగిన హాజరు కష్టాలు

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఉపాధిహామీ పథకంలో శ్రామికుల ముఖ ఆధారిత హాజరులో తలెత్తిన సమస్యలకు పరిష్కారం లభించింది. హాజరు నమోదుకు అధికారులు మరో వెర్షన్‌లో ఎన్ఎంఎంఎస్ యాప్‌ని తీసుకొచ్చారు. అన్ని జిల్లాల్లోనూ సోమవరాం నుంచి ఇదే యాప్‌లో హాజరు తీసుకోనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 1 నుంచి కొత్తగా అమలుచేసిన ముఖ ఆధారిత హాజరు యాప్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యలతో లక్షల మంది ఉపాధి పనులకు దూరమవుతున్నారు. ఈ సమస్యను ఈ నెల 3న ఉపాధి శ్రామికులకు కంటి పరీక్ష శీర్షికతో ఈనాడు వెలుగులోకి తెచ్చింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి పై కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ నుంచి ఇద్దరు అధికారులు శుక్ర, శనివారాల్లో రాష్ట్రంలో పర్యటించి సమస్యను గుర్తించారు. అనంతరం మరో వెర్షన్‌లో యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి క్షేత్ర సహాయకుల మొబైల్‌లో యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకునేలా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం సాయంత్రం కొన్నిచోట్ల ప్రయోగాత్మకంగానూ అమలు చేశారు.

# అమరావతిపై పగ పెంచుకున్నారు... ఇష్టానుసారం మాట్లాడుతున్నారు!

## • 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపాటు

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రానికి ఒకే రాజధాని, అదే అమరావతి అని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దేశంలో ఉన్న 50 పార్టీల్లో 49 పార్టీలు అమరావతికి మద్దతిచ్చాయని గుర్తుచేశారు. ఒకే ఒక్క పార్టీ రాష్ట్రానికి ద్రోహం చేస్తోంది, మావిగన్ అంటూ పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని మండి పడ్డారు. 2047నాటికి తెలుగుజాతి నెంబం వన్‌గా తయారుకావాలని ఆకాంక్షించారు. అమరావతి, విశాఖ, తిరుపతి మెగా సిటీలుగా మారతాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. రాష్ట్రంపై పగబట్టారు, ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హంద్రీనీవా కాలువ ద్వారా చివరి భూములకూ నీరిస్తాం, ప్రతి గ్రామాన్నీ ఆదర్శ గ్రామంగా తయారు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఉభయ సభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందితే ఓర్వలేక పోతున్నారన్నారు. ఇప్పుడు బిల్లు రాష్ట్రపతి ఆమోదానికి వెళ్ళి ఇంకా తట్టుకోలేకపోతున్నారు. ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని ఏమిటని చంద్రబాబు ప్రశ్నించారు. పార్లమెంటు ఓ చట్టం చేస్తే దానిని అమలు చేయాల్సిన రాజకీయ పార్టీలు నా ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తామంటే ఎలా అని



నిలదీశారు. దేశమంతా ఆంధ్రప్రదేశ్‌కు మద్దతు పలికి అమరావతి నిర్మాణం కావాలని, దేశాభివృద్ధికి దోహదం చేయాలని సంఘీభావం తెలియచేశారన్న సీఎం వారందరినీ తప్పుపట్టేలా వైఎస్సార్సీపీ వింత ప్రవర్తన ఉందని విమర్శించారు. రాజధానిపై కుట్రలు చేసిన వ్యక్తిని, ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తిని నియంత అనాలా లేక ఏమనాలో తెలియడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపి తిక్కకు పరిష్కారం ఏమిటో తనకు అర్థం కావట్లేదని ఎద్దేవా చేశారు. ప్లాన్ ఏ మూడు ముక్కలాటైతే, ప్లాన్ బి మావిగన్ అనే మనస్తత్వం ఎవరికీ అంతుబట్టట్లేదని మండి పడ్డారు. కొందరు సైకో అంటుంటే ఇంకొందరు ఇంకేదో అంటున్నారని దుయ్యబట్టారు. తెలుగుజాతి ఉనికి లేకుండా చేయాలని విషం కక్కటం నీచమని ధ్వజమెత్తారు. చరిత్ర ఎప్పటికీ వారిని క్షమించదన్నారు. 9 నగరాలుగా అమరావతిని నిర్మించాలని ప్రణాళికలు చేశామన్న చంద్రబాబు, 4 ఆఫీసు భవనాలు నిర్మించేస్తే రాజధాని అయిపోదని స్పష్టం చేశారు. దేశానికి అమరావతి ప్రైడ్‌గా నిలుస్తుందని సిఎం చంద్రబాబు వెల్లడించారు. భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన తొలి రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందన్నారు. అందుకే అమరావతి తీర్మానం పెట్టి పార్లమెంటుకు పంపితే దానికి చట్టబద్దత కల్పిస్తూ పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని వివరించారు. బ్లూ, గ్రీన్ సిటీగా, అధునాతన నగరంగా అమరావతిని తీర్చిదిద్దేలా ప్రణాళికలు చేశామన్నారు. రహదారులు, విద్యుత్ కోసం డక్ట్‌లు, క్లీన్ అండ్ గ్రీన్ విధానంలో చేపట్టామన్నారు. 1,307 ఎకరాలను 113 సంస్థలకు రాజధానిలో భూములు కేటాయించామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### బిజెపి శ్రేణులకు సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దినోత్సవం సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జాతీయతను మూలంగా తీసుకుని, దేశ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ పార్టీ, మన సంస్కృతి, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంలో, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంలో, దేశ సేవా భావాన్ని నిలబెట్టడంలో నిరంతరం కృషి చేస్తోందన్నారు. స్థాపక నేతల నుంచి మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారీ వాజ్‌పేయి సహా ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో స్పష్టమైన దిశానిర్దేశంతో, దృఢమైన పరిపాలనతో పార్టీ దేశాన్ని మరింత బలపరుస్తోందని స్పష్టంచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ ఎన్‌డియే ప్రభుత్వం పునరుత్సాహంతో, వేగంతో ప్రజలకు సేవలు అందిస్తూ, సహకార సమాఖ్య విధానానికి ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోందని చంద్రబాబు తేల్చిచెప్పారు. పార్టీ అధ్యక్షులు నితిన్ నబిన్ నాయకత్వంలో దేశ సేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతూ, వికసిత భారత్ లక్ష్య సాధనలో బిజెపి మరింత విజయాలు సాధించాలని చంద్రబాబు ఆకాంక్షి ంచారు.

### ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి

#### - ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్



విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ఎక్స్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలో అడుగిడుతున్న శుభ తరుణాన ఆ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి ఎపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం పట్ల ప్రేమ, దేశ ప్రజల పట్ల అంకితభావం అనే సిద్ధాంతాలే ఆలంబనగా బిజెపి ముందుకు వెళ్తోందన్నారు. మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి మహనీయుల సంకల్పం.. ప్రధాని మోడీ అచంచల విశ్వాసంతో కూడిన పోరాటంతో నేడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి కీర్తిని ఆర్జించిందని వెల్లడించారు. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డియే ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థవంతమైన విధానాలు అమలు చేస్తూ దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ వికసిత్ సంకల్పం దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించాలని ఆకాంక్షి స్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# అన్నివర్గాల ప్రజలకు మేలు.. బిజెపి ప్రభుత్వ లక్ష్యం

## పునరంకితం మార్గంలో పార్టీ శ్రేణులు ముందుకెళ్లాలి: ఎంపి పురంధేశ్వరి

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి: ఓట్లు రాజకీయం కాకుండా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చెయ్యాలన్న దృక్పథంతోనే భారతీయ జనతా పార్టీ ముందుకెళుతోందని రాజమహేంద్రవరం లోక్ సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన సాగుతోందన్నారు. తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 47వ బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పురంధేశ్వరి కార్యకర్తలు, నాయకులతో కలిసి పార్టీ ఆఫీసు నుండి ర్యాలీగా వై జంక్షన్, అశోక థియేటర్ చర్చి, ముగ్గపేట ప్రాంతం మీదుగా దివంగత ప్రధాని వాజపేయి విగ్రహం వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి భక్తంజలి ఘటించారు. 1980 సంవత్సరం లో జనసంఘ్ నుండి రాజకీయ విభాగంగా బిజెపి అవతరించిందన్నారు. ఈ రోజు బీజేపీ కార్యకర్తలు ఆ రోజు మహనీయులు చేసిన త్యాగాలు, ఆత్మబలిదానాలు గుర్తుచేసు కుంటున్నారన్నారు.



ఎటువంటి లాభాపేక్ష లేకుండా పార్టీకి అంకిత భావంతో పనిచేసిన కార్యకర్తలను, మహానుభావులను స్మరించుకుంటూ తిరిగి బిజెపి సేవకు అంకితమవుదామని సంకల్పించాల్సి న రోజు ఇదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 2014వ సంవత్సరంలో అధికారం చేపట్టినప్పటి నుండి ఎన్డీఏ కూటమి చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన ప్రతీ పథకం దేశంలో ఉన్న పేదవాళ్లకు న్యాయం చెయ్యాలన్న దిశగానే ఉన్నాయన్నారు. బిజెపి కేవలం రాజకీయాన్ని దృష్టిలో పెట్టుకుని వెళ్ళే పార్టీ కాదన్నారు.

రాష్ట్రానికొచ్చేసరికి ప్రజా రాజధాని అమరావతికి చట్టబద్దత కల్పిస్తూ, ఎవ్వరు తొలగించలేని విధంగా గతంలో మూడు రాజధానులు అని ఆట ఆడిన జగన్‌కి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా చట్టబద్ధమైన స్థానం కల్పించిన ప్రధాని మోడీ, ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పురంధేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సెక్రటరీ బొమ్మల దత్తు, అడబాల రామకృష్ణ, నర్సిపల్లి హారిక, రేలంగి శ్రీదేవి, పరిమి రాధా, ఏపీ ఆర్ చౌదరి, వీర వీరాంజనేయులు, యానాపు ఏసు, రవిశంకర్, మద్దిపాటి స్వర్ణ రజని, శ్రీవిద్య, సూర్య కిరణ్, తగరం సురేష్ బాబు, నరేష్ యాదవ్, పవన్, మోహిని, ఎర్ర నాగదేవి, కొల్లాపూర్ శీను, ఎమ్మెస్ కే రాజు, శెట్టిపల్లి శివ నాగరాజు, డాక్టర్ ఉమా, కాలెపు సత్య సాయిరాం, పడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### మోటుమర్రి- విష్ణుపురం బైపాస్ రైల్వే లైన్ కనెక్టివిటీకి

## రూ.75.24 కోట్లు మంజూరు

రాజంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: తెలంగాణ ఆంధ్ర మధ్య రైల్వే అనుసంధానం, లైన్లో బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన మోటుమర్రి విష్ణుపురం రైల్వే ప్రాజెక్ట్ లో కీలక పనులకు రైల్వే బోర్డు 75.24 కోట్ల నిధులు మంజూరు చేసింది. విష్ణుపురం వద్ద కొత్త బైపాస్ లైన్ రైల్వే లైను కలిపేందుకు ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. అటు తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వే డివిజన్‌లో పనులు చేపట్టేందుకు రూ.44.54 కోట్లు, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు రైల్వే డివిజన్‌లో పనులు చేపట్టేందుకు రూ.20.70 కోట్ల నిధులు మంజూరు చేశారు. జగ్గయ్యపేట టౌన్ నుంచి రేవూరు, రామాపురం రైల్వే స్టేషన్లను మోటుమర్రి -విష్ణుపురం రైల్వే డబ్లింగ్ లైన్‌కు కలుపుతారు. ఈ మార్గంలో పెండింగ్‌లో ఉన్న ఎర్త్ వర్క్, మైనర్ బ్రిడ్జిలు, మేజర్ బ్రిడ్జిలు కూడా నిర్మించి పూర్తి చేసేందుకు 18 నెలల గడువు ఇచ్చారు. అలాగే 4.90 కిలోమీటర్ల కొత్త రైల్వే బైపాస్ లైన్‌ను విష్ణుపురం వద్ద కలిపేందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు, ఆర్ యు బి నిర్మించేందుకు తాజాగా టెండర్లు పిలిచారు. ఈ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాల్సి ఉంది. ఈ మేరకు దక్షి ణ మధ్య రైల్వే నిర్మాణం విభాగం పిలిచిన టెండర్లను ఈనెల 17న ఓపెన్ చేసి గుత్తేదారులు ఖరారు చేయనున్నారు. రూ.1746.20 కోట్ల అంచనా వ్యయంతో 88.21 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తయితే హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే రైళ్లకు ఇది ప్రత్యామ్నాయ మార్గంగా మారి, ప్రయాణ సమయాన్ని తగ్గిస్తుంది. రవాణా సామర్థ్యం విషయంలో ఈ మార్గంలో సిమెంట్, బొగ్గు రవాణా అధికంగా జరుగుతుంది. సింగిల్ లైన్ నుంచి డబ్లింగ్ పనుల వల్ల సరుకు రవాణా వేగవంతం అవుతుంది. ఇది న్యూఢిల్లీ-చెన్నై ప్రధాన మార్గాన్ని (మోటుమర్రి వద్ద), సికింద్రాబాద్ -గుంటూరు మార్గంతో (విష్ణుపురం వద్ద) కలుపుతుంది. 2029 నాటికి ఈ రైల్వే ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష ్యంతో దక్షిణ మధ్య రైల్వే కీలకమైన పెండింగ్ పనులకు టెండర్లు పిలుస్తోంది. అందులో భాగంగానే ఈ పనులకు టెండర్లు పిలిచారు.



### పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

#### - హోం మంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: పోలీసు కుటుంబాలకు ఎపి ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎటువంటి ఇబ్బంది వచ్చినా పోలీసులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో పేలుడు ఘటనలో గాయపడ్డ పోలీసులను హోంమంత్రి అనిత పరామర్శించారు. మంగళగిరి ఎన్ఆర్ఐ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలీసులకు హోంమంత్రి ధైర్యం చెప్పారు. పోలీసుల కుటుంబ సభ్యులతో మాట్లాడి, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతులు లేకుండా క్రాకర్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న దుకాణాల నుంచి సీజ్ చేసిన టపాసులను కోర్టుకు తరలిస్తుండగా పేలుడు జరిగిందన్నారు. ఈ ఘటనలో ఎస్ఐ, కోర్ట్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయన్నారు. అబ్దుల్లా అనే కానిస్టేబుల్ 50-60శాతం గాయాలతో ఉన్నారని, మిగతా వాళ్లకి కూడా ఎటువంటి ప్రాణాపాయం లేదని తెలిపారు. గాయపడిన పోలీసుల ఆరోగ్య పరిస్థితులను కృష్ణా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారని చెప్పారు. గాయపడిన వారు అందరూ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు హోంమంత్రి తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. ఎంతో ప్రత్యేక శ్రద్ధతో వైద్యం అందిస్తున్న ఎన్ఆర్ఐ హాస్పిటల్ బృందానికి హోం మంత్రి అనిత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంకు స్వాగతం పలుకుతున్న అధికారులు

### అనంతపురం జిల్లా యాడికిలో సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం జిల్లాలోని యాడికి మండలం వేములపాడు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు వచ్చిన సందర్భంగా సోమవారం హెలీప్యాడ్ వద్దకి పలికిన డిఐజి షిమోషి బాజ్పేయి, అడిషనల్ పిసిసిఎఫ్ శాంతిప్రియ పాండే, సెల్వం కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ తిరుపతి, కమిషనర్ ఆర్ అండ్ ఆర్ ప్రశాంతి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ పి.జగదీష్, తాడిపత్రి అడిషనల్ ఎస్పీ రోహిత్ చౌదరి, ట్రైనీ ఐపీఎస్ అశ్విన్, మణిదీప్‌లు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా స్వాగతం పలికారు.

### వలస కార్మికులకు ఓటువేసేందుకు సెలవు మంజూరు

విజయవాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : పుదుచ్చేరి, తమిళనాడులకు చెందిన వలస కార్మికులు ఓట్లు వేసేందుకు ఒటింగ్ రోజు వారికి వేతనంతో కూడిన సెలవును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 9వతేదీ పుదుచ్చేరి, 23వతేదీ తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఈ రెండు రాష్ట్రాలకు చెందిన కార్మికులకు ఒటువేసి వచ్చేందుకు ఒటింగ్‌రోజు సెలవును రాష్ట్ర కార్మికశాఖ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేసింది.

# విద్య, పరిశోధన, డిజిటల్ సాధికారత, సుస్థిర విద్యపై దృష్టి సారించాలి

## - విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు - ఘనంగా అనంతపురం జెఎన్‌టియు వర్సిటి 15వ స్నాతకోత్సవం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: విద్య, పరిశోధన, డిజిటల్ సాధికారత, సుస్థిర విద్యపై దృష్టి సారించాలని, అందులో భాగంగా 2047 నాటికి భారత దేశానికి పూర్తిగా అభివృద్ధిని స్వయంసంవృద్ధిగల సమ్మిళిత ఆవిష్కరణల ఆధారిత దేశంగా మార్చాలన్న లక్ష్యాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్దేశించుకున్నార న్నారని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ 15వ స్నాతకోత్సవ వేడుకలు ఎన్టీఆర్ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరయ్యారు. గౌరవ డాక్టరేట్‌ను మాజీ డైరెక్టర్ జనరల్ (ఏరోనాటికల్ సిస్టమ్స్) డా.జెస్సీ థామస్‌కు అందజేశారు. విసి సుదర్శన్ రావు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ జెఎన్‌టియుఏ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవం జరుపుకోవడం చారిత్రాత్మకం అన్నారు. స్నాతకోత్సవం అనేది పట్టభద్రతలకు ఒక వేదిక, క్రమశిక్షణ, రాబోవు రోజుల్లో అవకాశాలకు ముఖ ద్వారం లాంటి దన్నారు. విజయం అనేదది కఠోర శ్రమ, సన్నద్ధత, అంకిత భావం, ధైర్యం ఫలితం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ విద్య, పరిశోధన, డిజిటల్ సాధికారత, సుస్థిర విద్యపై దృష్టి సారించారని అందులో భాగంగా 2047 నాటికి భారత దేశానికి పూర్తిగా అభివృద్ధిన స్వయంసంవృద్ధిగల సమ్మిళిత ఆవిష్కరణల ఆధారిత దేశంగా మార్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారన్నారు. అదే విధంగా జాతీయ విద్యా





జెస్సీ థామస్‌కు డాక్టరేట్‌ను అందిస్తున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

విధానం 2020 మార్గ దర్శకత్వంలో అభయసనం, పరిశోధన నైపుణ్యం, సంస్థాగత స్వయం ప్రతిపత్తి ప్రపంచ సహకారాన్ని ప్రోత్సహించడానికి ఉన్నత విద్యా వ్యవస్థ పునర్మించబడుతోందని పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ జాతీయ అభివృద్ధికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దోహదపడే నైపుణ్యం, నైతికత నూతన ఆలోచనలుగల పట్టభద్రులను తీర్చి దిద్దడలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. గత ఏడాది కాలంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతమైన సమ్మిళితమైన, ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధిచెందిందని ఆయన పేర్కొన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలకు సుస్థిర అభివృద్ధినిముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్రానికి బలమైన సామర్థ్యంఉందని గవర్నర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్యానికి ముఖ ద్వారంగా మారుతోందని, రహదారులు, పారిశ్రామిక కారిడార్లు, డిజిటల్ మౌలిక సదుపాయాలలో భారీపెట్టుబడులు ఆర్థిక కార్యకలాపాలను వేగవంతం చేసి ఉపాధి అవకాశాలను సృష్టించాయని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఆచరణాత్మక శిక్షణను అందించడానికి పరిశ్రమ, సంస్థల సహకారాన్ని బలోపేతం చేస్తూ మరోవైపు ఆవిష్కరణలు, స్టార్టప్ పర్యవరణ వ్యవస్థను ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు విదేశీ ఉద్యోగులపట్ల ఆసక్తికంటేరాష్ట్రంలో మెరుగుపడుతున్న ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు.

డాక్టరేట్ పొందిన జెస్సీ థామస్ మాట్లాడుతూ.. తన విద్యా ప్రస్తానాన్ని ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌తో ప్రారంబించి, గైడైడ్ మిస్సైల్స్‌లో హైదరాబాద్ నుంచి పిహెచ్‌డి పట్టాను పొందానని గుర్తు చేశారు. భారత దేశపు వ్యూహాత్మక క్షిపణి కార్యక్రమానికి సాంకేతిక అభివృద్ధి, తయారీపరీక్ష, వ్యవస్థ ధృవీకరణ, నిర్వహణ వంటి రంగాలలో పాలు పంచుకునే అవకాశం తనకు దక్కిందన్నారు. అగ్ని-1 నుంచి అగ్ని-5వరకు భారతదేశం స్వావలంభన సాధించి రక్షణ సామర్థ్యంలో భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టామని పేర్కొన్నారు. మన శాస్త్ర వేత్తలు, సాంకేతిక నిపుణులు నిరంతరం కృషి చేసి దేశాన్ని అనేక రంగాలలో అభివృద్ధి చెందుతున్న శక్తిగా మార్చారని పేర్కొన్నారు. అనంత రిక్ష, రక్షణ, అనుసాంకేతిక రంగాలలో అగ్రశ్రేణి సరసన నిలబెట్టారని కొనియాడారు. జెఎన్‌టియుఏ విసి సుదర్శనరావు మాట్లాడుతూ జెఎన్‌టియుఏ అందరి సహకారంతో అన్ని వ్యవస్థల్లో అగ్రగామిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జెఎన్‌టియుఏ పనిచేస్తూ ముందుకెళ్తోందన్నారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ హోదాలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులు మీదుగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బంగారు పతకాలను పంపిణీచేశారు.

అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను, డాక్టరేట్ పొందిన జెస్సీ థామస్‌కు విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్యలు మెమెంటోలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, మాజీ మంత్రిపల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ మధుమూర్తి, యూనివర్సిటీల డైరెక్టర్లు, కళాశాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

7-4Pg7exHMNWJQE.qxd:7-4Pg7exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1





## ఉపముఖ్యమంత్రికి ఎయు అధికారుల ఆహ్వానం

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ తరపున, విశ్వవిద్యాలయ అధికారుల బృందం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి ఏప్రిల్ 8న జరగనున్న "ఏయూ మెగా కల్చరల్ ఫెస్ట్ 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా కోరుతూ వ్యక్తిగతంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సమావేశంలో భాగంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న యువజన కార్యక్రమాల (యూత్ ఈవెంట్స్) పోస్టర్ ఆవిష్కరణ గురించి కూడా బృందం ఉప ముఖ్యమంత్రికి వివరించింది. విశ్వవిద్యాలయ ఘనమైన వారసత్వంలో ఈ వేడుక ఒక ముఖ్యమైన మైలురాయి అని, సాంస్కృతిక, విద్యాపరమైన కార్యక్రమాల ద్వారా యువతను క్రియాశీలంగా భాగస్వామ్యం చేయడమే దీని లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్, ఫెస్ట్ చైర్మన్ ఆచార్య ఎన్. విజయ మోహన్, దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య పల్లవి ఏయూ క్యాంపస్లో జరగనున్న ఈ శతాబ్ది యువజన వేడుకల్లో పాల్గొనవలసిందిగా ఉప ముఖ్యమంత్రిని వారు సాదరంగా ఆహ్వానించారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం భారీస్థాయిలో యువజన కార్యక్రమాలను నిర్వహించడాన్ని ఉప ముఖ్యమంత్రి అభినందించారు. వారి ఆహ్వానానికి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఎపిసిఓఎస్టీ పర్యావరణ, అటవీ, సైన్స్, టెక్నాలజీ విభాగం, మెంబర్ సెక్రటరీ, సీఈఓ డాక్టర్ కె. శరత్ కుమార్ పాల్గొన్నారు.



# ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం

● రూ.84.75 లక్షలతో కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన మంత్రి ఆనం

సంగం (నెల్లూరు), ఏప్రిల్ 6 ప్రభాతవార్త: సంగం మండలంలో జలధార పండుగ వాతావరణంలో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించి రూ.84.75 లక్షలతో గాంధీ జనసంఘం వద్ద కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్లో పూడికతీత పనులను దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 15 సంవ్సరాలుగా జలకళ కొరవడిందని చెప్పారు. జలసిరి పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. భూగర్భ జలాలలు వృదా కాకుండా వెలికి తీసే కార్యక్రమమే ఈ జలసిరి అని చెప్పారు. గ్రామాల్లో నీరు సంవృద్దిగా ఉంటేనే గ్రామాలకు సంపద చేకూరుతుందని అన్నారు. కాలువల పూడికతతో కాలువలలో వున్న గుర్రపు డెక్క తొలగిస్తే సాగునీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా ముందుకు సాగుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో సాగునీటి కాలువలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు నీరు చెట్టు వంటి కార్యక్రమాలు, ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంచాలని కృషి చేశారని అన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం వాటన్నింటిని విస్మరించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని చేపట్టి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ఈనెల 15 వరకు సాగునీటికి సంబంధించి ఏమి అవసరాలు కావాలో తెలుసుకొని, నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించి పనులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.

అనంతరం నియోజకర్గంలోని సాగునీటి సంఘం అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారికి జలసిరి ఆవశ్యకతను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నీటి సంఘం అధ్యక్షులు, డైరక్టర్లు అందరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌సి దేశినాయక్, ఆర్‌డిఓ పావనీ, డ్వామా పీడి, తహసిల్దారు సోమ్లానాయక్, సోమశిల ప్రాజక్టు అధ్యక్షులు కేశవచౌదరి, రాష్ట్ర డైరక్టర్ రమేష్‌నాయుడు, ఏఎంసి చైర్మన్ జనార్ధన్‌నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, పగడాల రఘురామయ్య, మానికల కృష్ణమూర్తి, మర్రిపాడు నాయకులు జనార్ధన్ రెడ్డి, హరిరెడ్డి నీటి సంఘం ఉపాధ్యాక్షులు పూసా శ్రీదర్, ఇరిగేషన్ ఏఇ వినయ్, అన్నారెడ్డిపాళెం నాయకులు పొనకా హజరత్ రెడ్డి, దువ్వూర ,నాయకులు పందికోటయ్య, హజరత్‌రెడ్డి, మారంపూడి జగదీష్, జెండాదిబ్బ నాయకులు నెల్లూరు పెంచలయ్య, వెంకట రత్నం, జబ్బార్, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు ఇద్దరు మహిళలు మృతి

బలిజిపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం శ్రీరంగ రాజపురంలో పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతి చెందారు. మండలంలో శ్రీరంగ రాజపురం వంతరం గ్రామంలో మొక్కజొన్న పనులకు వెళ్లిన కూలీలు వాండ్రాసి పార్వతి అక్కడకక్కడే మృతి చెందింది. మరో మహిళ శ్రీరంగరాయపురం చెందిన డొప్ప సింహాచలం పిడుగు పడి పొలంలోనే మృతి చెందింది. మరో ముగ్గురు యువకులు గాయాల పాలయ్యారు. వీరంతా ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలానికి స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.



## వరదయ్యపాలెంలో అకాల వర్షం

వరదయ్యపాలెం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలంలో సోమవారం అకాల వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో బలమైన గాలులు వీస్తూ కురిసిన వర్షానికి పొలాల్లో వేరుశనగ పంట వానకు నీట మునిగి పనికి రాకుండా పోయింది. మండలంలోని తొండంబట్టు, నాగనందపురం, పాండూరు తదితర గ్రామాల్లో అకాల వర్షం ధాటికి సుమారు 150 ఎకరాల్లో రైతులు సాగుచేసిన వేరుశనగ పంట వానపాలైంది. ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రైతులకు కన్నీళ్లను మిగిల్చింది.



## ఆంధ్ర వర్సిటి శతాబ్ది ఉత్సవాలు షురూ

### ఎయుకి రావడం పెద్ద అవార్డు... తన తండ్రి చదువుకున్న విశ్వవిద్యాలయం: సినీ నటుడు రాజీవ్ కనకాల

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: ఏయులో విద్యను అభ్యసించడం అంటేనే గర్వకారణం అని, తనకు అవకాశం లేకపోయినా ఆయన తండ్రి ఇక్కడే విద్యను అభ్యసించారని వందేళ్ల వేడుకలో పాల్గొనడం తనకు లభించిన అవకాశంగా భావిస్తున్నానని ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న మెగా కల్చరల్ ఫెస్ట్‌లో ఆయన తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల ప్రస్థానం కలిగిన ఏయూకు రావడం, ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకు లభించిన అతిపెద్ద పురస్కారంగా తాను భావిస్తున్నానన్నారు. వేదికపై ప్రదర్శించిన నృత్యాలను తాను వీక్షించానని, ప్రతీ నృత్యం ఎంతో గ్రేస్, ఈజ్‌తో నృత్యం చేయడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయం కళలకు, సంస్కృతికి ఇస్తున్న ప్రాధాన్యం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. కళలు, సాహిత్యానికి విశాఖ నగరం పుట్టినిల్లన్నారు. ఇక్కడకు వచ్చిన వేలాదిమంది విద్యార్థుల ఆనందంలో తానుకూడా భాగం కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల నిబద్ధత సమిష్టి కృషికి నిదర్శనంగా వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు. ఇది విశ్వవిద్యాలయం చరిత్రలో ఒక అపూర్వ ఘట్టంగా నిలుస్తుందన్నారు. ఇక్కడ వేదికపై ప్రదర్శిస్తున్న నృత్యాలు ఉత్సవ సందడిని తీసుకువచ్చాయన్నారు. యువతలో ఉత్సాహం ఇక్కడ కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య సాంబిరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాలాది రవి, ఆచార్య జి.గిరిజా శంకర్, ఆచార్య సీతామాణిక్యం, ఆచార్య ఎం.శశి, ఆచార్య పద్మశ్రీ, ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, నిర్వాహకులు ఆచార్య ఎన్.ఎం యుగంధర్, ఆచార్య సి.హెచ్ ఆశా ఇమ్మానికల్ రాజు, ఏయూ ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ఏయూ విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థులు వేదికపై ప్రదర్శించిన శాస్త్రీయ, వెస్టర్న్ నృత్యాలు, యోగా విభాగం విద్యార్థుల యోగ విన్యాసాలు, జానపద కళా రూపాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

# డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం

● సైకిల్ ర్యాలీలో ముఖ్యవక్తలు



తిరుపతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే మత్తుపదార్థాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ఈగల్‌టీమ్ ఐజి ఆకే రవికృష్ణ, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఉద్ఘాటించారు. మాదకద్రవ్యాల ప్రభావం తో చాలా దేశాలు చిన్నాభిన్నం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.యువత నిర్వీర్యం అయ్యిందని అన్నారు. సోమవారం ఉదయం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో "దండి మార్చ్-2" మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ మిషన్‌లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, ఈగల్ టీం సమన్వయంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా తిరుపతి నుండి విశాఖపట్నం వరకు సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. మాదక ద్రవ్యాల వాడకం నిర్మూలన భాధ్యత పోలీస్‌లతో పాటు యువత పై కూడా ఉందని వక్తలు అన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ సమాజం పై మాదక ద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు మాదక ద్రవ్యాల వినియోగం పై కఠిన చర్యలు చేపడుతున్నాయన్నారు. యువత మత్తుకు బానిసలు కాకూడదని, మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం ద్వారా ఆరోగ్య రీత్యా, చట్టరీత్యా ఎదురయ్యే సమస్యలపై యువతకు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమాజ భవిష్యత్తని వారు సరైన మార్గంలో నడిస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ప్రస్తుతం యువతలో కొంతమంది డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరమని స్పష్టంచేశారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ గ్రూప్‌కు సమాచారం అందించాలని కోరారు. అంతకుముందు ఈ అవగాహన సదస్సుకు వర్చువల్ విధానంలో ఈగల్ ఐజి ఏకే రవికృష్ణ పాల్గొని అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోవిందరావు, అడ్మిన్ ఎస్పి ఈగల్ విభాగం కె.నగేష్‌బాబు, తిరుపతి ఆర్డిఒ రామ్మోహన్, ఎస్వీ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య నరసింగారావు, పద్మావతి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్యభూపతి నాయుడు, జిల్లా అదనపు ఎస్పీ రవిమనోహరా చారి, కలాం వైబ్రెంట్స్ వ్యవస్థాపకుడు దండి విజయ్ కలాం, సిబ్బంది, విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



## 900 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

కోవూరు (నెల్లూరు), ఏప్రిల్ 6 ప్రభాతవార్త: నెల్లూరు జిల్లా కోవూరు మండల పరిధిలో కోవూరు హైవే పై కోవూరు ఎస్.ఐ ముత్యాలరావు వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో 12 గంటల ప్రాంతంలో నెల్లూరు గ్రాండ్ హోటల్ సమీపంలో ఒంగోలు నుండి వస్తున్న లారీలో సుమారు 900 తెల్ల బస్తాలులో రేషన్ బియ్యం తరలిస్తూ పట్టుబడడం జరిగింది. టీటి బాలకోటమ్మ, స్థానిక తహసీల్దార్ విజులెన్స్ వారు చెక్ చేయగా రేషన్ బియ్యంగా నిర్దారించి కోవూరు పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. తదుపరి రేషన్ బియ్యాన్ని గోడెన్‌కు తరలించి బియ్యం లారీని సీజ్ చేసి నివేదికన సమర్పించడం చేయడం జరుగుతుందని తెలిపారు.

# కడలూరు బోట్ల అక్రమ వేటపై చర్యలు తీసుకోండి

● 4 జిల్లాల 164 గ్రామాల మత్స్యకారుల సమావేశం ● రెండు రాష్ట్రాల ఉన్నాతాధికారులతో చర్చలకు డిమాండ్





సింగరాయకొండ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: కడలూరు, పాండిచ్చేరి ప్రాంతాలకు చెందిన హైస్పీడ్ బోట్ల అక్రమ వేటపై కఠిన చర్యలు తీసుకోవాలని నాలుగు జిల్లాల మత్స్యకార పెద్దలు, కాపులు తీర్మానించారు. సోమవారం మండలంలోని పాకల గ్రామం పోతయ్యగారి పట్టపుపాలెంలో బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన 164 మత్స్యకార గ్రామాల ప్రజలు భారీగా సమావేశమయ్యారు. సమావేశంలో తమిళనాడు మత్స్యకారుల అక్రమ వేట వల్ల తమ జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య రెండు రాష్ట్రాలకు సంబంధించినదని పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు ఉన్నతాధికారులు చొరవ తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ఇందుకోసం రెండు రాష్ట్రాల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దక్షిణ కోస్తా జిల్లాల మత్స్యకారులు గత పదేళ్లుగా కడలూరు బోట్ల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సంప్రదాయ పడవలు, తెప్పలపై ఆధారపడే చిన్న మత్స్యకారుల వలలను ఈ భారీ హైస్పీడ్ బోట్లు ధ్వంసం చేస్తున్నాయని ఆరోపించారు. వలలు, పడవలు, ఇంజిన్లు నష్టపోవడమే కాకుండా కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శిస్తూ, సముద్ర తీర ప్రాంతాల్లో జీవించే మత్స్యకారులకు సరైన రక్షణ కల్పించడం లేదని ప్రశ్నించారు. దేశానికి విదేశీ మారక ద్రవ్యాన్ని సమకూర్చే మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సముద్రంలో హైస్పీడ్ సోనా బోట్ల వేట కారణంగా చేపల సంపద తగ్గిపోతూ మత్స్యకారుల భవిష్యత్తు సంక్షోభంలో పడుతోందని పేర్కొన్నారు.8 నెలలు క్రితం పట్టుకున్న అక్రమ కడలూరు సోనా బోట్లను కూడా తిరిగి అప్పగించడం వెనుక ఉన్న కారణాలపై సమగ్ర విచారణ జరపాలని, అప్పగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అడవుల్లో జంతువులకు సైతం రక్షణ కల్పించే వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ 1972 ఏర్పాటు చేసిన ప్రభుత్వం మత్స్యకారుల పట్ల జంతువుల కన్నా హీనంగా చూస్తుందని ఆవేదనతో ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ మెరైన్ ఫిషరీస్ రెగ్యులేషన్ యాక్ట్-1994 ప్రకారం తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల పరిధి రాష్ట్రానికి చెందినదని గుర్తు చేస్తూ, ఇతర రాష్ట్రాల్లో ఈ చట్టాలు కఠినంగా అమలవుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో అమలు లోపిస్తున్నదని అన్నారు. తమిళనాడు మత్స్యకారుల అక్రమ వేటను అరికట్టాలని, తమకు సురక్షిత వాతావరణం కల్పించాలని, చేపల వేట నియంత్రణ పేరుతో అమలు చేస్తున్న పరిమితులను పునర్విచారించాలని మత్స్యకారులు ప్రభుత్వాన్ని కోరారు. మత్స్యకార పెద్దలు, కాపులు, మత్స్య కారులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి రాజశేఖర్, ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## దుర్గమ్మవారికి సారె, చీరె సమర్పించిన అమరావతి రైతులు

ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించిన సందర్భంగా రాజధాని ప్రాంతం రైతులు, మహిళలు అమ్మ వారికి సారె, చీర, సంభారాలతో ఉదయం 8గంటలకు కొండవీడు వాగు ఆనకట్ట ప్రాంతం నుండి పాదయాత్రగా బయలుదేరి ప్రకాశం బ్యారేజ్ మీదుగా శ్రీ కనకదుర్గ నగర్, లిఫ్ట్ వైపు నుండి ఇంద్రకీలాద్రి చేరారు. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించి, అమ్మవారి కుంకుమ, ప్రసాదాలను అందజేశారు.

**భక్తుల సౌకర్యాలే ప్రధానం:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి వచ్చే భక్తులకు కేశ ఖండనశాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకూడదని ఇఓ వీకే శీనా నాయక్ ఆదేశించారు. కేశ ఖండన శాలను సందర్శించిన ఆయన, అక్కడ అందుతున్న సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. కేశ ఖండన శాల పరిసరాల్లో మరుగుదొడ్లు నిరంతరం శుభ్రంగా ఉండాలని, దుర్వాసన రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈవో తిరుమల రావు, జూనియర్ అసిస్టెంట్ బలరామకృష్ణ ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

**దుర్గమ్మవారికి మంగళసూత్రములు కానుక:** దుర్గమ్మవారికి బంగారు డైమండ్ సూత్రాలు బరువు 22 గ్రాములు విజయవాడకు చెందిన జి శరత్ బాబు, ఫ్యామిలీ సుమారు 4 లక్షల విలువైన మంగళసూత్రాలను బొర్రా రాధాకృష్ణ గాంధీని కలిసి విరాళం అందజేసి ఉన్నారు.

# వంట గ్యాస్ కొరతపై సిపిఐ నారాయణ వ్యంగ్యాస్త్రం



తిరుపతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: పశ్చిమాసియా దేశాల మధ్య జరుగుతున్న భీకర యుద్ధంతో వంట గ్యాస్ కొరతపై సిపిఐ జాతీయ నేత కె. నారాయణ వినూత్నంగా వ్యంగ్యంగా స్పందించారు. ఇంట్లో గ్యాస్ లేకపోవడంతో వంట వండుకునే పరిస్థితి లేదని, అందుకే పండ్లే తింటూ బతకాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూనే, కేంద్ర ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. "నో గ్యాస్.. నో ఫుడ్ పరిస్థితి లంకలో బాపనయ్యలా తయారైందని అంటూ నారాయణ తన ప్రసంగాన్ని మొదలుపెట్టారు. ఇంట్లో గ్యాస్ అయిపోవడంతో కనీసం కాఫీ, టీ కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని, చివరికి పండ్లు తిని కడుపు నింపుకోవాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం తన పరిస్థితి మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా సామాన్యులు గ్యాస్ ధరలు, కొరతతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పరోక్షంగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీపై నారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఒకవైపు మోడీ అన్ని చోట్లా బ్రహ్మాండంగా వంట గ్యాస్ అందుబాటులో ఉందని చెప్తుంటే, ఇక్కడికి వచ్చేసరికి అసలు గ్యాస్ అనేదే లేకుండా పోయింది" అని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల వేళ మోడీ అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆయన మండిపడ్డారు. అంతర్జాతీయ రాజకీయాల ప్రభావం కూడా గ్యాస్ కొరతపై ఉందని నారాయణ విశ్లేషించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల ఏర్పడిన యుద్ధ వాతావరణం ఈ సమస్యకు కారణమైందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశ విదేశాంగ మంత్రి ఇరాన్‌కు వెళ్లి బతిమాలుకుంటున్నారు తప్ప యుద్ధానికి కారణమైన వారిని నియంత్రించలేకపోతున్నారని విమర్శించారు. యుద్ధం చేసే వాడిని ఆపకుండా, బాధితుడిని ఆపమని చెప్పడం వల్ల ఉపయోగం లేదని ఆయన పేర్కొన్నారు. "అంగట్లో అన్నీ ఉన్నాయి కానీ అల్లుడి నోట్లో శని అన్నట్లుంది ప్రస్తుత పరిస్థితి" అని నారాయణ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం అన్నీ ఉన్నాయని గొప్పలు చెప్పుకుంటున్నా, ప్రజల ఇళ్లలో మాత్రం ఏమీ లేదని ఆయన చురకలు అంటించారు. దీనికి కేంద్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమని నారాయణ అభిప్రాయపడ్డారు.

# ఈ ఏడాది ఆఖరికి మూలపేట పోర్టు జాతికి అంకితం చేస్తాం

### మంత్రులు అచ్చెన్నాయుడు, జనార్దన రెడ్డి స్పష్టీకరణ



శ్రీకాకుళం/ సంతబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులు ఈ ఏడాది చివరి నాటికీ ఆపరేషన్ ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని మంత్రులు అచ్చెన్నాయుడు, బిసి జనార్ధనరెడ్డి స్పష్టం చేశారు. మూలపేట పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు పనులు కేవలం 20 శాతం మాత్రమే చేపట్టినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 70 శాతం వరకు పనులు పూర్తి చేసినట్లు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పోర్ట్‌కు రవాణా సదుపాయం ముఖ్యమని, అందుకు సంబంధించి ఉప్పు భూములు అవసరమని, ఉప్పు భూములు కోసం కేంద్ర ప్రభుత్వానికి ఒక్క లేఖ పంపలేదన్నారు. పోర్టుకు ఉప్పు భూములు 400 ఎకరాలు అవసరమైతే 399 ఎకరాలు భూములు 99 సంవత్సరాలకు లీజుకు ఇచ్చినట్లు వెల్లడించారు. అక్కడ అటవీ శాఖ భూములు ఉన్నాయని, వాటిని తీసుకొని అటవీ శాఖ కు కాంపన్సేషన్ వేరే ప్రాంతంలో ఇస్తామన్నారు. రోడ్డు, రైల్వే పనులు జరగక పోర్ట్ ప్రారంభం జరగలేదని, ఆ పనులు త్వరితగతిన చేపడుతున్నట్లు చెప్పారు. ట్రయల్‌కు మరో షిప్ తీసుకు వస్తామని, అనంతరం ఈ యేడాదే మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ ప్రారంభిస్తామన్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రాలు, తాగునీరు, దేవదాయం, తదితర మౌలిక వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మూలపేట పోర్టు నిర్వాసితులకు ఏర్పాటు చేయనున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ప్రాంతానికి పోర్టుతో అనుబంధమయ్యే పరిశ్రమలు రావాలన్నారు. పరిశ్రమలు వస్తే తప్ప ఉపాధి ఉండదన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సానుకూల వాతావరణం ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో కలసి పోర్టు పనుల తీరుతెన్నులను ప్రత్యేకంగా మంత్రులు పరిశీలించారు. అనంతరం పోర్టు పనుల పురోగతిపై అధికారులతోను, పోర్టు యాజమాన్యంతో సమీక్షించారు.

7-4Pg5.qxd:7-4Pg5.qxd 1/1/02 6:01 AM Page 1



# ప్రభుత్వ కాంట్రాక్టులు కుటుంబ సభ్యులకా?

### సిబిఐ విచారణకు సుప్రీం ఆదేశం

### అరుణాచల్ సిఎం పెమా ఖండూకు షాక్

### రెండు వారాల్లోగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

### 16 వారాల్లోగా నివేదిక సమర్పించాలి: సుప్రీం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పేమా ఖండూ కుటుంబ సభ్యులతో సంబంధం ఉన్న ప్రభుత్వ కాంట్రాక్టులపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సిబిఐ విచారణకు ఆదేశించింది. సిఎం పేమా ఖండూ కుటుంబ సభ్యులతో సంబంధం ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థలకు ప్రభుత్వ పనుల కాంట్రాక్టుల కేటాయింపుపై రెండు వారాల్లోగా ప్రాథమిక విచారణ నమోదు చేయాలని భారత సుప్రీంకోర్టు సోమవారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)ని ఆదేశించింది. జనవరి 1, 2015 నుండి డిసెంబర్ 31, 2025 మధ్య కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్ల కేటాయింపు, అమలు రెండింటినీ ఈ విచారణ పరిశీలిస్తుందని జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. "తీర్పు వెలువడిన తేదీ నుండి రెండు వారాల్లోగా సిబిఐ ప్రాథమిక విచారణ (ఎఫ్ఐఆర్) నమోదు చేసి, చట్ట ప్రకారం ముందుకు సాగాలి," అని జస్టిస్ నాథ్ ఉత్తర్వులు జారీ చేస్తూ అన్నారు. 16వారాల్లోగా స్టేటస్ రిపోర్టు సమర్పించాలని కూడా కోర్టు ఏజెన్సీని ఆదేశించింది. విచారణ సందర్భంగా, ఖండూ కుటుంబ సభ్యులతో సంబంధం ఉన్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న నాలుగు సంస్థలకు గత దశాబ్ద కాలంలో సుమారు రూ. 1,270 కోట్ల విలువైన ప్రభుత్వ కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్లు కేటాయించారని సుప్రీంకోర్టుకు తెలియజేశారు. పిటిషనర్లు అయిన సేవ్ మోన్ రీజియన్ ఫెడరేషన్, వాలంటరీ అరుణాచల్ సేన తరఫున హాజరైన న్యాయవాది ప్రశాంత్ భూషణ్, రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉటంకిస్తూ, ముఖ్యమంత్రి బంధువుల యాజమాన్యంలోని కంపెనీలకు అనేక కాంట్రాక్టులు కేటాయించారని వాదించారు. పిటిషన్‌ను ప్రాయోజిత వ్యాజ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అభివర్ణించింది. అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వం తరపున వాదిస్తున్న న్యాయవాది ఈ పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, ఇది ఒక 'ప్రాయోజిత వ్యాజ్యం' అని గతంలోనే అభివర్ణించారు. గత ఏడాది డిసెంబర్ 2న, ముఖ్యమంత్రి కుటుంబ యాజమాన్యంలోని సంస్థలతో ముడిపడి ఉన్న కాంట్రాక్టులతోసహా, 2015 నుండి 2025 మధ్య కేటాయించినకాంట్రాక్టులపై వివరణాత్మక అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఖండూ, కుటుంబ సభ్యులను ప్రతివాదులుగా చేర్చారు. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో (పిఐఎల్) ముఖ్యమంత్రి పెమా ఖండూను ప్రతివాదిగా చేర్చారు. ఆయన తండ్రి దోర్జీ ఖండూ రెండవభార్య రించిన్ డ్రెమా, మేనల్లుడు త్సెరింగ్ తాషీతో సహా ఆయన కుటుంబ సభ్యులనుకూడా ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చారు.స్పష్టమైన ప్రయోజన వైరుధ్యం ఉన్నప్పటికీ, డ్రెమాసంస్థ 'బ్రాండ్ ఈగల్స్' గణనీయమైన సంఖ్యలో ప్రభుత్వ కాంట్రాక్టులను దక్కించుకుందని పిటిషన్‌లో ఆరోపించారు. దోర్జీ ఖండు,2007నుండి ఏప్రిల్ 2011లో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించే వరకు అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. ఈ విషయమై సుప్రీం కోర్టు ఫిబ్రవరి 17న తన తీర్పును రిజర్వులో ఉంచి, సోమవారం తన ఆదేశాలను వెలువరించింది.



## రోడ్లపై పశువుల సంచారాన్ని నియంత్రించండి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు

### 4 వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశవ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారుల నుండి వీధి పశువులను దూరంగా ఉంచేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం, ఈ పిటిషన్‌పై నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, భారత పశు సంక్షేమ బోర్డుతో సహా ఇతరులకు నోటీసులు జారీ చేసింది. అనేక రాష్ట్రాలు 10శాతం గోవుల సెస్ వసూలు చేస్తున్నప్పటికీ ఏమీ చేయడం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) తరఫున హాజరైన న్యాయవాది, వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు ఇప్పటికే తన తీర్పును రిజర్వ్ చేసిందని, ఆ కేసులో రహదారుల్లోకి వీధి జంతువులు ప్రవేశించే సమస్య కూడా ఉందని ధర్మాసనానికి తెలిపారు. 'లాయర్స్ ఫర్ హ్యూమన్ రైట్స్ ఇంటర్నేషనల్' అనే పిటిషనర్ తరఫున హాజరైన న్యాయవాది, ఈ అంశం చాలా వరకు వీధి కుక్కల కేసు తీర్పు పరిధిలోకి వస్తుందని, అయితే ఈ పిటిషన్‌లో మరికొన్ని ఇతర అం శాలను కూడా లేవనెత్తినట్లు తెలిపారు. ఈ పిటిషన్‌పై ధర్మాసనం నోటీసు జారీ చేసి, నాలుగు వారాల తర్వాత విచారణకు వాయిదా వేసింది. జాతీయ రహదారులపైకి పశువులు రాకుండా నిరోధించడానికి, ఏకరీతి జాతీయ మార్గదర్శకాలను రూపొందించి, అమలు చేయాలని అధికారులను ఆదేశించాలని ఈ పిటిషన్‌లో కోరారు. జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలకు, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో తప్పనిసరిగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించాలని కూడా కోరారు. ప్రత్యేక నిధులతో శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించబడే పశువుల ఆశ్రయాలు/గౌశాలలు ఏర్పాటు చేయాలని, పశువులను అక్రమంగా వదిలివేసిన వారిపై కఠినమైన శిక్షాస్మృతిని విధించాలని కూడా కోరారు. ఇతర ఆదేశాలతో పాటు, వీధి పశువుల వల్ల జరిగే ప్రమాదాల బాధితుల కోసం 'నోఫాల్ట్' పరిహార విధానాన్ని రూపొందించాలని కూడా ఈ పిటి షన్‌లో కోరారు. జనవరి 29న, రహదారుల్లోకి ప్రవేశించే వీధి జంతువుల సంరక్షణ కోసం, రోడ్ల నిర్మాణంలో పాలుపంచుకుంటున్న కాంట్రాక్టు దారులను కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కింద ఒక గోశాలను ఏర్పాటు చేయమని కోరే విషయాన్ని పరిశీలించమని సుప్రీంకోర్టు ఎన్‌హెచ్ఎఐకి సూచించింది.



## బుల్లితెర నటి సుభాషిణి ఆత్మహత్య

**చెన్నై, ఏప్రిల్ 6:** బుల్లితెర నటి సుభాషిణి (36) ఆత్మహత్య ఘటన చెన్నైలో కలకలం సృష్టించింది. భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్న సమయంలో జరిగిన వాగ్వాదం ఈ దారుణానికి దారితీసినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలుస్తోంది. చెన్నై పోరూరులోని ఒక ప్రైవేట్ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సుభాషిణి, ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. శ్రీలంకకు చెందిన సుభాషిణి, తన భర్త పిప్పిన్‌తో కలిసి బెంగళూరులో ఉండేది. అయితే వృత్తిరీత్యా షూటింగ్‌లకోసం చెన్నైలోని పోరూరులో ఒంటరిగా ఉంటోంది. టీవీ సీరియల్ కయల్ ద్వారా ఆమె మంచి గుర్తింపు పొందింది. సోషల్ మీడియాలో,ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు భారీ ఫాలోయింగ్ ఉంది. పోలీసుల ప్రాథమిక విచారణ ప్రకారం, నిన్న రాత్రి భర్తతో వీడియో కాల్‌లో మాట్లాడుతున్నప్పుడు ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత మనస్థాపానికి గురైన ఆమె ఈ విపరీత నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆమె గత కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నారని, అదే ఆత్మహత్యకు ప్రేరేపించి ఉండవచ్చని ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

## పరువు హత్యలకు అడ్డుకట్ట!

### ప్రేమజంటలకు రక్షణ: 'ఇవ నమ్మవ ఇవ నమ్మవ' బిల్లు

### కర్ణాటక అసెంబ్లీలో ఆమోదం.. గవర్నర్ చెంతకు దస్త్రం



**బెంగళూరు, ఏప్రిల్ 6:** పరువు హత్యలకు అడ్డుకట్ట వేస్తూ, ప్రేమ జంటలకు రాజ్యాంగబద్ధమైన రక్షణ కల్పించే దిశగా కర్ణాటక ప్రభుత్వం ఒక విప్లవాత్మక అడుగు వేసింది. ప్రేమికులను కాపాడేందుకు ఉద్దేశించిన కర్ణాటక వివాహ ఎంపిక స్వేచ్ఛ, గౌరవం పేరిట జరిగే నేరాల నిరోధక బిల్లు 2026కు అసెంబ్లీ ఆమోదించింది. 2025 డిసెంబర్ 21న, కర్ణాటకలోని ధార్వాడ్ జిల్లాలో, ఏడు నెలల గర్భవతి అయిన 19 ఏళ్ల మాన్యా పాటిల్, వారి ఇష్టానికి వ్యతిరేకంగా ఒక దళిత యువకుడిని వివాహం చేసుకుందనే కారణంతో, ఆమె తండ్రి, ఇతర బంధువుల చేతిలో దారుణంగా హత్యకు గురైంది. ఈ ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. దీంతో పరువు హత్యలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక చారిత్రాత్మక చట్టాన్ని తీసుకువచ్చింది. అదే 'వివాహంలో ఎంపిక స్వేచ్ఛ, పరువు, సంప్రదాయాల పేరిట జరిగే నేరాల నివారణ, నిషేధ బిల్లు, 2026' (ఇవ నమ్మవ ఇవ నమ్మవ బిల్లు). రాష్ట్ర శాసనసభ ఇటీవల ముగిసిన బడ్జెట్ సమావేశాల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు, ఇప్పుడు గవర్నర్ ఆమోదం కోసం ఎదురు చూస్తోంది. ఈ బిల్లు ప్రకారం.. తమకు ప్రాణహాని ఉందని భావించే ప్రేమ జంటలు పోలీసులను ఆశ్రయిస్తే, ఫిర్యాదు అందిన 6 గంటల్లోనే వారికి రక్షణ కల్పించాలి. వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 'సేఫ్ హౌస్'లను ఏర్పాటు చేయనుంది. బాధితులకు సహాయం అందించేందుకు ప్రతి జిల్లాలో ప్రత్యేక సెల్‌తో పాటు, 24 గంటలు పనిచేసే హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులోకి తేనుంది. పరువు పేరుతో దాడులకు పాల్పడటం, సామాజిక బహిష్కరణ విధించడం వంటి చర్యలను ప్రభుత్వం ఈ బిల్లులో తీవ్రమైన నేరంగా పేర్కొంది. నేరం రుజువైతే, నిందితులకు కనిష్టంగా ఐదేళ్ల జైలు శిక్ష నుంచి గరిష్టంగా మరణశిక్ష వరకు విధించేలా కఠిన నిబంధనలు చేర్చింది. 18 ఏళ్లు నిండిన యువతి, 21 ఏళ్లు నిండిన యువకుడు పరస్పర అంగీకారంతో వివాహం చేసుకుంటే, తల్లిదండ్రులు లేదాకుల పెద్దల అనుమతి అవసరం లేదని ఈ బిల్లు స్పష్టం చేస్తోంది. 12వ శతాబ్దపు సంఘ సంస్కర్త బసవన్న చెప్పిన 'ఇవా నమ్మవ' (అతడు మనవాడే) అనే వచనం స్ఫూర్తితో ఈ బిల్లుకు పేరు పెట్టడం విశేషం.

## కొత్తగా ఎన్నికైన 19 మంది సభ్యులు ప్రమాణస్వీకారం

### ప్రమాణం చేయించిన ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులచేత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లోప్రమాణ స్వీకారంచేయించారు. మొత్తం 19 మంది కొత్తగా ఎన్నికైనవారు, తిరిగి మరోసారి ఎన్నికైన సభ్యులచేత రాధాకృష్ణన్ ప్రమాణం చేయించారు. వీరిలో రామ్‌దాస్ బందు అథవాలే, మాయా చింతమాన్ ఇవనాతే, శరద్‌చంద్ర పవార్; రామ్‌రావు శాఖారమ్ వద్కుటే డా.జ్యోతి నాగ్‌నాథ్‌వాఘ్‌మేరే, క్రిస్టపర్ మాణిక్కమ్, డా.అన్బుమణి రామ్‌దాస్, కాన్‌స్టడైన్ రవి చంద్రన్; ఎల్‌కె సుధీష్, డా.ఎం తంబిదురై, తిరుచ్చిశివ, బాబుల్ సుప్రియా బారల్, డా.మనేకా గురుస్వామి,రాజీవ్ కుమార్; రుక్మిణి మాల్లిక్, బిశ్వజిత్ సిన్హా, సంతృప్త మిశ్రా, దిలీప్‌కుమార్‌రే, మన్మోహన్ సమాల్‌లతో రాధా కృష్ణన్ ప్రమాణం చేయించారు. వీరిలో ముగ్గురు సభ్యులు మరాఠిలోను, ఇద్దరు హిందీలోను, ఆరుగురు తమిళంలోను, ఒకరు ఆంగ్లంలోను, నలుగురు బెంగాలి లో ప్రమాణం చేయగా, ముగ్గురు ఒడియా భాషలో ప్రమాణంచేసారు. ఎన్నికైన సభ్యుల్లో ఐదుగురు మహారాష్ట్రనుంచి, ఆరుగురు తమిళ నాడు, ఐదుగురు పశ్చిమబెంగాల్, ముగ్గురు ఒడిశానుంచి ఎన్నికయ్యారు.

## పనిమనిషికి కూడా రూ.కోటి విలువైన ఫ్లాట్

### బీహార్ డిఎస్‌పి అక్రమాస్తుల చిట్టాచూసి విస్తుపోయిన తనిఖీ అధికారులు



**పాట్నా, ఏప్రిల్ 6:** అక్రమాస్తుల కేసులో సస్పెండైన బీహార్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) గౌతమ్ కుమార్ ఉదంతంలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. సుమారు రూ.80కోట్ల విలువైన అక్రమాస్తులు కూడబెట్టారన్న ఆరోపణలపై ఆయనకు ఉచ్చు మరింత బిగుస్తోంది. ఆర్థిక నేరాల విభాగం అధికారులు జరిపిన దర్యాప్తులో ఆయన తన భార్య, ప్రియురాలితో పాటు ఇంట్లో పనిచేసే పనిమనిషి పేరిట కూడా భారీగా పెట్టుబడులు పెట్టినట్లు తేలింది. ఆయన చివరిగా కిషన్‌గంజ్‌లో ఎస్‌డీపీవోగా పనిచేసినప్పుడు ఈ అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఇంట్లో పనిచేసే పారో అలియాస్ పూజ అనే పనిమనిషి ఇంటి పనులకు ఏకంగా థార్ వాహనంలో వచ్చేదని దర్యాప్తులో తేలడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె పేరు మీద డీఎస్పీ పలు ప్లాట్లు కొనుగోలు చేయడంతో పాటు, ఓ బుల్లెట్ మోటార్‌సైకిల్‌ను కూడా బహుమతిగా ఇచ్చినట్లు ఆధారాలు లభించాయి. ఆమెతో ఆయనకు అక్రమ సంబంధం కూడా ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు ప్రకారం డీఎస్పీ తన భార్య రూబీ, ప్రియురాలు, అత్త పూనమ్ దేవి, కుమారుడు సిద్ధార్థ్ గౌతమ్ పేర్లతో మొత్తం 16 ప్లాట్లను కొనుగోలు చేసినట్లు ఈవోయూ వర్గాలు తెలిపాయి. ఆయనకు మూడు ఎస్‌యూవీలు ఉండగా, వాటిలో ఒకటి అత్తగారి పేరు మీద, ఒక ట్రక్కు ప్రియురాలి పేరు మీద రిజిస్టర్ అయి ఉన్నాయి. అవినీతి కేసు నమోదు కావడంతో ఇప్పటికే సస్పెండైన గౌతమ్ కుమార్ పై మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా విచారణ జరిపే అవకాశం ఉంది. బీహార్, బెంగాల్, ఉత్తరప్రదేశ్, నేపాల్‌లో ఆయన పెట్టిన బినామీ పెట్టుబడులపై అధికారులు దృష్టి సారించారు. కాగా, ఈ కేసు బయటకు వచ్చినప్పటి నుంచి పనిమనిషి పారో పరారీలో ఉంది. 1994లో ఇన్స్‌పెక్టర్‌గా చేరిన గౌతమ్, డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ కేసులో రాబోయే రోజుల్లో మరిన్ని విషయాలు బయటపడతాయని ఈవోయూ ఏడీజీ నయ్యర్ హస్నైన్ ఖాన్ తెలిపారు.

## మంటల్లో పశ్చిమాసియా

### అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో ఐఆర్‌జిసి ఇంటెలిజెన్స్‌చీఫ్ మృతి



**టెహ్రాన్, ఏప్రిల్ 6:** ఇరాన్‌కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా, ఇజ్రాయెల్ దళాలు సం యుక్తంగా జరిపిన వైమానిక దాడిలో ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఇంటెలిజెన్స్ చీఫ్, మేజర్ జనరల్ సయ్యద్ మజీద్ ఖదేమీ మరణించారు. సోమవారం తెల్లవారుజామున ఈ దాడి జరిగినట్లు ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ ఘటనపై ఐఆర్‌జీసీ ఒక ప్రకటన విడు దల చేసింది. ఇది నేరపూరిత ఉగ్రవాద దాడి అని, ఈ దాడిలో ఖదేమీ షహీద్‌ఖి (అమరుడు) అయ్యారని పేర్కొంది. అయితే, దాడి ఎక్కడ జరిగిందనే ప్రదేశాన్ని మాత్రం ఐఆర్‌జీసీ వెల్లడించలేదు. ఇరాన్ భద్రతా వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన నిఘా విభాగానికి ఖదేమీ నాయకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 28నుంచి ఇరాన్‌పై అమె రికా, ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి జరుగుతున్న దాడుల్లో ఇరాన్ అనేక మంది ఉన్నతాధికారులను కోల్పోయింది.

## అసోం సిఎం సతీమణికి మూడు పాస్‌పోర్టులు

### కాంగ్రెస్ ఆరోపణలతో అసోం ఎన్నికల ప్రచారంలో దుమారం

**గువాహతి, ఏప్రిల్ 6:** అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఇప్పుడు రసవత్తరంగా సాగుతుంది. ఏప్రిల్ 9న రాష్ట్రంలో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అధికారిక, ప్రతిపక్ష పార్టీలు ఈ దఫా అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ధీమాతో ఉన్నాయి. ఈ క్రమంలో ఓటింగ్‌కు కొద్ది రోజుల ముందు, ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య



రినికి భుయాన్ శర్మపై కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ఆరోపణ చేసింది. ఆమెకు మూడు పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా ఆరోపించారు. ఖేరా ప్రకటన ఒక్కసారిగా అస్సాంలో రాజకీయ దుమారాన్ని రేపింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి హిమంత తన భార్యపై వచ్చిన ఆరోపణలకు స్వయంగా స్పందించారు. పవన్ ఖేరాపై పరువు నష్టం కేసు వేస్తానని సీఎం హెచ్చరించారు. అస్సాం లో, మొత్తం ఈశాన్య ప్రాంతంలో రినికి భూ యాన్ శర్మ చాలా ఫేమస్. ఆమె 1973 జూలై 31న గౌహాతిలో జన్మించింది.

## ట్రెక్కింగ్ కోసం వచ్చి కర్ణాటకలో తప్పిపోయిన యువతి

### అటవీ అధికారుల గాలింపుతో సురక్షితంగా తరలింపు



**బెంగళూరు, ఏప్రిల్ 6:** కేరళ నుంచి కర్ణాటకకు వచ్చి ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయిన జీఎస్ శరణ్య అనే యువతి ఆచూకీ దొరికింది. నాలుగు రోజుల తర్వాత ఆమెను రెస్క్యూ టీమ్ గుర్తించింది. దీంతో ఉత్కంఠకు తెరపడింది. కేరళలోని కోజికోడ్ జిల్లా చెందిన జీఎస్ శరణ్య అనే ఐటీ ఉద్యోగిని ట్రెక్కింగ్ కోసం గత బుధవారం కర్ణాటక వచ్చింది. కొడుగు జిల్లా, తడియండమోల్ ప్రాంతంలో పర్వతారోహణకు వెళ్లింది. స్థానికంగా ఒక ఇంట్లో బస చేసి, మరుసటిరోజు పర్వతారోహణకు వెళ్లింది. అటవీ అధికారులు ఆమెను చెక్ పాయింట్ వద్ద వివరాలు సేకరించి, వేరే బృందంతో కలిసి పంపించారు. ఎనిమిది గంటలకు అందరితో కలిసి వెళ్లింది. 10.40 గంటలకు పర్వతారోహణ పూర్తి చేసుకుని బయల్దేరారు. ఈ క్రమంలో తను వేగంగా నడవడం, బృందంలోని మిగతా వారు కూడా తలోదిక్కుకు వెళ్లడం ఇలా చివరికి తను ఒంటరిగానే మిగిలిపోయింది. అయినప్పటికీ వేరే వాళ్లతో కలవడానికి ప్రయత్నించింది. ఒక్కరు కూడా కనిపించలేదు. మధ్యాహ్నం తర్వాత తను బసచేసిన ఇంటి యజమానికి ఫోన్ చేసి విషయం చెప్పింది. తాను తప్పిపోయానని సాయం చేయాలని కోరింది. ఇక తన స్నేహితులకు ఫోన్ చేసేలోపే ఫోన్ ఛార్జింగ్ అయిపోయింది. ఈ సమయంలో తను సాయం కోసం ఎదురుచూసింది. తను తప్పిపోయానని గ్రహించి ఒక చిన్న నీటి ప్రవాహం వద్ద ఉన్న రాయి మీద ఎదురుచూస్తూ ఉండిపోయింది. తనను వెతుక్కుంటూ ఎవరైనా వస్తారని నమ్మింది. ఈ సమయంలో తను అక్కడ ఉండటానికి ఆహారం, నీరు లేవు. దీంతో నీటి ప్రవాహం వద్ద బాటిల్‌లో నీళ్లు తెచ్చుకుని, తాగి, తనను తాను రక్షించుకుంది. వేరే మార్గంలో వెళ్లడానికి ప్రయత్నించినా, అది చివరికి దట్టమైన అడవిలోకి తీసుకెళ్లింది. ఆ రాయి ఉన్న చోటే ఉండిపోయింది. ఏనుగులు వంటి అటవీ జంతువులు ఉన్న పెద్దగా భయపడలేదని తెలిపింది. ఇలా నాలుగు రోజులు ఆ రాయి వద్దే ఉండిపోయింది. మరోవైపు నాలుగు రోజులుగా ఆమె కోసం అటవీ అధికారులు, పోలీసులు గాలించారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం ఆమెను సహాయక బృందాలు గుర్తించాయి. దీంతో ఆమెను సురక్షితంగా అడవి నుంచి బయటకు తీసుకొచ్చారు. ట్రెక్కింగ్ చేస్తూ తప్పిపోయినప్పటికీ, ట్రెక్కింగ్ చేయడం మాత్రం మానబోనని తెలిపింది.

## హార్ముజ్ నుంచి పెరగనున్న రాకపోకలు



**టెహ్రాన్, ఏప్రిల్ 6:** పశ్చిమాసియాలో యుద్ధ భయాల నేపథ్యంలో ప్రపంచ చమురు సరఫరాకు కీలకమైన హార్ముజ్ జలసంధి వద్ద అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. భారత్ వంటి ఇంధన అవసరాలు అధికంగా ఉన్న దేశాలు ఇరాన్‌తో జరిపిన చర్చలు సఫలం కావడమే దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.గత వారంతంలో ఈ జలమార్గం గుండా ఏకంగా 21 నౌకలు ప్రయాణిం చాయి. మార్చి మొదటివారంలో ట్రాఫిక్ నిలిచిపోయిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో ఈ స్థాయిలో నౌకలు ప్రయాణించడం ఇదే తొలిసారి. ఈ 21 నౌకలలో 13 నౌకలు ఇప్పటికే అరేబియా సముద్రం లోకి చేరుకున్నాయి. ఇరాన్ నౌకల ఆధిపత్యం కొనసాగుతున్నప్పటికీ మిత్రదేశం అనే కారణంతో ఇరాక్ ముడిచమురు ట్యాంకర్లకు టెహ్రాన్ ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది. భారతదేశం ఇరాన్‌తో జరిపిన దౌత్యపరమైన చర్చల ఫలితంగా ఎనిమిది ఎల్‌పిజి ట్యాంకర్లు ఈ మార్గం ద్వారా సురక్షితంగా బయటపడ్డాయి.

## క్రూడాయిల్ ధరలను భారీగా పెంచిన సౌదీ అరేబియా



**రియాద్, ఏప్రిల్ 6:** హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై ఆంక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో సౌదీ అరేబియా క్రూడాయిల్ ధరలను పెంచేసింది. ఆసియా కొనుగోలుదారులకు అధిక ధరకు విక్రయి స్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వార్తా కథనం పేర్కొంది. సౌదీ ఆరామ్‌కో అరబ్ లైట్ క్రూడ్‌ను ప్రీమియం ధరకు విక్రయిస్తున్నట్లు పేర్కొంది. మే నెలకు గానూ బెంచ్ మార్క్ ధరకంటే 19.50 డాలర్ల అధిక ధరకు ఆసియా రిఫైనరీలకు విక్రయిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు 50శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మరికొంతకాలం పాటు ఉద్రిక్తతలు కొనసాగే అవకాశం ఉండడంతో సౌదీ ఆరామ్‌కో ధరలను పెంచేసింది.క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల గల్ఫ్ ప్రాంతంలో కూడా మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఒకవేళ ఇప్పుడే యుద్ధం ఆగి, హార్ముజ్ జలసంధి వెంటనే తెరుచుకున్నా.. చమురు సరఫరా సాధారణ స్థితికి చేరుకోవడానికి, ఉత్పత్తి లక్ష్యాలను అందుకోవడానికి సమయం పడుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

## తమిళనాడును మణిపూర్ చేయాలని బిజెపి కుట్రలు

### ఎన్నికల ప్రచారంలో సిఎం స్టాలిన్ ధ్వజం



**చెన్నై, ఏప్రిల్ 6:** తమిళనాడులో ఎన్నికల వేడి పెరుగుతోంది. తాజాగా సీఎం ఎంకే స్టాలిన్ బీజేపీని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు చేశారు. మదురైలో జరిగిన ప్రచార సభలో ఆయన మా ట్లాడుతూ మదురైని మణిపూర్‌లా మార్చేందుకు బీజేపీ ప్రయత్నించిందని ఆరోపించారు. మ దురైలో తిరుపరంకుంద్రం సుబ్రమణ్య స్వామి ఆలయ వివాదాన్ని స్టాలిన్ ప్రస్తావించారు. మదురై హైకోర్టు, కొండపై ఉన్న స్తంభంపై దీపం వెలిగించేందుకు అనుమతి ఇచ్చింది. అయితే, ఈనిర్ణయాన్ని డీఎంకే సర్కార్ సవాలు చేసింది. ఈ వివాదం గురించి స్టాలిన్ ప్రస్తావించారు. తమిళనాడు దివాలా తీస్తుందని బీజేపీ ఆరోపిస్తోందని,అయితే దివాలా తీసేది మాత్రం ఎన్డీయే అని స్టాలిన్ ఎద్దేవా చేశారు. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## 'వన్‌నేషన్ వన్ ఎలక్షన్'కు ప్రజలు సానుకూల వైఖరి

### పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ఉమ్మడి పౌరస్మృతి, వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి తమ ప్రభుత్వం పాజిటివ్ కోణంలో ఆలోచిస్తున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. తమ పార్టీ అమలు చేయాల్సిన ఎజెండాల్లో ఆ రెండూ మిగిలి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే వీటి గురించి దేశ ప్రజలు సీరియస్‌గా ఆలోచిస్తున్నారన్నారు. బీజేపీ వ్యవస్థాపక దినోత్స వం సందర్భంగా వర్చువల్‌గా కార్యకర్తలను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కాంగ్రెస్ పార్టీ వారిని టార్గెట్ చేసిందన్నారు. బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో అనేక బీజేపీ మంది కార్యకర్తలు ప్రాణా లు కోల్పోయినట్లు చెప్పారు. ఆ రాష్ట్రాల్లో హింస అనేది రాజకీయ సంస్కృతిగా మారిందన్నారు. తమ మిషన్ ఇంకా కొనసాగుతోందని, ఉమ్మడి పౌరస్మృతితో పాటు వన్ నేషన్, వన్ ఎలక్షన్ గురించి దేశంలో తీవ్ర చర్చ జరుగుతోందని, పాజిటివ్ కోణంలో ముందుకు వెళ్తున్నామన్నారు. వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కింద లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహిస్తారు. ఇక యూసీసీ కింద ఏ మతస్థులవారైనా పెళ్లి, దత్తత లాంటి ఇతర అంశాల్లో అందరికీ ఒకే విధంగా చట్టాన్ని రూపొందించనున్నారు. ప్రతి సవాల్‌ను ఎదుర్కొనేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లు ప్రజలు గుర్తించారని మోడీ అన్నారు. గతంలో పాజిటివ్ ఫలితాలు సాధించామని, భవిష్యత్తులోనూ పాజిటివ్ ఫలితాలు ఉంటాయన్నారు. బ్రిటీష్ కాలం నాటి వందల సంఖ్యలోని నల్ల చట్టాలను రద్దు చేశామని, ప్రజాస్వామ్య బద్ధంగా కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించామని, జనరల్ క్యాటగిరీలో పేదల పిల్లలకు 10 శాతం కోటా, ట్రిపుల్ తలాక్, పౌరసత్వ సవర్ణ బిల్లు, అయోధ్యలో రామాలయ నిర్మాణం సంపూర్ణమయ్యాయి. బీజేపీ పార్టీ కార్యకర్తలు తమ స్వంత పార్టీని తల్లి తరహాలో చూసు కుంటారన్నారు. పార్టీ ఫౌండేషన్ డే అనేది రాజ కీయ ఈవెంట్ కాదు అని, అది భావోద్వేగ మైందన్నారు.

## గాడ్ ఈజ్ గుడ్‌తోనే మా పైలట్‌ను గుర్తించాం: ట్రంప్



**వాషింగ్టన్, ఏప్రిల్ 6:** ఇరాన్ భూభాగంలో కూలిపోయిన అమెరికా ఎఫ్15ఈ స్ట్రైక్ ఈగిల్ యుద్ధ విమాన సిబ్బందిలో ఒకరిని కాపాడిన ఉత్కంఠభరిత ఆపరేషన్ గురించి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన విషయాలు వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఇరాన్ పర్వత ప్రాంతంలో చిక్కుకుపోయిన అధికారి పంపిన 'గాడ్ ఈజ్ గుడ్' (దేవుడు గొప్పవాడు) అనే మూడు పదాల రేడియో సందేశం తొలుత అమెరికా అధికారుల్లో తీవ్ర గందరగోళానికి, ఆందోళనకు కారణమైందని ఆయన తెలిపారు. అమెరికా బలగాలను ఉచ్చులోకి లాగేందుకు ఇరాన్ దళాలే ఈ నకిలీ సిగ్నల్స్ పంపుతున్నాయని వారు అనుమానించినట్లు యాక్సియోస్‌కు ఇచ్చినఇంటర్వ్యూలో ట్రంప్ వివరించారు. విమానం నుంచి బయ టకు దూకినతర్వాత గాయపడిన వెపన్స్ సిస్టమ్స్ ఆఫీసర్ పర్వత ప్రాంతంలో ఒక పగులులో దాక్కుని 24గంటలకు పైగా ప్రాణాలతో నిలిచారు. అతని కోసం వేలాది మంది ఇరాన్ సైనికులు, స్థానిక పౌరు లు గాలిస్తున్నారని, పట్టిచ్చిన వారికి బహుమతులు కూడా ప్రకటించారని ట్రంప్ చెప్పారు. ఈ నేప థ్యంలో, సుమారు 200మంది ప్రత్యేక దళాలతో అమెరికా అత్యంత సాహసోపేతమైన రాత్రిపూట రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. ఆ రేడియో సందేశం ఒక ముస్లిం మాట్లాడినట్లుగా అనిపించిందని ట్రంప్ అన్నారు. ఆ అధికారికి దైవభక్తి ఎక్కువని, అందుకే అలా అని ఉండవచ్చని తర్వాత అధికారులు స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్ విజయవంతం కావడంలో సీఐఏ చేపట్టిన డిసెప్షన్ ఆపరేషన్ కీలకపాత్ర పోషించింది.

7-4Pg6exHMNWJQE.qxd:7-4Pg6exHMNWJQE.qxd 1/1/02 6:04 AM Page 1





## కనకదుర్గమ్మ ఫ్లైఓవర్‌పై కారు దగ్ధం

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ నగరంలోని కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ సమీపంలో రహదారిపై కారులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై కారులో ప్రయాణిస్తున్న వారికి తెలిపారు. వారు వెంటనే కారు ఆపి అందులో నుంచి దిగిపోయారు. ఆ వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో కారు దగ్ధమైంది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే కారులో మంటలు చెలరేగినట్లు పోలీసులు భావిస్తున్నారు. రద్దీ ప్రాంతమైన కనకదుర్గమ్మ ఫ్లైఓవర్ వద్ద ఈ ఘటన చోటు చేసుకోవడంతో.. భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు రంగ ప్రవేశం చేసి.. రహదారిపై నుంచి కారును పక్కకు తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## ఎపి పాలిసెట్‌కు దరఖాస్తులకు గడువు పెంపు

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఎపి పాలిసెట్ –2026కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు పంపుకొనుటకు చివరి తేదీని ఈ నెల 9వ తేదీ వరకూ పొడిగించినట్లు స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి జివివి. సత్యనారాయణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత వర్గాల వారి విజ్ఞాపనల మేరకు స్పందించి ఒక అవకాశం కల్పించుటకు, ఇంకను దరఖాస్తు చేసుకోని అర్హత గల అభ్యర్థుల సౌకర్యార్థం వారు తమ పేర్లను నమోదు చేసుకొను సౌలభ్యం కల్పించడానికి ఈ అవకాశం కల్పిస్తున్నట్లు అయన తెలిపారు. ఇప్పటివరకూ దరఖాస్తు చేసుకోని ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి దరఖాస్తు ప్రక్రియను పొడిగించబడిన నిర్ణీత కాలవ్యవధి లోపున పూర్తి చేసుకోవలసిందిగా అయన కోరారు. తదుపరి పాలిసెట్ 2026కు గడువు పొడిగించడం జరుగదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాలిసెట్- 2026 అధికారిక వెబ్ సైట్‌ను వీక్షి ంచి అభ్యర్థులు అందరూ పొడిగించబడిన గడువు లోపున ఎపి పాలిసెట్ 2026కు ఆన్ లైన్ లో పూరించిన దరఖాస్తులను సమర్పించవలసిందిగా స్టేట్ బోర్డు అఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ కార్యదర్శి జివివి. సత్యనారాయణ మూర్తి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## విద్యుత్ సేవల్లో అలసత్వం వద్దు

**• ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**

తిరుపతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఎస్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడంలో అధికారులు, సిబ్బంది అలసత్వాన్ని దరిచేరనీయొద్దని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోసోమవారం ఉదయం డయల్ యువర్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేయడంలో జాప్యాన్ని సీఎండి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు సంబంధించిన సమాచారాన్ని సంబంధిత సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రైతులకు ఫోన్ చేసి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఆయా సెక్షన్ల వారీగా వ్యవసాయ విద్యుత్ సర్వీసు దరఖాస్తుల సీనియారిటీ లిస్టును నోటీసు బోర్డులో ప్రదర్శించాలని, సీనియారిటీ ఆధారంగా సర్వీసులను మంజూరు చేయాలని సూచించారు. ఈ అంశంలో నిబంధనలను అతిక్రమిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్థ పరిధిలో విద్యుత్ చౌర్యంపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కాగా సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమం ద్వారా 55 మంది వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఎసి) కె. రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్. పద్మ, కె. ఆదిశేషయ్య, యం. మురళీ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, కె. సంపత్ కుమార్, ఎస్. రమణా, జనరల్ మేనేజర్లు విజయన్, జగదీష్, చక్రపాణి, భాస్కర్ రెడ్డి, లత, హరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి అదనంగా 1.90లక్షల డోసుల హెచ్‌పివి టీకా

**• 3.45లక్షల్లో ఇప్పటికే 33.19శాతం మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణి • రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**

సచివాలయం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి మరో 1,90,890 డోసుల హెచ్‌పివి వ్యాక్సిన్‌ను పంపించింది. గర్భాశయ ముఖద్వార జారినుండి తప్పించేందుకు 14-15ఏళ్ళ బాలికల కోసం కేంద్రం తొలివిడత కింది గత నెలలో 1,90,800 డోసుల హెచ్‌పివి వ్యాక్సిన్‌ను పంపింది. ఇందుకు అదనంగా మరో 1,90,890 డోసుల వ్యాక్సిన్‌ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సోమవారం వెల్లడించారు. ఈ వ్యాక్సిన్‌ను సదరు జిల్లాల్లోని బాలికల సంఖ్యకు అనుగుణంగా పంపించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.

వచ్చే మే నెల వరకు బాలికలకు నిరాటంకంగా వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుంది. 10వ తరగతి పరీక్షలు ముగిసినందుకు వ్యాక్సిన్ పంపిణీలో మరింత వేగం పెరుగుతుంది.



**ఇప్పటికే 1.14లక్షల మందికి వ్యాక్సిన్ పంపిణీ:** గ్రామ/వార్డు సచివాలయాల్లో రికార్డుల ఆధారంగా 14ఏళ్ళు పూర్తిచేసుకొని 15ఏళ్ళు దాటని బాలికలు రాష్ట్రవ్యాప్తంగా 3.45లక్షల మంది ఉన్నారు. వీరిలో సోమవారం మధ్యాహ్నం వరకు 1,14,512 (33.19శాతం) మంది బాలికలకు వ్యాక్సిన్ ఇచ్చారు. అత్యధికంగా కర్నూలు జిల్లా 6,785, నెల్లూరు జిల్లాలో 6,726, వైఎస్సార్ 6,725, అనంతపురం జిల్లాలో 6,655 మంది బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ జరిగింది. తక్కువగా పోలవరం జిల్లా 669, అల్లూరి సీతారామరాజు 1063, శ్రీసత్యసాయి 2769, అనకాపల్లి జిల్లాలో 2959మందికి చొప్పున వ్యాక్సిన్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ వ్యాక్సిన్ పంపిణీ నిరాటకంగా కొనసాగుతుంది. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం ఉన్నట్లు గుర్తించిన ప్రాథమిక ఆరోగ్య, పట్టణ ఆరోగ్యకేంద్ర (1,645)ల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30నిమిషాల పాటు అక్కడే ఉండేలా జాగ్రత్తలతు తీసుకుంటున్నారు. ఇప్పటివరకు ఎటువంటి రియాక్షన్ కేసెస్ నమోదు కాలేదని అధికారులు తెలిపారు.

**మొత్తం 3.81లక్షల డోసుల వ్యాక్సిన్ రాక:** కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి బాలికలకు వ్యాక్సిన్ పంపిణీ చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందంజలో ఉంది. గర్భాశయ ముఖక్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పివి వ్యాక్సిన్ కీలకపాత్ర పోషిస్తుంది. ఈ హెచ్‌పివి టీకా సురక్షితమైంది. ప్రభావవంతమైంది. రెండు విడతలుగా కలపి రాష్ట్రానికి కేంద్రం నుంచి 3,81,780 డోసుల టీకా వచ్చింది. మరోవైపు కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు తొలి విడతలో వచ్చిన వ్యాక్సిన్‌లో 500డోసులను యానాంకు అధికారులు పంపించారు.

# నీటి భద్రతకు మహాయజ్ఞం

## సాగునీటి సంఘాలదే కీలక బాధ్యత

**నేటి నుండి జలధార-జలహారతి**

**100 రోజుల మిషన్ ప్రారంభం**

**అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్**

చిన్నమండెం, ఏప్రిల్ 6 ప్రబాతవార్త: అన్నమయ్య జిల్లాలో నీటి కొరతకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో "జలధార-జలహారతి" కార్యక్రమాన్ని మిషన్ మోడ్‌లో అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. నేటి నుండి జులై 14 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించినట్లు వెల్లడించారు. చిన్నమండెం మండలం కేసాపురం పంచాయతీ పరిధిలోని రెడ్డివారిపల్లి గొలుసుకట్టు చెరువు వద్ద సోమవారం ఘనంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద నీటిపారుదల ప్రాజెక్టులు లేని జిల్లాలో చిన్న చెరువులు, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నీటి నిల్వ కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి చెరువును ఒక చిన్న రిజర్వాయర్‌గా అభివృద్ధి చేస్తూ.. ఫీడర్ ఛానళ్ల శుభ్రపరిచే పనులు, యంత్రాల సహాయంతో పునరుద్ధరణ, నరేగా ద్వారా విస్తృతంగా పనులు చేపట్టామన్నారు.



జిల్లాలో చేపట్టిన చర్యల ఫలితంగా "జలధార" కార్యక్రమంతో అద్భుత విజయాలు అందుకున్నామన్నారు. ఈ విజయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం "జలధార" కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించిందని, ఇది మన జిల్లా వాసులందరికీ ఎంతో గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే సాగునీటి సంఘాలు, రైతులు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రముఖ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ మౌలిక వసతుల మెరుగుదలకు దోహదపడుతున్నాయన్నారు. మూడు నెలల వ్యవధిలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణ పూర్తయితే రాబోయే ఆగస్టు నాటికి నీటి నిల్వలు పెరిగి, వచ్చే వ్యవసాయ సంవత్సరానికి రైతులకు విశేష ప్రయోజనం కలుగుతుందన్నారు. చిన్నమండెం, సంబేపల్లి, రాయచోటి మండలాల్లో కూడా చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి వెంకటరత్నం, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ ఎస్ఇ విఠల్ ప్రసాద్, రిటైర్డ్ ఎస్ఇ వెంకట్రామయ్య, జల వనరుల శాఖ అధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప, సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న ఎంపి కేశినేని చిన్ని, కలెక్టర్ లక్ష్మీశా తదితరులు

## జలవనరుల పరిరక్షణకు అందరూ కృషిచేయాలి

విజయవాడ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: రోజురోజుకీ అడుగంటి పోతున్న జలవనరుల పరిరక్షణ అందరి బద్యతఅని విజయవాడ యంపి కేశినేని శివనాథ్(చిన్ని) పేర్కొన్నారు. సోమవారం విజయవాడలోని కలెక్టరేట్ కార్యాలయంలో జలవనరులశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యంపి చిన్ని, కలెక్టర్ లక్ష్మీశాలు నీటి భద్రత-సాగునీటి సంఘాల బాద్యతలకు సంబందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా చిన్న మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో నీటివనరుల సంరక్షణకు కృషిచేస్తున్నారని తెలిపారు. భూగర్భజాలలను పెంచేందుకు గతంలోనే ఇంకుడు గుంతలు, కార్యక్రమం చేపట్టడంతోపాటు, చెక్‌డ్యాంలు నిర్మించిన సంగతిని గుర్తుచేసారు. విచ్చలవిడి వాడకంతో ప్రస్తుతం భూగర్భజలాలు ప్రమాదకర స్థాయిలోకి వెళుతున్నాయని నీటిని పొదుపుగా వినియోగించటంతోపాటు భూగర్భజలాల పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ బాద్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్తగా చేపట్టిన కార్యక్రమాని ్న విజయవంతం చేసేందుకు అందరూ కృషిచేయాలని కోరారు. కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ నీటిసంరక్షణ, భూగర్భజలాల పునరుద్దరణపై రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 6వతేదీ నుండి జులై 14వతేదీ వరకు 100రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమం ద్వారా చెరువుల్లో పూడికతీయటం, చెరువుల కాలువల అనుసంధానం, పచ్చదనం పెంపొందించటం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందసంస్థలు, నీటిసంఘాల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లానీటి వనరుల అధికారి పి.రామచంద్రరావు, ఈఈ రామకోటయ్య, డిఈ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్‌ఎస్ అర్జీలపై ప్రత్యేకదృష్టి పెట్టండి

విజయవాడ, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్)లో ప్రజల నుండి వస్తున్న అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని వేగవంతంగా పరిష్కరించాలని ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడలోని కలక్టర్ కార్యాలయంలో పిజిఆర్‌ఎస్ అర్జీలను కలెక్టర్ లక్ష్మీశా, జేసి ఇలక్కియాలు స్వీకరించారు. సోమవారం మొత్తం 97 అర్జీలు రాగా వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, ప్రభుత్వ ఆశయం మేరకు అధికారులు పనిచేసి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్దితో కృషిచేయాలన్నారు. పెండింగ్ అర్జీలపై ఫాలోఅప్‌చేస్తూ వాటని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఆర్వో నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## చెత్త రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

**• తిరుపతిలో పురపాలక మంత్రి నారాయణ**



తిరుపతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో పేరుకుపోయిన చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, రాబోయే రెండేళ్లలో రాష్ట్రాన్ని చెత్త రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చెత్త పాలన సాగించి చెత్తపేరుకుపోయేలా చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానంలో చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటోందన్నారు. తిరుపతి నగరంలో పోగవుతున్న, సేకరిస్తున్న చెత్తను నిల్వచేస్తున్న చంద్రగిరి నియోజకవర్గం లోని రామాపురం డంపింగ్ యార్డును ఎమ్మెల్యేలు పులివర్తి నాని, శ్రీనివాసులు, తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్యతో కలిసి ఆయన పరిశీలించారు. పేరుకుపోయిన చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, రాబోయే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను చెత్త రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలి 123 మున్సిపాలిటీలను చెత్తమయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 85 లక్షల టన్నుల చెత్తను తొలగించామని, భూగర్భంలో పేరుకుపోయిన మరో 68 లక్షల టన్నుల వ్యర్థాలను రెండు నెలల్లో క్లియర్ చేస్తామని ఆయన వివరించారు. సింగపూర్, టోక్యో తరహాలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లే దీనికి పరిష్కారమని భావించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే తిరుపతి, నెల్లూరు, విజయవాడ, కాకినాడ, కర్నూలు, కడప నగరాల్లో ఈ ప్లాంట్లు అందుబాటులోకి వస్తాయని, వీటి ద్వారా రోజుకు 7వేల టన్నుల చెత్తను విద్యుత్తుగా మారుస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ వెల్లడించారు. అనంతరం మంత్రి శెట్టిపల్లి భూములను పరిశీలించారు.



## నైపుణ్యాలపై జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకుల శిక్షణ

తిరుపతి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ధృతి మల్టీపర్పస్ హాల్‌లో పీఎం ఉష యాక్టివిటీ 39 ఆధ్వర్యంలో జూనియర్, డిగ్రీ కళాశాల అధ్యాపకుల శిక్షణ మొదలైంది. సోమవారం ఉదయం నైపుణ్యాల సామర్థ్య నిర్మాణ సదస్సులో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమ నిర్వాహకులను, ఉత్సాహంగా పాల్గొంటున్న అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఆచార్య ఆర్.ఉష ప్రసంగిస్తూ, ఈ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిచేసిన మహిళ వర్సిటీ అధ్యాపకుల ద్వారా 2 వేల మంది పైగా విద్యార్థులు లబ్ధి పొందారని, మహిళా యూనివర్సిటీలోని విద్యార్థులకు ఓరియంటేషన్, మెంటార్‌మెంటీ విధానాలతో పాటు స్టార్టప్ ఫండింగ్‌ను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బెంగళూరు నిమ్హాన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజీవ్ కుమార్ ప్రస్తుత కాలంలో అంటువ్యాధుల కంటే మానవ ప్రవర్తన వల్లే అధిక మరణాలు సంభవిస్తున్నాయని, అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడం ద్వారా అనిశ్చితమైన జీవితాన్ని సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని వివరించారు. కార్యక్రమ కన్వీనర్ ఆచార్య ఎన్. రజిని, అధ్యాపకులు, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి.వాణి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు డాక్టర్ జి. శిరీష, డాక్టర్ ఎస్. వజిహాబాను, ప్రొఫెసర్ సుష్మ, డాక్టర్ భార్గవి, డాక్టర్ నిహారిక, డాక్టర్ శాంతిశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## 2030నాటికి అందరికీ నీరు పారిశుద్ధ్యం ప్రభుత్వ లక్ష్యం

**మే నెలాఖరులోగా రాష్ట్రంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల**

**చెత్త శుభ్రం: చిత్తూరులో పురపాలక మంత్రి నారాయణ**

తిరుపతి/చిత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి: 2030 సంవత్సరానికి రాష్ట్రంలో అందరికీ నీరు,పారిశుధ్యం సౌలభ్యం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారని రాష్ట్ర పురపాలక శాఖమంత్రి డాక్టర్ పి.నారాయణ తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన నీటిని అందజేస్తామని, ఇందుకు సుమారు 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని మంత్రి పేర్కొన్నారు .సోమవారం ఉదయం చిత్తూరు నగరపాలసంస్థ పరిధిలో రోడ్లను, డంపింగ్ యార్డ్ ను ఆయన ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, డాక్టర్ మురళీమోహన్, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, చుడ చైర్మన్ కటారి హేమలత, సి డి ఎం ఏ మేనేజర్ సంపత్ కుమార్, నగరపాలక సిఇ ప్రభాకర్ రావు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహప్రసాద్‌తో కలసి పరిశీలించారు. అనంతరం చిత్తూరు నగర పాలక పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. చిత్తూరు పట్టణానికి త్రాగునీటి కొరకు అడవిపల్లె రిజర్వాయర్ 60 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. నగరపాలక అభివృద్ధి కొరకు పక్క ప్రణాళికలతో ముందుకెళ్లాలని లక్ష్యాలను సాధించాలని తెలిపారు, రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. చిత్తూరులో అమృతం పథకం కింద 29.7 కోట్లతో టెండర్లు పిలిచామని, చిత్తూరు మున్సిపాలిటీలో 82 కోట్లతో పక్కా డ్రైన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు రాబోతున్నాయన్నారు. 39.21 కోట్లతో వేస్ట్ వాటర్ మేనేజ్ మెంట్ పనులకు మంజూరు చేశామన్నారు. చిత్తూరు డంపింగ్ యార్డులో ఇప్పటికే రెండులక్షలా 40 వేల టన్నుల చెత్త తొలగించడం జరిగిందని తెలిపారు. మరో 60 వేల టన్నుల చెత్త తొలగించాల్సి ఉందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కొన్ని నిర్మాణ సంబంధిత సమస్యల పరిష్కారంపై కూడా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అడవి పల్లె రిజర్వాయర్ ప్రాజెక్టు దాదాపు 60 శాతం పూర్తయ్యిందని, అమృత్ పథకం నిధుల ద్వారా మిగిలిన పనులను వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

# ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా స్విమ్మర్లు భళా!

**• ఉభయ తెలుగు రాష్ట్రాలస్థాయి ఈతల పోటీల్లో 101 స్వర్ణం, 56 రజితం, 52 కాంశ్య పతకాలు కైవసం**

జగ్గయ్యపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ఈతల పోటీల్లో ఆల్‌రౌండ్ ప్రతిభ ప్రదర్శించిన ఎన్‌టిఆర్ జిల్లా స్విమ్మర్లు మొత్తం 137 పతకాలు కొల్లగొట్టి ట్రోఫీ కైవశం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్- తెలంగాణా స్టేట్స్ డిఎస్‌ఏ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2026 ట్రోఫీని విజేతలకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఏపి కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ పి తేజస్వి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర బహూకరించారు. జగ్గయ్యపేట చరిత్రలో మొట్ట మొదటిసారిగా స్థానిక స్విమ్మింగ్‌పూల్‌లో ఈపోటీలను జగ్గయ్యపేట మున్సిపాల్టీ, డ్రీమర్స్ సిమ్మర్స్ అసోసియేషన్ (డిఎస్‌ఏ) అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపట్టారు. ఆదివారం రాత్రి పొద్దుపోయే వరకు జరిగిన ఈపోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాలలోని 19 జిల్లాల నుండి 220 మంది స్విమ్మర్లు పాల్గొన్నారు. జగ్గయ్యపేట, విజయవాడ నుండి 31 మంది మహిళలు, 40 మంది పురుషులు మొత్తం 66 మంది పాల్గొని 101 స్వర్ణం, 56 రజితం, 52 కాంశ్య పతకాలు సాధించారు. వీరిలో కేవలం జగ్గయ్యపేట స్విమ్మర్లు 26మంది మహిళలు, 13 మంది పురుషులు మొత్తం 39 మంది పాల్గొని 78 స్వర్ణం, 34 రజితం, 25 కాంశ్య పతకాలు వెరసి మొత్తం 137 పతకాలతో అగ్రశ్రేణిలో నిలిచారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏపి కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ పొదపాటి తేజస్వి, విశిష్ట అతిథిగా స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), అతిథులుగా యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ, యువనేత శ్రీరాం ధనుంజయ, కౌన్సిలర్-బిసి మహిళానేత కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ కొలగాని రాము పాల్గొన్నారు. ఉదయం పోటీల ప్రారంభోత్సవ వేడుకలో ప్రభుత్వ విప్-నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కెడిసిసి బ్యాంక్ చైర్మన్, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, విజయవాడ డిఎస్‌పి-కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మోటపోతుల కిషోర్‌బాబు పాల్గొని పచ్చజెండా ఊపి పోటీల ఈవెంట్స్‌ను ప్రారంభించారు

ఫ్రీస్టైల్, బ్రెస్ట్ స్ట్రోక్, బ్యాక్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, ఐఎమ్ ఈవెంట్స్‌ను 20 నుండి 90 ఏండ్ల వయసు వారికి ఐదేండ్ల వయో పరిధి తేడాతో చీకటిపడే వరకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో 87 ఏండ్ల వృద్ధురాలితోపాటు 52శాతం మహిళలు పాల్గొనటం ఎక్కువ స్వర్ణపతకాలు మహిళలే సాధించటం విశేషం. బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథి ఏపి కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ పి తేజస్వి మాట్లాడుతూ ఈత ఒక ప్రాణ రక్షక విద్య అని, ప్రతి ఒక్కరూ విధిగా ఈత శిక్షణ పొందాలని, తన సంతానానికి తప్పకుండా ఈత నేర్పిస్తానని అన్నారు. భారతదేశం ఒలంపిక్స్‌లో ఈతలో స్వర్ణం సాధించాలని అందుకు జగ్గయ్యపేట నుండి యువత ముందుకరావాలని ఆమె ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ సహకారంతో ఇక్కడ స్విమ్మింగ్‌పూల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగలిగామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ఆయనతో కలిసి తన ప్రయాణం కొనసాగుతుందన్నారు. డ్రీమర్స్ సిమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి మాట్లాడుతూ తమకు మున్సిపల్ సహాయ సహకారాలు అందించినందుకు నాయకులతోపాటు కమిషనర్ కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పోటీల నిర్వహణలో సహకరించిన అందరికి, పిడిలు, పిఇటీలు, పోలీస్, హెల్త్, విద్యా శాఖల సిబ్బంది అందించిన సహకారం మరువలేమ న్నారు. కమిషనర్ కృష్ణారావు, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజు, ఈవెంట్ కన్వీనర్ అన్నంనీడి కళ్యాన్, అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, కోశాధికారి పి రమాదేవి, స్విమ్మర్స్ కో-కన్వీనర్, యలదండి శ్రీనివాసరావు, యువకోచ్ పి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేట స్విమ్మర్లకు ఆంధ్రప్రదేశ్-తెలంగాణా స్టేట్స్ డిఎస్‌ఏ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్-2026 ట్రోఫీ బహూకరిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఏపి కల్చర్ కమిషన్ చైర్‌పర్సన్ పి తేజస్వి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## డాన్ బాస్కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ట్రైనింగ్ పొందిన
# మహిళలకు సర్టిఫికెట్లు అందజేత



విశాఖపట్నం, ప్రభాతవార్త

డాన్ బాస్కో స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి చేసిన 60 మంది మహిళలకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్ల ద్వారా ఉపాధితో పాటు తన కుటుంబ పోషణకు ఎంతో సహకారం అందుతుందని తెలియజేశారు. ప్రతి కుటుంబం అభివృద్ధిలో 8వ పేజీలో

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 44 వినతులు



విశాఖపట్నం, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 44 వినతులు అందాయి. విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారులు వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాకు సంబంధించి లో-వోల్టేజ్, విద్యుత్ లైన్ల మార్పు, విద్యుత్ బిల్లులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, రూఫ్ టాప్ సోలార్ కు సంబంధించిన సమస్యలు, విద్యుత్ కనెక్షన్ల మంజూరు తదితర సమస్యలపై ఫిర్యాదులు నమోదు అయ్యాయి. అధికారులు ఈ వినతులను పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సంబంధిత విభాగాలకు ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912 కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912 కు చాట్ చేయడం ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చని సంస్థ సూచించింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, ఎస్.హరిబాబు, సీజీఎం లు వి.విజయలలిత, ఎల్. దైవప్రసాద్, జీఎం ఎం.ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే యువతకు సత్ప్రవర్తన: స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## బలిఘట్టంలో రూ.9.30 లక్షలతో వాలీబాల్ క్రీడా ప్రాంగణం ప్రారంభం -ఆగస్టు 15 నాటికి మరిన్ని క్రీడా మైదానాల ఏర్పాటు

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ మున్సిపల్ వాలీబాల్ క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ నిధులు రూ.4,80,000, అనకాపల్లి జిల్లా ప్రాధికారి సంస్థ నిధులు రూ.4,50,000.. వెరసి మొత్తం రూ.9,30,000ల వ్యయంతో ఈ క్రీడా ప్రాంగణాన్ని క్రీడాకారులకు అనుగుణంగా తీర్చిదిద్దారు. ప్రారంభోత్సవం సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా మైదానంలోకి దిగి మొదటి బంతిని ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను చదువుకునే రోజుల్లో వాలీబాల్ క్రీడాకారుడినని తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. క్రీడలను విస్తృతంగా ప్రోత్సహించడం ద్వారా యువతను చెడు అలవాట్లకు, చెడు సావాసాలకు దూరంగా ఉంచవచ్చని ఆయన ఉద్ఘాటించారు. నర్సీపట్నాన్ని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే బొడ్డేపల్లి, శారద నగర్, శివపురం ప్రాంతాలలో వాలీబాల్, షటిల్, క్రికెట్ క్రీడా ప్రాంగణాలను ఆగస్టు 15వ తేదీ నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేలా సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు త్వరలోనే నర్సీపట్నంలో రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలను సైతం నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ 8వ పేజీలో



# ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఏయూ అధికారులు



8లో

# యారాడ జెట్టి నిర్మాణానికి కదలిక

## రెండు దశాబ్దాల తర్వాత ఐదు శాఖల సంయుక్త పరిశీలన -మత్స్యకారుల రక్షణే మా బాధ్యత : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



8లో

# ఘనంగా ప్రారంభమైన ఏయూ శతాబ్ది ఉత్సవాలు

## ఏయుకి రావడమే పెద్ద అవార్డు -తన తండ్రి చదువుకున్న విశ్వవిద్యాలయం : సినీ నటుడు రాజీవ్ కనకాల



8లో

# మౌనిక హత్యపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి

## పిజిఆర్ఎస్‌లో జిల్లా కలెక్టర్‌కు మహిళా సంఘాలు వినతి

విశాఖపట్నం, ప్రభాతవార్త

గాజువాకలో ఇటీవల నేవీ ఉద్యోగి రవీంద్ర చేతిలో దారుణ హత్యకు గురైన పోలిపల్లి మౌనిక సంఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని బాధితులు,మహిళా, దళిత, ప్రజా సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ఎం. అభిసిక్త్ కిషోర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆయనను కలిసి ఘటనను ఆయన దృష్టికి తెచ్చారు. నిందితుడు చెప్పిన విషయాలని పోలీసులు నిజాలుగా ప్రచారం చేస్తున్నారని లోతైన విచారణ జరగటం లేదని ఆయనకు తెలిపారు. మౌనిక తన మరణానికి తానే కారణమనే రీతిలో ప్రచారం చేయడం తగదన్నారు. డబ్బు కోసం రవీంద్రను ఒత్తిడి చేసిందని అందుకే అతను హతమార్చాడని ,అతనికి నేరచరిత్ర లేదంటూ దర్యాప్తు అధికారి ఏసిపి తానే న్యాయమూర్తులా తీర్పులవ్వటం దారుణమన్నారు. ఈ హత్య వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని ఇతర కారణాలు, ఇతర వ్యక్తులు ఈ కేసులో ఉన్నాయేమో దర్యాప్తులో తేలాలన్నారు. పోస్టుమార్టం చేసేటప్పుడు కనీసం శవ పంచనామా కూడా చేయలేదని తెలిపారు. ఇంటి నుండి బయటకు వెళ్లిన మౌనిక మరుచటి రోజు దారుణ హత్యకు గురైన నేపథ్యంలో ఆమె తల్లిదండ్రులను, బంధువులు, స్నేహితులను నుండి కనీసం వాస్తవాలను రాబట్టే ప్రయత్నం చేయలేదన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బాధితులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మృతురాలి 8వ పేజీలో



# సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని విశేష పూజలు

## ప్రపంచ స్థాయి పుణ్యక్షేత్రంగా నర్సీపట్నం పెద్ద చెరువు -దేవుడి పనులను అడ్డుకోవడం దుర్మార్గం: జడ్పీటీసీ సుకల రమణమ్మ

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నంలో తలపెట్టిన సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఆటంకాలు తొలగాలని ఆకాంక్షిస్తూ చెట్టుపల్లిలోని శ్రీ ఐశ్వర్యాంబికా సమేత అనంతేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. జడ్పీటీసీ సుకల రమణమ్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. గౌరవ స్పీకర్ నర్సీపట్నం పెద్ద చెరువులో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 108 అడుగుల శివ పార్వతుల సృష్టి క్షేత్రం నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగాలని ఈ సందర్భంగా స్వామివారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సుకల రమణమ్మ మాట్లాడుతూ.. నర్సీపట్నం పెద్ద చెరువును ఒక పర్యాటక కేంద్రంగా, మహా పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు స్పీకర్ ఎంతో పకడ్బందీగా ఈ పనులను చేపట్టారని కొనియాడారు. బలిఘట్టానికి ఉన్న పేరు ప్రఖ్యాతల తరహాలోనే నర్సీపట్నం పెద్ద చెరువు కూడా ప్రపంచంలోనే అరుదైన పుణ్యక్షేత్రంగా నిలవబోతోందని ఆమె పేర్కొన్నారు. అయితే, ఈ బృహత్తర కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆమె మండిపడ్డారు. దేవుడి కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం నాశనానికి నాంది అని అన్నారు. చేతనైతే మంచి పనులకు 8వ పేజీలో

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని
# శివాలయంలో విశేష పూజలు



12లో

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఆటంకాలు కల్పించడం సరికాదు : పైల గోవిందు



8లో

# సృష్టి క్షేత్ర నిర్మాణానికి తొలగనున్న విఘ్నాలు



## పైడిపాల వామలింగేశ్వర స్వామి సన్నిధిలో ఘనంగా విశేష పూజలు



8లో

## సమస్యలు ఉత్పన్నం కాకుండా..
# విజయవంతంగా చందనోత్సవం

## కీలక శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్ కిశోర్ సమీక్ష



8లో

## ములగాడలో ఉచిత వైద్య శిబిరం



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త

బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములగాడ మండలంలో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండల అధ్యక్షుడు లక్కరాజు రామకృష్ణ ఆధ్వర్యంలో 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీలోని ఉమారామలింగేశ్వర ఆలయం వద్ద శిబిరం ఏర్పాటు చేశారు. గుండె, స్త్రీల వ్యాధులు, జనరల్ వైద్య నిపుణులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలతో పాటు ఈసీజీ, ఎకో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఆహార ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో రోగులు వైద్యులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలి

### -23 మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

బాధ్యతగా పని చేస్తూ.. మంచి ఉద్యోగిగా గుర్తింపు తెచ్చుకోవాలని కారుణ్య కోటా కింద నియమితులైన అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అన్నారు. పనితీరులో నిబద్ధత కనబరచాల న్నారు. జాబ్ చార్ట్ పై అవగాహన పెంచుకోవాలని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో పని చేస్తూ చనిపోయిన సిబ్బంది తాలూక కుటుంబ సభ్యులు (భార్య/వారి పిల్లలకు) 23 మందికి కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం వీసీ హాలులో నియామక పత్రాలు అందజేశారు. వారిలో డిగ్రీ పాస్ అయిన ఎనిమిది మందికి సచివాలయంలో, ఏడుగురికి కలెక్టరేట్ లో, ఒక్కరికి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో, మిగిలిన ఏడుగురికి వివిధ ప్రభుత్వ శాఖలలో కారుణ్య నియామకాల ద్వారా అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ఆర్.ఎం. బి. అప్పలనాయుడు, కలెక్టరేట్ ఇన్చార్జి ఏవో ఆనంద్ కుమార్, ఆర్టీసీ పీవో తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, కలెక్టరేట్ ఎ.సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ



విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:

వైఎస్సార్సీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భారత్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ పుట్టిన రోజు వేడుకలు 38వ వార్డులో సోమవారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 38వ వార్డు అధ్యక్షులు గురజాపు రవి, వార్డు యువజన అధ్యక్షులు బుడ్డి నూకరాజు, మాజీ వార్డు అధ్యక్షులు సంకబత్తుల సన్యాసిరావు, వివిధ వార్డులకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## డ్యామ్ వద్ద భద్రతా చర్యలు కట్టుదిట్టం

### - నీటిలోకి దిగొద్దంటూ పెందుర్తి పోలీసుల హెచ్చరిక

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేఘాద్రిగెడ్డ డ్యామ్ వద్ద సందర్శకుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. డ్యామ్ పరిసరాల్లో ఎవరూ నీటిలోకి దిగకుండా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్లను డ్యామ్ వద్ద నియమించి, సందర్శకులకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారు. నీటిలో ఈతకు దిగరాదని, ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా డ్యామ్ పరిసర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, 'నీటిలో ఈత నిషేధం', 'ప్రాణాపాయం ఉంది' వంటి సూచనలు ప్రదర్శించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇలాంటి చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

## అనకాపల్లి జిల్లా పోలీసు క్రీడోత్సవాలు ముగింపు

### - విజేతలకు ఐజీ గోపినాథ్ జట్టి అభినందనలు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)




అనకాపల్లి జిల్లా పోలీసులఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ – 2025 సోమవారం ఘనంగా ముగిసింది. జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్లో జరిగిన ముగింపు కార్యక్రమానికి గోపీనాథ్ జెట్టి ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించారు. పోటీల్లో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు ఓవరాల్ ఛాంపియన్గా నిలిచింది. కసింకోట పోలీస్ స్టేషన్కు చెందిన పి.సి. శ్రీనివాసరావు ఓవరాల్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పోలీసు విధుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం అత్యంత అవసరమని పేర్కొన్నారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయని, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడతాయని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందిలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఈ క్రీడోత్సవాలు వేదికగా నిలిచాయని చెప్పారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు.

## ఐటీ సెజ్ ప్రాంతంలో యువకుడి అనుమానాస్పద మృతి



(విశాఖ క్రైమ్ – ప్రభాత వార్త)

నగరంలోని మధురవాడ ఐటీ సెజ్ ప్రాంతంలో ఓ యువకుడు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు గుర్తించిన మృతదేహంపై సమాచారం అందడంతో పీ.ఎం.పాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తిని మణికంఠ (34)గా పోలీసులు గుర్తించారు. ఘటన స్థలంలో ఆధారాలు సేకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## విశాఖలో ట్రాఫిక్ తనిఖీలు ముమ్మరం

### - బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్‌పై ఉక్కుపాదం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



నగరంలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పెరుగుతున్న వాహనాల రద్దీ, ప్రమాదాల నివారణ దృష్ట్యా ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 2,423 ఈ-చలానాలు విధించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణించిన 1,141 మందిపై కేసులు నమోదు చేయగా, పిలియన్ రైడర్ హెల్మెట్ లేకపోవడంతో 266 కేసులు నమోదు చేశారు. త్రిబుల్ రైడింగ్ చేసిన 75 మంది, ఓవర్ స్పీడ్‌లో వెళ్లిన 267 మంది, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపిన 21 మంది పై చర్యలు తీసుకున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని 7 మంది, మైనర్ డ్రైవింగ్ చేసిన ఒకరిపై కేసు నమోదు చేశారు. రాంగ్ పార్కింగ్‌పై 190 కేసులు నమోదు చేయడంతో పాటు 94 వాహనాలను టోయింగ్ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 52 మందిపై కేసులు నమోదు చేసి, మొత్తం 47 వాహనాలను సీజ్ చేశారు. ఇతర మోటారు వాహన చట్ట ఉల్లంఘనలపై 455 కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఆర్టీఓ అధికారులతో కలిసి 40 ఏపీఎస్ఆర్టీసీ బస్సులను తనిఖీ చేశారు. నగరంలో బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్, మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగంపై కూడా కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించవద్దని పోలీసులు సూచించారు.

## డాన్ బాస్కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ట్రైనింగ్ పొందిన..

7వ పేజీ తరువాయి ..

మహిళలు కీలక పాత్ర పోషిస్తారని, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దటంలో మహిళలు అత్యంత కీలక పాత్ర వహిస్తారని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కుటుంబంలో ఎన్ని సమస్యలు ఉన్నా పిల్లల విద్యాభ్యాసానికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మహిళలకు వివరించారు. అదేవిధంగా ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి తనవంతుగా త్వరలో విడతల వారీగా ఉచిత కుట్టు మిషన్లు అందజేయడానికి సహకారం అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాదిక్, స్థానిక జనసేన వార్డు అధ్యక్షులు రవి, కూటమి శ్రేణులు పెద్దలు చిన్నా, తాతాజీ, జోగిరాజు, నర్సింగ్, మనీ, పవన్, హరి, శ్రీనివాస్, సత్యవతి, సురేష్, కేఎఫ్ రాజు, రత్నం, పెద్దయ్య, తాతారావుతో పాటు ప్రభావతి డైరెక్టర్ దాసుగారు పాల్గొన్నారు.

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని..

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నం పెద్ద చెరువు వద్ద 'సృష్టి క్షేత్రం' పేరిట ప్రతిష్ఠాత్మకంగా నిర్మించతలపెట్టిన 108 అడుగుల శివపార్వతుల విగ్రహాల నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని కోరుతూ స్థానిక బీసీ కాలనీలోని శివాలయంలో విశేష పూజలు నిర్వహించారు. శాసనసభ స్పీకర్ గౌరవనీయులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఽసంకల్పంతో ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమానికి ఎలాంటి విఘ్నాలు కలగకూడదని ఆకాంక్షిస్తూ.. టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ.. నర్సీపట్నంలో నిర్మిస్తున్న సృష్టి క్షేత్రానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, వైఎస్సార్సీపీ నాయకులు దుష్ట శక్తుల్లా మారి అడ్డుతగులు తున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహాల ఏర్పాటుతో ఈ ప్రాంతం కేవలం మహోన్నత ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, పర్యాటక కేంద్రంగా (టూరిజం హబ్) కూడా విశేషంగా అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతటి పవిత్రమైన కార్యక్రమానికి ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తున్న అడ్డంకులు సత్వరమే తొలగిపోవాలన్న సదుద్దేశంతోనే ఈరోజు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ భక్తిపూర్వక కార్యక్రమంలో ఒకటో వార్డు, రెండో వార్డు యువతతో పాటు రవణపల్లి నీటి సంఘం ప్రెసిడెంట్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మౌనిక హత్యపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి

7వ పేజీ తరువాయి ..

తల్లిదండ్రులు, మృతురాలి తండ్రి వేణుగోపాల్, పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం. లక్ష్మి, ఐద్వా నాయకులు సత్యవతి, మణి ,న్యాయవాదులు గిరిధర్, సయ్యద్, మహేష్, వెంకటలక్ష్మి, బాలనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని విశేష పూజలు

7వ పేజీ తరువాయి ..

సహకరించాలని అన్నారు. దేవుడి కార్యక్రమాలకు ఎవరూ ఆటంకం కలిగించవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. మరో ఏడాది కాలంలోనే సృష్టి క్షేత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా జరుపుకోబోతున్నామని, అప్పటివరకు ఎటువంటి విఘ్నాలు కలగకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మండలం టీడీపీ అధ్యక్షుడు అప్పలనాయుడు, చెట్టుపల్లి టీడీపీ కార్యకర్తలు, యువ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని 'హర హర మహాదేవ శంభో శంకర' నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

## క్రీడలతోనే యువతకు సత్ప్రవర్తన

7వ పేజీ తరువాయి ..

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ జంప సురేంద్ర, పట్టణ ఎస్సై ఉమా మహేశ్వరరావు, పలువురు సంబంధిత అధికారులు, పట్టణ నాయకులు, క్రీడాభిమానులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి క్షేత్ర నిర్మాణానికి తొలగనున్న విఘ్నాలు

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నం పెద్ద చెరువులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 108 అడుగుల శివపార్వతుల 'సృష్టి క్షేత్రం' పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదని ఆకాంక్షిస్తూ మాకవరపాలెం మండలం పైడిపాలలో విశేష పూజలు జరిగాయి. స్థానిక శ్రీ శ్రీ శ్రీ స్వయంభు శ్రీ పార్వతి వామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌరవ శాసనసభ స్పీకర్ చొరవతో చేపట్టిన ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్విఘ్నంగా పూర్తి కావాలని ప్రార్థిస్తూ.. టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ ఆర్.వై. పాత్రుడు, సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు, గంగవరం సర్పంచ్ రమణ భీమబోయినపాలెం సర్పంచ్ నందకిషోర్ తదితరులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, మహారుద్రాభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నర్సీపట్నం పెద్ద చెరువును కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా, ప్రపంచ స్థాయి మహా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు స్పీకర్ గారు ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నారని ప్రశంసించారు. చారిత్రక బలిఘట్టం క్షేత్రం తరహాలోనే భవిష్యత్తులో నర్సీపట్నం పెద్ద చెరువు కూడా అరుదైన ఆధ్యాత్మిక శోభతో విలసిల్లబోతోందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇంతటి పవిత్రమైన దైవకార్యానికి ఆటంకం కలిగించే ప్రయత్నాలను వారు తీవ్రంగా ఖండించారు. సృష్టి క్షేత్రం నిర్మాణాన్ని అడ్డుకోవాలని కొన్ని దుష్టశక్తులు కుట్రలు పన్నుతున్నాయని, దేవుని పనులకు విఘ్నాలు సృష్టించడం వారి పతనానికే దారితీస్తుందని హెచ్చరించారు. సాధ్యమైతే ఇటువంటి మంచి పనులకు సహకరించాలి తప్ప, కావాలని అడ్డంకులు సృష్టించవద్దని హితవు పలికారు. 'హర హర మహాదేవ శంభో శంకర' నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కె.చిరంజీవి ఎస్.వి.రమణ, ఎస్.శ్రీను, ఎస్.గౌరి శంకర్, శ్రీను, శ్రీను, గోవిందా లాలం రాము, మళ్ల జయబాబు, కోసూరి శ్రీను, గోవిందా, పి.రాధాకృష్ణ, బోలెం సన్నిబాబు, బాబులు, ట్రాక్టర్ శ్రీను భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఏయూ శతాబ్ది ఉత్సవాలు

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఏయులో విద్యను అభ్యసించడం అంటేనే గర్వకారణం అని, తనకు అవకాశం లేకపోయినా, తన తండ్రి ఇక్కడే విద్యను అభ్యసించారని, వందేళ్ల వేడుకలో పాల్గొనడం తనకు లభించిన మంచి అవకాశంగా భావిస్తున్నానని ప్రముఖ నటుడు రాజీవ్ కనకాల అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న మెగా కల్చరల్ ఫెస్ట్‌లో ఆయన తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల ప్రస్థానం కలిగిన ఏయూకు రావడం, ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకు లభించిన అతిపెద్ద పురస్కారంగా తాను భావిస్తున్నానన్నారు. వేదికపై ప్రదర్శించిన నృత్యాలను తాను వీక్షించానని, ప్రతీ నృత్యం ఎంతో గ్రేస్, ఈజ్‌తో నృత్యం చేయడం జరుగుతుందన్నారు. విశ్వవిద్యాలయం కళలకు, సంస్కృతికి ఇస్తున్న ప్రాధాన్యం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. కళలు, సాహిత్యానికి విశాఖ నగరం పుట్టినిల్లన్నారు. ఇక్కడకు వచ్చిన వేలాదిమంది విద్యార్థుల ఆనందంలో తానుకూడా భాగం కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల నిబద్ధత సమిష్టి కృషికి నిదర్శనంగా వేదికపై ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు నిలుస్తున్నాయన్నారు. ఇది విశ్వవిద్యాలయం చరిత్రలో ఒక అపూర్వ ఘట్టంగా నిలుస్తుందన్నారు. ఇక్కడ వేదికపై ప్రదర్శిస్తున్న నృత్యాలు ఉత్సవ సందడిని తీసుకువచ్చాయన్నారు. యువతలో ఉత్సాహం ఇక్కడ కనిపిస్తోందన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య సాంబిరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాలాది రవి, ఆచార్య జి.గిరిజా శంకర్, ఆచార్య సీతామాణిక్యం, ఆచార్య ఎం.శశి, ఆచార్య పద్మశ్రీ, ఆచార్య ఎం.వి.ఆర్ రాజు, నిర్వాహకులు ఆచార్య ఎన్.ఎం యుగంధర్, ఆచార్య సి.హెచ్ ఆశా ఇమ్మానికల్ రాజు, ఏయూ ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏయూ విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థులు వేదికపై ప్రదర్శించిన శాస్త్రీయ, వెస్ట్రన్ నృత్యాలు, యోగా విభాగం విద్యార్థుల యోగ విన్యాసాలు, జానపద కళా రూపాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## ఉప ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఏయూ అధికారులు

విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ తరపున, విశ్వవిద్యాలయ అధికారుల బృందం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి ఏప్రిల్ 8న జరగనున్న "ఏయూ మెగా కల్చరల్ ఫెస్ట్ 2026 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా కోరుతూ వ్యక్తిగతంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సమావేశంలో భాగంగా, ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న యువజన కార్యక్రమాల (యూత్ ఈవెంట్స్) పోస్టర్ ఆవిష్కరణ గురించి కూడా బృందం ఉప ముఖ్యమంత్రికి వివరించింది. విశ్వవిద్యాలయ ఘనమైన వారసత్వంలో ఈ వేడుక ఒక ముఖ్యమైన మైలురాయి అని, సాంస్కృతిక, విద్యాపరమైన కార్యక్రమాల ద్వారా యువతను క్రియాశీలంగా భాగస్వామ్యం చేయడమే దీని లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఏయూ రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్, ఫెస్ట్ చైర్మన్ ఆచార్య ఎన్. విజయ మోహన్, దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య పల్లవి ఏయూ క్యాంపస్లో జరగనున్న ఈ శతాబ్ది యువజన వేడుకల్లో పాల్గొనవలసిందిగా ఉప ముఖ్యమంత్రిని వారు సాదరంగా ఆహ్వానించారు. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం భారీ స్థాయిలో యువజన కార్యక్రమాలను నిర్వహించడాన్ని ఉప ముఖ్యమంత్రి అభినందించారు. వారి ఆహ్వానానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఏ పి సి ఒ ఎస్ టీ పర్యావరణ, అటవీ, సైన్స్ ,టెక్నాలజీ విభాగం, మెంబర్ సెక్రటరీ, సీఈఓ డాక్టర్ కె. శరత్ కుమార్ పాల్గొన్నారు.

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఆటంకాలు కల్పించడం సరికాదు : పైల గోవిందు

నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నంలోని పెద్ద చెరువులో తలపెట్టిన సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులు తొలగి పోవాలని కోరుతూ స్థానిక కాశీ విశ్వేశ్వర శివాలయంలో పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిం చారు. నాయకులు పైల గోవిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ దైవ కార్యక్రమాల్లో టీడీపీ కార్యకర్తలు, యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైల గోవిందు మాట్లాడుతూ.. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన సొంత నిధులతో నర్సీపట్నంలో 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహాన్ని (సృష్టి క్షేత్రం) ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుంటే, కొందరు దుష్టశక్తులు కోర్టులను ఆశ్రయించి ఆటంకాలు కలిగించడం దారుణమన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద విగ్రహంగా రూపుదిద్దుకుంటున్న ఈ క్షేత్రం పూర్తయితే.. నర్సీపట్నంలో పర్యాటక రంగం విశేషంగా అభివృద్ధి చెంది, ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయనే సదుద్దేశంతోనే ఈ ప్రాజెక్టును చేపట్టారని స్పష్టం చేశారు. ఇది ఏమాత్రం రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కార్యక్రమం కాదన్నారు. మంచి ఉద్దేశంతో చేస్తున్న దేవుడి కార్యక్రమాలకు తప్పుడు పద్ధతుల్లో ఆటంకం కలిగించే వారిని ఆ భగవంతుడు కూడా క్షమించడని హెచ్చరించారు. రాజకీయాలను దైవకార్యాలకు ముడిపెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. సృష్టి క్షేత్రం నిర్మాణాన్ని అడ్డుకునేందుకు దుష్టశక్తులు ఎన్ని ఆటంకాలు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదని, భక్తులు, ప్రజలందరి అండదండలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడికి పూర్తిగా బాసటగా నిలుస్తామని ఉద్ఘాటించారు. మనో సంకల్పంతో చేపట్టిన ఈ మహాకా ర్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేసి తీరుతామని, ఇందుకోసం ప్రాణత్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని పైల గోవిందు స్పష్టం చేశారు.

## యారాడ జెట్టి నిర్మాణానికి కదలిక

గాజువాక,ఏప్రిల్ 6 ప్రభాతవార్త

యారాడ తీరంలో మత్స్యకారుల దశాబ్దాల కల అయిన ఫిషింగ్ జెట్టి నిర్మాణానికి మళ్లీ మోక్షం లభించనుంది. సుమారు 20 ఏళ్ల విరామం తర్వాత ఐదు ప్రభుత్వ శాఖలు సమన్వయంతో చేపట్టిన సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలన ఈ ప్రాజెక్టుపై ఆశలు చిగురింపజేసింది. సోమవారం గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం యారాడ తీర ప్రాంతాన్ని సందర్శించింది.

### వేటగాళ్లకు భద్రత..

జీవనోపాధికి భరోసా గంగవరం, దిబ్బపాలెం ప్రాంతాలకు చెందిన మత్స్యకారులు సముద్ర వేట కోసం పడుతున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే, ఇక్కడ జెట్టితో పాటు బ్రేక్‌వాటర్ల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యలను, బోట్ల సంఖ్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. "సముద్రంలో వేటకు వెళ్లే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను తగ్గించడమే మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు.

### అధికారుల సమిష్టి తనిఖీ

ఈ కీలక పరిశీలనలో ఆంధ్రప్రదేశ్ సముద్ర మండలి, విశాఖ పోర్ట్ అథారిటీ, గంగవరం పోర్టు ప్రతినిధులు, మత్స్యశాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ బృందం జెట్టి నిర్మాణానికి అనువైన స్థలాన్ని, సాంకేతిక సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించింది.

### సత్వర చర్యలకు ఆదేశం.....

ప్రాజెక్టులో ఇకపై ఎలాంటి జాప్యం జరగకూడదని పల్లా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని, కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## సమస్యలు ఉత్పన్నం కాకుండా..

విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి చందనోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో కీలక శాఖల అధికారులతో సమావేశమైన ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. చందనోత్సవ క్రతువును శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. గతంలో జరిగిన పొరపాట్లు మరలా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందజేసిన ఎస్.వో.పి. (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)కు లోబడి అధికారులంతా ఏర్పాట్లు చేయాలని, నిర్ణయాలు తీసుకోవాలని, అంకితభావంతో పని చేయాలని పేర్కొన్నారు. సమీక్షలో భాగంగా ముందుగా గత సమావేశాల్లో చర్చించిన అంశాలు, చందనోత్సవ వేడుకలో నిర్వహించే సంప్రదాయ ఘట్టాలపై దేవస్థానం ఈవో జె. వెంకటరావు, ఆలయ పండితులు కలెక్టర్ కు వివరించారు. అన్ని అంశాలను కూలంకషంగా విన్న కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఉత్సవ నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఆయా శాఖలకు అప్పగించిన బాధ్యతలను అత్యంత బాధ్యతతో నిర్వర్తించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లను పోలీస్ శాఖ పర్యవేక్షించాలని, బస్సు సర్వీసుల విషయంలో ఏపీఎస్ ఆర్టీసీ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎస్.వో.పి. మేరకు టిక్కెట్లను ముద్రించాలని, రూ.1500, 1000 టిక్కెట్లపై పికప్, డ్రాపింగ్ పాయింట్ వివరాలను తెలిపాలని సూచించారు. పరిమిత సంఖ్యలో వెహికల్ పాసులు జారీ చేయాలన్నారు. తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపుల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అగ్నిమాపక శకటాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మద్యం దుకాణాలను తాత్కాలింగా మూసివేసే విషయంలో గత నియమాలను పాటించాలని చెప్పారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల కల్పనలో ఆయా శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రక్రియలను ఏప్రిల్ 17 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. దాతలు పెట్టే ఫుడ్ కౌంటర్లను ఫుడ్ సేఫ్టీ అధికారుల సాయంతో తనిఖీ చేయాలని, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలని సూచించారు. సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, జీవీఎంసీ సీఎం నరేశ్, ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడు, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, డీఎంహెచ్వో పి.జగదీశ్వరరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బైక్ రేసర్ల ఆటకట్టించిన పోలీసులు

### - మోడిఫైడ్ సైలెన్సర్లతో హల్‌చల్.. 8 బైకులు సీజ్

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

నగరంలోని త్రీటౌన్ పరిధిలో మోడిఫైడ్ సైలెన్సర్లతో బైక్ రేసింగ్‌లకు పాల్పడుతున్న యువకులపై పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. వారాంతాల్లో రేసింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్న సమాచారంతో విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. త్రీ టౌన్ ట్రాఫిక్ సీఐ అమ్మి నాయుడు నేతృత్వంలో నిర్వహించిన తనిఖీల్లో 8 బైకులను సీజ్ చేశారు. మోడిఫైడ్ సైలెన్సర్లు, రేసింగ్‌కు ఉపయోగిస్తున్న వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు ధనుంజయ్, అప్పారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు. నగరంలో బైక్ రేసింగ్, రాష్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

## ఎమ్మార్‌పేట పోలీసుల సేవలకు ప్రశంసలు

### సీఐ దివాకర్ యాదవ్ సత్వర స్పందనతో బాధితులకు ఊరట

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మార్‌పేట పోలీసుల సేవలు ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, ఇరుపక్షాలను పిలిపించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా బాధితులకు ఊరట కలిగిస్తున్నారు. ఇంటి అద్దె విషయంలో రూ.5 లక్షలు చెల్లించినప్పటికీ ఇల్లు ఇవ్వకపోవడంతో పాటు నగదు తిరిగి ఇవ్వడం లేదని మౌనిక అనే యువతి ఫిర్యాదు చేసింది. ఈ విషయాన్ని నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సూచనల మేరకు మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్ వెంటనే స్పందించారు. ఇరుపక్షాలను స్టేషన్‌కు పిలిపించి మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సీఐ దివాకర్ యాదవ్ చొరవతో సంబంధిత వ్యక్తుల ద్వారా బాధితురాలు మౌనికకు రూ.5 లక్షలు అందజేయించారు. ఫిర్యాదుపై వేగంగా స్పందించి పరిష్కారానికి మార్గం చూపిన ఎమ్మార్పేట సీఐ దివాకర్ యాదవ్ కు మౌనిక కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు కూడా ఎమ్మార్‌పేట పోలీసుల సేవలను అభినందిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, చట్టపరమైన పరిష్కారాలను చూపుతున్న ఎమ్మార్‌పేట పోలీసుల విధానాన్ని పలువురు అభినందిస్తున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, BOGADI CHAITANYA S/O BOGADI SRINIVASRAO, previously called BHOGADI CHAITANYA R/O 6-88/1, SONTYAM, VISAKHAPATNAM, now changed my name from BHOGADI CHAITANYA to BOGADI CHAITANYA. Henceforth I will be called as BOGADI CHAITANYA for all purposes.

(Ro.No.654)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# జీవీఎంసీ నార్త్ జోన్ పీజీఆర్ఎస్‌కు 11 ఫిర్యాదులు



మాధవధార, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మాధవధార ఉడా కాలనిలో గల జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 11 వినతులు వచ్చాయి. ఈ వినతులను నార్త్ జోన్ జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు.వీటిలో యూసిడి - 5, టౌన్ ప్లానింగ్-3, ఇంజినీరింగ్ -1, రెవెన్యూ -2 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పబ్లిక్ వర్క్ ఈ ఈ పద్మావతి,ఏసీపీ తిరుపతి రావు, ఏపిడి పుణ్యవతి, ఆర్ఓ బాబూరావు, ఆఫీసు సూపరిండెంట్ శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ అధికారులు ఉన్నారు.

# కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అర్చకులు శివాజీ శర్మ మృతి

మాధవధార, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద దేవాదాయ - ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అర్చకులు శివాజీ శర్మ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. ఈ ఆలయంలో చాలా ఏళ్లుగా ఆయన ఆలయ ప్రధాన అర్చకులుగా ఉన్నారు. ఆలయానికి వచ్చే భక్తులం దరికీ కూడా ఆయన సుపరిచితుడు శివాజీ శర్మ మృతి పట్ల ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. అలంకరణ, ఆచార వ్యవహారాల్లో అపార మైన అనుభవంతో సేవలు అందించారని, భక్తులకు తగిన ఆధ్యాత్మిక మార్గ దర్శకత్వం అందించిన ఆయన సేవలు అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పలువురు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఆయన అకాల మరణం పట్ల భక్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# కృష్ణాపురం ఎస్‌సి కాలనీలో తాగునీటి ఇబ్బందుల పడుతున్న ప్రజలు

పద్మనాభం, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



మండలంలో కృష్ణాపురం ఎస్ సి కాలనీలో ఉన్న రక్షిత మంచినీటి పథకం పనిచేయక ప్రజలు తాగునీటికి చాలా ఇబ్బందులు పడు తున్నారు. గత రెండు వారాల నుండి పథకంకి సంబందించి మోటారు మరమ్మత్తులకి గురికావడంతో కుళాయిలు పనిచేయలేదు. దీంతో కాలనీ ప్రజలు తాగునీటికి,వాడకం నీటికి అష్ట కష్టాలు పడుతున్నారు. ఈ విషయం గ్రామ సచివా లయ అధికారులకి చెప్పినా ఖాతరు చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మత్తులకు పంచాయతీలో నిధులు లేవని సచివాలయ అధికారులు చెప్పడంతో గ్రామ నాయకులు మరమ్మత్తులకు గురైన మోటారు. బయటకు తీసారు. అసలే వేసవి కాలం కావడంతో మంచినీటికి ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి తాగునీటిని కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారతదేశం అభివృద్ధికి కారణం ప్రధాని నరేంద్ర మోడీ

పద్మనాభం, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



గత పది సంవత్సరాల నుండి భారతదేశం అన్ని విధాల అభివృద్ధిలో పదంలో దూసుకుపోవడానికి కారణం దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అని రాష్ట్ర మాజీ బిజెపి అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. సోమవారం పద్మనాభం మండలం పాత కొవ్వాడ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షరాలు తమటపు నాగమణి ఆధ్వర్యం లో విజయవంతంగా నిర్వహించిన బిజెపి 47 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఎగుర వేసారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారంలో గుడ్డు,పాలు, పి ఎం కిసాన్ పథకంలో బభాగంగా రైతులకు ఏడాదికి ఆరువేల రూపాయలు,ఉపాధి కూలీలకు 120 పని దినాలతో పాటు 320 రూపాలు కూలి పెంచారని ఆయన ప్రజలు క్షున్నంగా వివరించారు.అలాగే ఆయుష్మానుభవ పథకంలో భాగంగా 105 రాకాల మందులు, 14 రకాల పరీక్షలు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని తెలియక ప్రజలు ప్రైవేటు ఆసుపత్రికి వెలుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పరుశు రామరాజు, నాయకులు కేశవకాంత్, నాగేంద్ర, కైలాసరెడ్డి, కృష్ణారావు, సోమేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

# ఆంధ్ర ఓపెన్ ప్రారంభ గల్ఫ్ ఎడిషన్ 7న ప్రారంభం



ఆరిలోవ, మార్చి 6, ప్రభాతవార్త

ప్రొఫెషనల్ గోల్ఫ్ అధికారిక అనుమతి ధారైన డిపి వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా ఆంధ్ర ఓపెన్ ప్రారంభ ఎడిషన్ను ఈనెల 7వ తేదీ నుండి ప్రారంభిస్తు న్నట్లు ప్రకటించింది. ఈ విషయమై ముడసర్లోవ వద్దవున్న గోల్ఫ్ క్లబ్లో సోమవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిర్వాహకులు వివరాలు వెల్లడించారు. ఈవెంట్ కు బహుమతి నగదు కోటి రూపాయలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ టోర్నమెంటుకు వేదికగా ఈస్ట్ పాయింట్ గల్ఫ్ మరియు ఈవెంట్ భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ గోల్ఫ్ అసోసియేషన్ నిలుస్తున్నాయి. ఈ పోటీల్లో భారతీయ ప్రొఫెషనల్ డిపి వరల్డ్ పిజిటిఐ ఆర్డర్ ఆఫ్ మెరిట్ లీడర్ సప్తక్ తల్వార్, వీర్ ఆహ్లావత్, ఓం ప్రకాష్ చౌహాన్, మను గందాస్, అంగద్ చీమ, హనీ బైసూయ, అజితేష్ సందు పాల్గొంటున్నారన్నారు. ఈ టోర్నమెంట్లో ప్రముఖ విదేశీ ఆటగాడు శ్రీలంకకు చెందిన ఎస్ గంగరాజు కూడా పాల్గొంటున్నారు. 9 దేశాల నుండి 18 మంది విజేతగాళ్లు ఈ పోటీలో పాల్గొనడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు ఇలా ఏడో తేదీ నుండి 10వ తేదీ వరకు కొనసాగుతాయని గర్ఫ్ అధ్యక్షుడు ఎంఎస్ఎన్ రాజు తెలిపారు. గోల్ఫ్ క్లబ్ కార్యదర్శి పి ఆర్ కె రావు, పి జి ఐ డైరెక్టర్ ఛాంపియన్ షీప్స్ ప్రభాస్ ఠాకూర్, సప్త తద్వార్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా ప్రగతికి పేదల ఆశీస్సులే శ్రీరామరక్ష

## -గాజువాకలో పార్టీ ఆవిర్భావ వేడుకలు



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త

దేశంలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతోం దని ఆ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. శనివారం పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాత గాజువాక కూడలిలో పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సీనియర్ కార్యకర్త బాటా శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరించగా.. అనంతరం పేద మహిళలకు కేఎన్ఆర్ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పేదల కళ్లలో ఆనందాన్ని నింపుతున్నాయన్నారు. వార్డుల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్టిక్కర్ల ద్వారా కేంద్ర పథకాల వివరాలను ప్రజలు నేరుగా తెలుసుకోవచ్చని వివరించారు. 2029 నాటికి పార్టీ మరింత బలోపేతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సోంబాబు, ఎల్లాజీ రావు, రంగనాయకులు, కృష్ణంరాజు, అనిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని నాతవరం శివాలయం వద్ద అభిషేకాలు, ప్రత్యేక పూజలు

నాతవరం, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



నర్సీపట్నం పెద్ద చెరువు వద్ద స్పీకర్ అయ్యన్న పాత్రుడు 'సృష్టి క్షేత్రం' పేరిట ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన 108 అడుగుల శివ పార్వతుల విగ్రహాల నిర్మా ణానికి అడ్డం కులు తొలగాలని కోరుతూ నాతవరం తాండవ ఇరిగేషన్ కార్యాల యం నుండి తాండవ కాలువ వద్ద ఉన్న శివాలయం వరకు పాదయాత్రగా వెళ్లి శివాలయంలో కొబ్బరికాయలు కొట్టి శివుడి విగ్రహానికి పాలాభిషేకం చేసిన నాతవరం మండల నాయకులు, నియోజకవర్గం నాయకులు. ఈ సందర్భంగా తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గణేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు అని, నర్సీపట్నం సుందరీకరణ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు అని, ఇది మంచి పని కాదు అని, హుస్సేన్ సాగర్‌లో కూడా బుద్ధుడి విగ్రహం ఉంది అని, విగ్రహాలు ఆవిష్కరణ జరిగిన తర్వాత నర్సీపట్నం టూరిజం డెవలప్మెంట్‌కి కూడా దోహదపడుతుంది అని, ఆ విషయం ఇతను మర్చిపోయినట్టున్నాడు అని, ఆనాడు సరుగుడు వెళ్తూ గుమ్మడిగొండ బ్రిడ్జి దగ్గర ఆగి అక్కడ నల్లకొండమ్మ గుడి నేనున్నానని ఏట్లో కట్టించాడు అని, ఇప్పటికీ సగం సగం పూర్తయిన గుడి అక్కడ అలాగే ఉంది అని, నువ్వు అధికారంలో ఉన్నప్పుడు ఏమేమి చేసావో ఒకసారి గుర్తు చేసుకుంటే మంచిదని మాజీ ఎమ్మెల్యేని ఉద్దేశించి అన్నారు.

# అమ్మవారి సన్నిధిలో అనౌన్సర్‌గా మోడేకుర్తి సేవలు



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త

అనకాపల్లి శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో కొత్త అమావాస్య ఉత్సవాల సందర్భంగా గాజువాకకు చెందిన సామాజిక కార్యకర్త, రచయిత మోడేకుర్తి వీరవేంకట సత్య నారాయణ అందించిన సేవలు భక్తులకు బాసటగా నిలి చాయి. ఆదివారం ఆలయ ప్రాంగణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి మైక్ ద్వారా ఆయన స్వచ్ఛందంగా అనౌన్సర్ గా సేవలందించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులకు అవసరమైన సూచనలు ఇవ్వడంతో పాటు, తప్పిపోయిన వారి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేశారు. అలాగే అమ్మవారి మహత్యాన్ని వివరిస్తూ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపారు. ఆయన సేవలను గుర్తించిన పట్టణ సీఐ ప్రేమ కుమార్, ఆలయ ఈవో శ్రీధర్, డిప్యూటీ కమిషనర్ సుజాత తదితరులు సత్యనారాయణను అభినందించారు. ఇప్పటికే సింహాచలం, అన్నవరం, అరసవిల్లి వంటి పుణ్యక్షేత్రాల్లోనూ ఆయన ఇటువంటి సేవలు అంది స్తున్నారు. ఇటీవల విశాఖ నగర పోలీస్ కమిషనర్ నుంచి ఆయన ప్రశంసా పత్రాన్ని కూడా అందుకున్నారు.

# 61వ వార్డులో మిన్నంటిన అమరావతి సంబరాలు

గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త



అమరావతి రాజధానిగా ఖరారైన నేపథ్యంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు నియోజక వర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా 61వ వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని మహిళలందరూ తరలివచ్చి అమరావతి రాజధానిగా కొనసాగడంపై సంతోషం వ్యక్తం చేశారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సర్వసిద్ధి శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తుకు అమరావతి రాజధానిగా ఉండటమే సరైన నిర్ణయమని, దీనిపై మహిళా లోకం ఎంతో హర్షంగా ఉందన్నారు. ఎమ్మెల్యే గణబాబు నేతృత్వంలో అభివృద్ధి పనుల్లోనూ, ఇటువంటి ప్రజా హిత కార్యక్రమాల్లోనూ మహిళలు ఎప్పుడూ ముందుంటారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ వేడుకలు



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం ఉక్కునగరం లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1951లో భారతీయ జనసంఘ్‌గా ప్రారంభమై, నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందని కొనియాడారు. అంత్యోదయ సుపరిపాలనే ధ్యేయంగా భాజపా పని చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, పోతురాజు, సతీష్ కుమార్, కొండబాబు, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్ట భద్రత..గాజువాకలో తెలుగు మహిళల కోలాహలం

గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో గాజువాక నియోజక వర్గ తెలుగు మహిళా విభాగం ఆధ్వ ర్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్ ప్రారంభించారు. అమరావతికి సంఘీభావంగా మహిళలు కార్యాలయ ప్రాంగణంలో రంగురంగుల ముగ్గులు వేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా వైకాపా నాయకులు జ్ఞానోదయం తెచ్చుకుని అమరావతిని గౌరవించాలని హితవు పలికారు. గత ప్రభుత్వ మూడు రాజధానుల నిర్ణయాన్ని ప్రజలు తిరస్కరించారని, అందుకే ఆ పార్టీని 11 స్థానాలకే పరిమితం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని, సమ్మిడి ఉమా, మాకా శాలిని, కనితి సన్యాసమ్మ, గంధం యజ్ఞప్రియ, చందు, కర్రి దసేంద్ర, రట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో ఘనంగా ఏసుక్రీస్తు పునరుత్థాన పండగ కార్యక్రమం



పద్మనాభం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏసుక్రీస్తు పునరుత్థాన పండగ కార్యక్రమంను పాస్టర్లు, సంఘ విశ్వాసులు, సేవకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ సువార్తకులు సి.హెచ్. దానియేలు ముఖ్య అతిథిగా పాల్గని మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రపంచంలో మహోన్నతమైన వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఏసుక్రీస్తు మరణం గెలిచి ప్రపంచ శాంతి కోసం సమాధి నుండి లేచివచ్చారని అన్నారు. క్రిస్మస్ పండగ కంటే ఈ పునరుత్థాన పండగ అత్యంత విలువైనదని అన్నారు. అబ్రహం, జాన విక్టర్, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకై బీసీ ధర్మదీక్ష ప్రారంభం



గాజువాక,ఏప్రిల్ 6,ప్రభాతవార్త

బీసీవై పార్టీ పిలుపు మేరకు బీసీ డిమాండ్ల సాధనకై ఉద్యమం మరింత ముమ్మరమైంది. ఫిబ్రవరి 22న జరిగిన 'బీసీ సింహ గర్జన' సభలో ప్రకటించిన ఐదు డిమాండ్ల అమలుకు పార్టీ నేతలు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్చి 23న జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన అనంతరం, మార్చి 28, 29, 30 తేదీలలో 'ఇంటింటికి బీసీ చైతన్యం' కార్యక్రమం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఏప్రిల్ 3న విలేకరుల సమావేశం నిర్వహించి డిమాండ్లను వెల్లడించారు. జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 6 నుంచి 9 వరకు 'బీసీ ధర్మదీక్ష' పేరుతో రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా సోమవారం గాజువాకలో దీక్షలు ప్రారంభమయ్యాయి. బీసీ రక్షణ చట్టం తీసుకురావాలి, బీసీ కులగణన నిర్వహించాలి, బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలి, అమరావతిలో బీసీ సంక్షేమ భవనాలకు 1000 ఎకరాల భూమి ఇవ్వాలి, బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి అనేవి ప్రధాన డిమాండ్స్ గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా. నమ్మి అప్పలరాజు, అనుపమ యాదవ్, అల్లు రమణారావు, పల్ల వెంకట అప్పారావు, సిఎం బాబు, సేరా భీమానాయుడు, పిఎం నాయుడు పాల్గొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్‌లో పీజీఆర్ఎస్‌కు 92 ఫిర్యాదులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీసు కమిషనరేట్‌లో ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు సోమవారం 92 ఫిర్యా దులు అందాయి. నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి ప్రత్యక్షంగా హాజరై ఫిర్యాదులను స్వీక రించారు. నగరంలోని సబ్‌డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిర్యాదుదారులు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కమిషనర్, వారితో నేరుగా మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారు లతో వీడియో కాన్ఫరెన్స్‌లో చర్చించి, చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అందిన ఫిర్యాదుల్లో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్యాభర్తల మధ్య గొడవలు, మోసాలు, సివిల్ వివాదాలకు సంబంధించిన అంశాలు అధికంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# కోర్టు ఆవరణలో ఎన్నికల సందడి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఈ నెల 10వ తేదీన జరిగే న్యాయవాదుల సంఘం ఎన్నికలకు సంబంధించి ప్రచారం ఉపందుకుంది అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శి కోశాధికారి సంయుక్త కార్యదర్శి పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ప్రచారాన్ని మమ్మల్ని చేశారు. గెలిపించాలని ప్రతి న్యాయవాది వ్యక్తిగతంగా ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రధాన పదవులకు పోటీ చేస్తున్న సీనియర్ న్యాయవాదులు తమ మేనిఫెస్టోను ప్రకటిస్తూ ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మీడియాతో మాట్లాడుతూ ఆధునిక సాంకేతికంలో అడుగెడుతున్న నేపథ్యంలో న్యాయవాదులు సాంకేతికతను అందుపుచ్చుకునే విధంగా తమ వంతు చేయూతనిస్తామని శిక్షణ, చట్టాల పట్ల అవగాహన జూనియర్ న్యాయవాదులకు కోర్టు నియమావళి వంటి అంశాలకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేశామని ప్రకటించారు. ప్రధానంగా అధ్యక్ష పదవికి నమ్మి సన్యాసిరావు, సిస్ట శ్రీనివాసమూర్తి (సిస్ట వాసు), ఎమ్మెస్ మాధవులు పోటీలో ఉన్నారు. ఈనెల 10వ తేదీన ఎన్నికలు జరుగుతాయి అదే రోజు రాత్రి 11 గంటలకు ప్రాంతంలో తుది ఫలితాలను ప్రకటిస్తామని ఎన్నికల అధికారి ఏ ప్రభాకర్ రెడ్డి సోమవారం తెలియజేశారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు సీనియర్ న్యాయవాదులు పాక సత్యనారాయణ, గంటా కుమార స్వామి లకు అభినందనలు తెలిపారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బార్ అసోసియేషన్ ఆవరణలో ఓటు వెయబోయే అభ్యర్థులు ఐడెంటిటీ కార్డు తీసుకుంటావాలని ఎన్నికల అధికారి తేవాలన్నారు.

# సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఆటంకాలు కల్పించడం సరికాదు..



నర్సీపట్నం, ప్రభాతవార్త

నర్సీపట్నంలోని పెద్ద చెరువులో స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు తలపెట్టిన సృష్టి క్షేత్రం నిర్మాణానికి ఎదురవుతున్న అడ్డంకులు తొలగిపోవాలని కోరుతూ గొలుగొండ మండలం దారమట్టం శివాలయం, చీడిగుమ్మల కాళీమాత ఆలయం, ఎఎల్ పురం శివాలయం, కొంగసింగి శివాలయంలో పంచామృత అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నర్సీపట్నం పెద్ద చెరువును ఒక పర్యాటక కేంద్రంగా, మహా పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు స్పీకర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పనులను చేపట్టారని కొనియాడారు. బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామి వారికి ఉన్న పేరు ప్రఖ్యాతల తరహాలోనే నర్సీపట్నం పెద్ద చెరువు కూడా ప్రపంచంలోనే అరుదైన పుణ్యక్షేత్రంగా నిలవబోతోందని 108 అడుగుల అభిముఖ శివపార్వతులు విగ్రహం అని పేర్కొన్నారు. అయితే, ఈ బృహత్తర కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొన్ని దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయని వారు మండిపడ్డారు. దారమట్టం శివాలయంలో పాతమల్లంపేట సర్పంచ్ ఆదిలక్ష్మి, యువ నాయకులు గెద్దం ఆనంద్, సీనియర్ నాయకులు గెద్దం వీర్రాజు, విప్పలపాలెం నీటి సంఘం చైర్మన్ గొర్లి సత్యనారాయణ, పాత మల్లంపేట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చీడిగుమ్మల కాళీమాత ఆలయంలో ప్రతిష్టించిన శివలింగం వద్ద చీడిగుమ్మల గ్రామ పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి గోవింద, చీడిగుమ్మల కోపరేటివ్ చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణ, అధిక సంఖ్యలో మహిళలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొనారు. ఎఎల్ పురం శివాలయంలో గొలుగొండ మండల పార్టీ అధ్యక్షుడు చిటికెల తారక వేణు గోపాల్, ఎఎల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొడ్డు జమీలు, చోద్యం మాజీ కోపరేటివ్ డైరెక్టర్ లగుడు సన్నిబాబు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# చివర కమతం వరకూ సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఆనందపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



చివర కమతం వరకూ సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని టీడీపీ భీమిలి ఇంచార్జ్ చిక్కాల విజయబాబు చెప్పారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మండలంలోని సొంట్యాశీ గ్రామంలోని మిందిచెరువు వద్ద సోమవారం నీటిభద్రత- సాగునీటి సంఘాల బాధ్యత, నీటి, భూగర్భ జలాల పునఃనిర్మాణం - 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల, నీటి సంఘం అధ్యక్షులు, అధికారులు, పాల్గొన్నారు. చిక్కాల విజయబాబు మాట్లాడుతూ గతంలో టీటీపి హయమంలో నీరు - చెట్టు కార్యక్రమం ద్వారా చెరువులను పునరుద్దరించారని చెప్పారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం కనీసం పూడికలు కుడా తీయలేదని, చెరువులను పట్టించు కోలేదని చెప్పారు. ప్రభుత్వం నిర్భహిస్తున్న వంద రోజులు కారర్యక్రం ద్వారా చెరువులలో పూర్తి స్థాయి పనులు చేపడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, నీటి సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, నాయకులు గంద్రెడ్డి సోంబాబు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, బొడ్డపు పోలి నాయుడు, లోకిరెడ్డి అచ్చిబాబు, ఆర్‌బి నాయుడు, మహంతి శివాజీ, కోరుకొండ మూర్తి, గొంతిన ముసలినాయుడు, ఆరిపాక రాంబాబు, కోరుకొండ రమణ, గొంతిన కనకరాజు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందచేత



ఆనందపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు జనసేన నాయకులు సోమవారం పార్టీ తరపున బీమా చెక్కును అందజేశారు. ఆనందపురం మండలం పొడుగుపాలెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త బంటుపల్లి లక్ష్మణరావు ఇటీవల ప్రమాదంలో మరణించారు. ఈ మేరకు మంజూరైన జనసేన పార్టీ ప్రమాద బీమా రూ. 5 లక్షల రూపాయల చెక్కును మృతుడు భార్య వరలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం బూత్ ఇన్చార్జి శాఖరి శ్రీనుబాబు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు, విశాఖజిల్లా రూరల్ కార్యదర్శి మజ్జి శ్రీనివాసరావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, విశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కుప్పా రామలక్ష్మి, క్రియాశీలక వాలంటీర్ నాగేశ్వరరావు ఆనందపురం మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు , పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఉపాధ్యక్షులు గోవింద్ బాలు, శివకృష్ణ, భీమిలి మండల అధ్యక్షులు నక్క శ్రీధర్ 1వ వార్డు అధ్యక్షులు పరిమిన భువనేశ్వరి , నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 9న ఏయూలో హిందీ మహోత్సవ్ నిర్వహణ

ఆంధ్రవిశ్వవిద్యాలయం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఏప్రిల్ 9న హిందీ విభాగం ఆధ్వ ర్యంలో హిందీ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్యక జి.పి రాజశేఖర్ సోమ వారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఏయూ హిందీ విభాగంతో పాటు అనుబంధ కళాశాలకు చెందిన హిందీ విభాగాలు సైతం ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతాయి. హిందీ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులను భాగస్వాములను చేస్తూ వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహిస్తారు. అనంతరం విజేతలకు బహుమతులను ప్రధానం చేస్తారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి ఆచార్య ఎన్.సత్యనారాయణ, విభాగ బిఓఎస్ చైర్మన్ ఆచార్య జర్ర అప్పారావు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలను సాంకేతికతతో అనుసంధానించాలి

## -విద్యార్థులకు సమర్ధ సేవలను అందించాలి



విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

గ్రంధాలయాలను సాంకేతికతతో అనుసంధానించాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. సోమవారం ఉదయం శ్రీరామినేని కోదండ రామయ్య సమావేశ మందిరంలో లైబ్రరీ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కోహా సాంకేతికతపై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు సమర్ధ సేవలు అందించే విధంగా గ్రంధాలయాలు పనిచేయాలన్నారు. దశాబ్దాల జ్ఞానాన్ని, పుస్తకాలను భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. సాంకేతికత మేళవింపు గ్రంధాలయాల వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పుగా చెప్పవచ్చునన్నారు. ఏయూలో ఉన్న తాళపత్రాలను డిజిటలైజేషన్ చేస్తున్నామన్నారు. గ్రంధాలయ విభాగాధిపతి ఆచార్య వి.ధనరాజు మాట్లాడుతూ ఐదురోజుల వర్క్‌షాప్ నిర్వహణ, వివిధ మాడ్యూల్స్‌ను వివరించారు. గ్రంధాలయాధికారి ఆచార్య సి.హెచ్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏయూ డాక్టర్ వి.ఎస్ కృష్ణ గ్రంధాలయం ప్రత్యేకతలను వివరించారు. గ్రంధాలయ నిర్వాహకులకు ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. వర్క్‌షాప్ డైరెక్టర్ ఆచార్య సి.శశికళ మాట్లాడుతూ కోహా సాఫ్ట్‌వేర్ ప్రత్యేకతలు వివరించారు.

# గొట్టిపల్లి కేంద్రంగా సత్యసాయి భజన మండలి సమితి ఏర్పాటు

ఆనందపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



విశాఖపట్నం శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో చుట్టుపక్కల ఐదు భజన మండలిలు, తొమ్మిది భజన కేంద్రాలకు కేంద్రంగా గొట్టిపల్లి భజన మండలిని సమితిగా ప్రకటిస్తూ శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి ఆర్ఎస్ నాయుడు ప్రకటించారు. శ్రీ సత్య సాయి ఇంటిగ్రేట్ సేవా మందిరంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇందుకు సంబంధించిన కమిటీని ప్రకటించారు. గొట్టిపల్లి శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్‌గా కోరాడ తమ్ము నాయుడు, కో-ఆర్డినేటర్ గా డబ్బీరు విజయ్ కుమార్, సేవాదళ్ కో-ఆర్డినేటర్‌గా బుత్తల సత్యం, మహిళా కో-ఆర్డినేటర్ గా సిహెచ్ సునీత, యూత్ కో-ఆర్డినేటర్ గా రెడ్డి ధనలక్ష్మి, ఆధ్యాత్మిక కో-ఆర్డినేటర్‌గా వత్సవాయి కృష్ణమూర్తి రాజు, బాల వికాస్ కో-ఆర్డినేటర్ గా డివి సంతోష్ కిరణ్, యూత్ కో-ఆర్డినేటర్‌గా డి.కార్తీక్ ను నియమించారు. అలాగే గొట్టిపల్లి భజన మండలి కన్వీనర్ గా డిపి రాజు తో పాటు ఇతర కమిటీ నియమించారు.




# అచ్చుతాపురంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

## పార్టీ బలోపేతానికి నాయకుల పిలుపు



అచ్చుతాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. సోమవారం మండల పార్టీ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమం పార్టీ శక్తి, క్రమశిక్షణను ప్రతిబింబించేలా జరిగింది. ఈ వేడుకలకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజాన సన్యాసినాయుడు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశనం చేశారు. ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధికి దారితీస్తున్నాయని, వాటిని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీకి మరింత బలాన్ని చేకూర్చాలని పిలుపునిచ్చారు. “సేవే లక్ష్యం- అభివృద్ధే మంత్రం” అనే సిద్ధాంతంతో ప్రతి బీజేపీ కార్యకర్త ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి ఊతమిస్తూ, కేజీబీవీ మాజీ చైర్మన్ పంచదారల గజ్జాలు భారతీయ జనతా పార్టీలో చేరడం విశేషంగా నిలిచింది. రాజాన సన్యాసినాయుడు చేతుల మీదుగా కండువా ధరింపజేసి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికతో మండలంలో బీజేపీ మరింత బలపడుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు సహా జేవిఎస్ రాజు, అగ్గాల హనుమంతరావు, పల్లి రాజాబాబు, కర్రి వెంకటస్వామి నాయుడు, ఎండబల్లి రాజు, బందారు నాయుడు, భీమిని జోగినాయుడు, తురాయి శ్రీరాములు, సిరా చిరంజీవి, పెంటకోట జయ అప్పారావు, మల్ల రామ జోగినాయుడు, చిన్ని రమణ, మెరుగు కాసు బాబు, ఎల్లపు రాజేశ్వరరావు, దొడ్డి అప్పారావు, వంకా కృష్ణారావు, రాజాన చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం పోరాటం

## ధరల పెరుగుదలపై ఆందోళన, 7న కలెక్టరేట్ వద్ద ధర్నా

అచ్చుతాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. రాము, మండల కన్వీనర్ కే. సోమనాయుడు నాయకత్వంలో నిర్వహించిన సమావేశాల్లో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ఇటీవల సిమెంట్ బస్తాకు రూ.50, ఇనుము టన్నుకు రూ.10,000 వరకు ధరలు పెరగడం వల్ల నిర్మాణ రంగం తీవ్రంగా దెబ్బతిందని తెలిపారు. పనులు తగ్గిపోవడంతో భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన 1996 చట్టం ప్రకారం, నిర్మాణదారుల నుంచి 1% సెస్స్ వసూలు చేసి, కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. ఈ చట్టం ద్వారా ప్రమాద బీమా (రూ.5 లక్షలు), ప్రసూతి సాయం, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, పనిముట్లు, గృహ నిర్మాణ రుణాలు వంటి 32 రకాల ప్రయోజనాలు అందించడమే ప్రధాన ఉద్దేశమని వివరించారు. అయితే ప్రస్తుతం ఈ సంక్షేమ చట్టం అమలు లోపం, కొన్ని పథకాల రద్దు కారణంగా కార్మికులు నష్టపోతున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీల ఎంపీలు కూడా పార్లమెంటులో మద్దతు ఇవ్వడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ చట్టాల పునరుద్ధరణ కోసం ఈ నెల 7న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాలో అన్ని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులు రాజన అప్పలనాయుడు, రమేష్, అప్పలరాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబికని దర్శించుకున్న నిత్య విద్యానంద భారతి స్వామి



అనకాపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం రాష్ట్ర పండుగ గుర్తింపు పొందిన అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో కొత్త అమావాస్య రాష్ట్ర జాతర మహోత్సవలో భాగంగా సోమవారం ఆదిపరాశక్తి క్షేత్ర గుంటూరు నిత్య విద్యానంద భారతి స్వామిఅమ్మవారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారిని అమ్మవారి చిత్రపటం, ప్రసాదం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్, బిఎస్ ఎం కె జోగు నాయుడు ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్ పొలిమేర స్వాతి ఆనంద్ కుమార్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా జనసేన ప్రమాద బీమా పథకం

## కార్యకర్త కుటుంబానికి ప్రమాద బీమా చెక్ అందజేసిన కొణతాల

అనకాపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త



జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని లక్ష్యంతో జనసేన ప్రమాద బీమా పథకాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టారని మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం, కసింకోట మండలం, ఉగ్నినపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త కలగా దుర్గ నాయుడు కుటుంబానికి జనసేన పార్టీ ప్రమాద బీమా 5,00,000 రూపాయల చెక్కును సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొణతాల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన మొదటి రోజు నుంచి కష్టకాలంలో కార్యకర్తకు అండగా నిలబడాలని ఉద్దేశంతో జనసేన పార్టీ ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. చెక్ అందుకున్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతా భావంతో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులు లేని లోటు, కుటుంబ సభ్యుడిగా కుటుంబాలకు అండగా కొణిదల పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల వేదికలో 65 ఫిర్యాదుల స్వీకరణ

అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు మొత్తం 65 ఫిర్యాదులను స్వీకరించారు. భూ తగాదాలు 28, కుటుంబ కలహాలు 5, మోసపూరిత వ్యవహారాలు 2, ఇతర విభాగాలకు చెందినవి 30 మొత్తం 65 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించి 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న అదనపు ఎస్పీ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అన్నారు ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పై బి.శ్రీనివాసరావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాడ వాడలా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



వాడవాడలా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఎస్ రాయవరం, ధర్మవరం అగ్రహారం, పెద్ద గుమ్ము లూరు సోమదేవపల్లి, తిమ్మా పురం పలు గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు పాకలపాటి రవి రాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో ఆయా గ్రామ శాఖలు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బాధనపల్లి జోగినాయుడు జిల్లా యువమోర్చ అధ్యక్షులు శ్రీరంగం రామన్న దొర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సేనాపతి సూర్యారావు, రాయి కృష్ణ, పిన్నమరాజు సురేంద్ర వర్మ, ఉద్దడం నూకరత్నం కోరుప్రోలు రమణ,నాగం వాసు, ఆయా గ్రామ శాఖలు తదితరులు పాల్గొన్నారు.

# ఈఎండిపి డిస్టిక్ లెవెల్ ఎక్స్పో విద్యార్థులతో సమాజాభివృద్ధి సాధ్యం



కసింకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా, కశింకోట జెడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు సమాజ సమస్యలపై వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో విద్యార్థులు తమ ఆలోచనలను సృజనాత్మకంగా చూపిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ప్రథమ బహుమతి జెడ్ పీ హెచ్ ఎస్ హరిపాలెం సాధించగా, ద్వితీయ బహుమతి జెడ్ పీహెచ్ఎస్ గుడివాడకు లభించింది. వివిధ పాఠశాలల నుండి పాల్గొన్న విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, నీటి సంరక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు, ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. తక్కువ ఖర్చుతో సమాజ సమస్యలకు పరిష్కారాలను చూపించే విధంగా ప్రాజెక్టులు రూపొందించడం విశేషంగా నిలిచింది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు మార్గదర్శనం చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కార నైపుణ్యాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి డి.కాళిదాసు, జిల్లా మేనేజర్ నారాయణ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వి జి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్‌కి నిధులు కేటాయించండి..

అగనంపూడి, ప్రభాతవార్త



జీవీఎంసీ 85 వార్డు పెద మడక కమ్యూనిటీ హాల్ కు నిధులు కేటాయించాలని మాజీ కార్పొరేటర్ దుల్ల ల రామనాయుడు ఆధ్వర్యంలో పెద్దమడక గ్రామస్తులు జోనల్ కమిషనర్ త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. అగనంపూడిలో ఉన్న కళ్యాణ మండపాన్ని జోనల్ ఆఫీస్ చేయడం వల్ల మధ్య తరగతి వారు పెళ్లిళ్లు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని, కావున పెదమడక కమ్యూనిటీ హాల్ అభివృద్ధిపరిస్తే పెళ్లిలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ వెంటనే పనులు ప్రారంభిస్తామని వారికి తెలిపారు. గ్రామ పెద్దలు విందుల సత్యనారాయణ, కొల్లిపాక అప్పారావు, కర్నశీ సన్నీ, దానబాల సన్యాసిరావు, పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శిలకు ట్రాక్టర్ తొట్టిలను అందజేసిన అధికారులు



పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాంపురం, వెంకటనగరం, పెంటకోట, పెదరాంబద్రపురం, పాల్మన్ పేట, అరట్లకోట, మంగవరం, పిఎల్ పురం గ్రామ పంచాయతీలకు సోమవారం మండల పరిషత్ అధికారులు ట్రాక్టర్ తొట్టిలు పంపిణీ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రెసిడెంట్ చించలపు ప్రదీప్ (పద్దు), టౌన్ ప్రెసిడెంట్ యాళ్ళ వరహాలబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ, పాయకరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు (బాబులు), తాజా మాజీ సర్పంచ్లు వంకా వెంకటరమణ, గారా కృష్ణ ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు, గూటూరు రామ గోవిందు, చొక్కా వేణు గోపాల కృష్ణ, పిర్ల కళ్యాణి, ఎంపిడిఒ పి విజయలక్ష్మీ, డిప్యూటీ ఎంపిడిఒ వైవి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు

ఎస్.రాయవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త




మండలంలో పిఆర్‌టియు ఎస్ రాయవరం వారి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ పోస్టర్‌ను సోమవారం విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని సద్వినిగించుకోవాలన్నారు. అనంతరం పిఆర్‌టియు మండల అధ్యక్షులు బాల ప్రభు కుమార్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వారి ఉన్నత విద్యాభ్యాసం నిమిత్తం ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ అడ్డు రోడ్డు శ్రీ ఆదర్శ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కాలేజ్ నందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి, మంచి భవిష్యత్తును పొందేందుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పిఆర్‌టియు సహాయంగా నిలబడుతుందని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి రమేష్ ,జగన్, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు విస్తృతం చేయాలి

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ వైడి రామారావు



అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

రక్తదానం, విపత్తుల బాధితుల సేవలు, సామా జిక సేవలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అనకాపల్లి జిల్లాలో నూతనంగా ఏర్పాటు అయిన కార్యవర్గం మరింత విస్తృతం చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ శాఖ చైర్మన్ వై డి రామారావు కోరారు. అనకాపల్లి విజయ రెసిడెన్సి హోటల్లో సోమవారం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవల అవశ్యకత ఎక్కువగా ఉంటుందన్నారు. జిల్లా కేంద్రం అనకాపల్లిలో శాశ్వత భవన్ నిర్మాణం చేపట్టాలన్నారు. అంత వరకూ ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనకాపల్లిలో రక్త నిధి కేంద్రం, ప్రథమ చికిత్స శిక్షణ కేంద్రంలతో పాటు క్యాన్సర్, తలసీమియా, మూత్రపిండాలు తదితర దీర్ఘకాలిక వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు, సామాజిక రంగంలో అవసరమైన వారికి సామాజిక సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా అనకాపల్లి జిల్లా శాఖ పనిచేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులుగా ఉన్న జిల్లా కలెక్టర్ ను సంప్రదిస్తే అన్ని విధాలా సహకరిస్తారన్నారు. రాష్ట్ర శాఖతో పాటు సమీపంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న కాకినాడ శాఖ కూడా సహకరిస్తుందన్నారు. నీతి, నిజాయితీలు, నిబద్ధతతో జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో అత్యుత్తమ సేవలు అందించే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి అన్ని విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, సామాజిక సేవకులు అందరూ సహకరిస్తారన్నారు. జిల్లా చైర్మన్ డాక్టర్ జి శేషు కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ పప్పల సురేష్, కోశాధికారి పెనుమత్స కృష్ణంరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు కేవీ గౌరీపతి, కేవీపీఎస్ ప్రకాష్ రావు, బొగ్గారపు సర్వారావు, కే వీరభద్రరావు, కేవీఎల్ఎన్ కుమార్, సానా త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ వై డి రామారావును జిల్లా కార్యవర్గం సత్కరించింది.

# తిమ్మాపురం గ్రామంలో స్మశాన వాటిక రక్షణ గోడ నిర్మాణం

ఎస్ రాయవరం ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలో తిమ్మాపురం గ్రామంలో స్మశాన వాటిక రక్షణ గోడ నిర్మాణమునకు మండల పరిషత్ నిధుల నుండి 5 లక్షలు రూపాయలతో నిర్మాణం చేశామని తాజా మాజీ సర్పంచ్ సత్యనారాయణ తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశాన వాటిక రక్షణ గోడ నిర్మాణం వలన లోపల జరిగే స్మశాన తంతులు, మృతదేహాల దహన సంస్కరణలు కార్యక్రమాలు గ్రామ ప్రజలకు కనపడకుండా ఉంటుందని, అలాగే భూ ఆక్రమణ జరగకుండా ఉంటుందని ఆయన అన్నారు.

# ఆరోగ్య జీవనం అలవాటు చేసుకోవాలి

## -శతాబ్ది ఉత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ



విశాఖపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త

ఆరోగ్య జీవనం ప్రజలు అలవాటు చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఏయూ శతాబ్ది మహోత్సవాలలో నిర్వహిస్తున్న మెగా కల్చరల్ ఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన సైక్లింగ్ పోటీని ఆయన సోమవారం ప్రారంభించారు. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుంచి రుషికొండ వరకు తిరిగి రుషికొండ నుంచి ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు ఈ సైకిల్ ర్యాలీ సాగింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా నగరవాసులను భాగం చేస్తూ ఇటు వంటి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్న నగరవాసులను అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఆచార్య ఎన్.ఎం యుగంధర్, ఆచార్య సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

## జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



పిజి ఆర్ ఎస్, రెవెన్యూ క్లినిక్ లకు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం-1, 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్యా మాన్ పటేల్, డి.ఆర్వో., వై.సత్యన్నారాయణ రావు లు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా డివిజన్, మండల, గ్రామ, వార్డు స్థాయి లలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిలోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారు నికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించా లని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖ కు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి.జి.అర్.ఎస్ లో 131, రెవెన్యూ క్లినిక్ లో 150 అర్జీలు మొత్తం 281 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పి జి ఆర్ ఎస్, ఎన్ ఎ ఓ బి, ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్. సుబ్బలక్ష్మి, మనోరమ, ఐ సి డి ఎస్ పి డి సూర్య లక్ష్మి, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, సి పి ఓ జి. రామారావు, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా, జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఈ.సి.ఎస్. పాలిటెక్నిక్‌లో ఉచిత పాలీసెట్ శిక్షణా తరగతులు ప్రారంభం



కసింకోట ఏప్రిల్ 6 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు రాసి, పాలిటెక్నీక్లో అడ్మిషన్ కొరకు పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్షకు హాజరు కాబోతున్న విద్యార్థులకు ఈ రోజు శిక్షణా తరగతులు ప్రారంభం అయ్యాయని సుమారు 70 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఈ రోజు నుంచి 24 వ తేదీ వరకు ప్రతి రోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు శిక్షణ ఉంటుందని, హాజరు అయిన విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ కూడా పంపిణి చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.ఉమా శంకర్ తెలియ చేశారు. అనకాపల్లి జిల్లాలో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అభిలాషించారు. అసోసియేట్ ప్రిన్సిపాల్ కె.శివ, విభాగాధి పతులు గణేష్, రమణ కుమార్, అధ్యాపక సిబ్బంది, ఆఫీస్ సూపరింటెండెట్ కె.శివరాంలు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త



పట్టణంలోని భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లా రమాకుమారి పాల్గొని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మొట్టమొదటి అధ్యక్షులు అయిన అటల్ బీహార్ వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం పార్టీ పతాకాన్ని ఎగరవేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పిల్లా రమాకుమారి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచంలోనే గుర్తింపు సాధించిందని అది ఒక్క భారతీయ జనతా పార్టీకే చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సభ్యులు పిట్టా దాసు బాబు, పార్టీ అధ్యక్షులు బొద్దపు శివ, బిజెపి నాయకులు మల్ల కొండబాబు, కర్రి జానకి రామ్, చెక్క శ్యామ్, ధనలక్ష్మి, రాణి, ఆడారి భాస్కర్, వేగి శ్రీను, పప్పు ఈశ్వరరావు, అత్తిలి నూకరాజు, షేక్ బిబి, బొడ్డేటి సురేష్, సతీష్, బి విశ్వనాథరాజు, సుందరపు బాబ్జి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బద్ధపు ఎర్రయ్య దొర జన్మదిన వేడుకలు



ఎలమంచిలి ఏప్రిల్ 06, ప్రభాతవార్త

పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ మాజీ జడ్పిటిసి ఎర్రయ్య దొర జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొద్దపు ఎర్రయ్య దొర నాయకులు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కొటారు కొండబాబు, దాసరి కుమార్, డాక్టర్ త్రినాథ్, కోడిగుడ్ల రమణ, ఏబీ ఎల్ రాజు పలువురు నాయకులు, కార్యకర్తలు ఎర్రయ్య దొరకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# “విజయ్”చేపట్టనున్న సృష్టి క్షేత్ర నిర్విరామంగా జరగాలి

## వామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

మాకవరపాలెం ఏప్రిల్ 6 ప్రభాతవార్త

నర్సీపట్నం పెద్ద చెరువులో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 108 అడుగుల శివపార్వతుల ‘సృష్టి క్షేత్రం’ పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకూడదని ఆకాంక్షిస్తూ మండలంలో పైడిపాల కోదలిలో వేంచేసిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు ఉమావామలింగేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకాలు నిర్వహించారు. గౌరవ శాసనసభ స్పీకర్ చొరవతో చేపట్టిన ఈ బృహత్తర ప్రాజెక్టు నిర్విఘ్నంగా పూర్తి కావాలని ప్రార్థిస్తూ.. ఆర్.వై. పాత్రుడు,శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, మండల టిడిపి నాయకులు నందకిషోర్ ఎస్ వి రమణ ఇతర టీడీపీ నాయకులు పంచామృతాభిషేకాలు, మహారుద్రాభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నర్సీపట్నం పెద్ద చెరువును కేవలం పర్యాటక కేంద్రంగానే కాకుండా, ప్రపంచ స్థాయి మహా పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు స్పీకర్ ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నారని ప్రశంసించారు. చారిత్రక బలిఘట్టం క్షేత్రం తరహాలోనే భవిష్యత్తులో నర్సీపట్నం పెద్ద చెరువు కూడా అరుదైన ఆధ్యాత్మిక శోభతో విలసిల్లబోతోందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఇంతటి పవిత్రమైన దైవకార్యానికి ఆటంకం కలిగించే ప్రయత్నాలను వారు తీవ్రంగా ఖండించారు. సృష్టి క్షేత్రం నిర్మాణాన్ని అడ్డుకోవాలని కొన్ని దుష్టశక్తులు కుట్రలు పన్నుతున్నాయని, దేవుని పనులకు విఘ్నాలు సృష్టించడం వారి పతనానికే దారితీస్తుందని హెచ్చరించారు. సాధ్యమైతే ఇటువంటి మంచి పనులకు సహకరించాలి తప్ప, కావాలని అడ్డంకులు సృష్టించవద్దని హితవు పలికారు. ‘హర హర మహాదేవ శంభో శంకర’ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈకార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, మళ్ల జైబాబు,చిరంజీవి సిద్ధబత్తుల శ్రీను, గౌరిశంకర్, లాలం రాము,అడిగర్ల శ్రీనివాసరావు,కోసూరి శ్రీను భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇరదాపల్లి సర్పంచ్ గల్లెలి అశ్విజ, మూర్తి దంపతులకు ఘన సన్మానం



పాడేరు,ఏప్రిల్6, ప్రభాతవార్త

పాడేరు మండలం ఇరడపల్లి సర్పంచ్ గల్లెలి అశ్విజ, వారి భర్త వైస్సార్సీపీ పాడేరు మండల యువజన విభాగం అధ్యక్షుడు గల్లెలి లింగమూర్తి దంపతులకు ఐదు సంవత్సరాలు సర్పంచ్ పదవి పార్టీ చేసుకున్న సందర్భంగా ఇరడపల్లి సచివాలయంలో ఎంపీటీసీ ముదిలి సుబ్బమ్మ, నాయకులు ముదిలి సత్యనారాయణ, ముదిలి త్రినాథ్,పీసా సభ్యులు, సచివాలయం సిబ్బంది సర్పంచ్ అశ్విజకి పూలదండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సచివాలం ఉద్యోగులు,గ్రామస్తులు పాల్గొని పంచాయతీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు.

## శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి యాభై వేలు

### పాడేరు వైస్ ఎంపిపి గంగపుజారి శివకుమార్ దంపతులు విరాళం

పాడేరు,ఏప్రిల్6, ప్రభాతవార్త



పాడేరు గిరి కైలాస క్షేత్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి పాడేరు,వైస్ ఎంపీపీ గంగపుజారి శివకుమార్, ప్రత్యూష దంపతులు రూ.50 వేలు విరాళంగా అందజేసారు.పాడేరు గ్రామ పెద్దలు, గుడివాడ గ్రామ పెద్దలు కీర్తిశేషులు గంగ పూజారి నీలకంఠం, నారాయణమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఆలయ నిర్మాణానికి విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, కీముడు ప్రభాకర్ రావు, కాత్యాయని దంపతులు, ధర్మాజీ,రాజేశ్వరి, ఇందు, శ్రావణి,మాధవి, తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ధన్యవాదములు పాడేరు గిరి కైలాస క్షేత్రం ఆధ్యాత్మిక సేవా బృందసభ్యులు తెలియజేశారు.

## బోధిసత్వం ట్రస్ట్ మొదటి బోర్డు సమావేశం

పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బోధిసత్వం ట్రస్ట్ మొదటి బోర్డు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సిదరి మనోజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ మాదల లక్ష్మణ్ కుమార్, ట్రస్ట్ మెంబర్లు రవికుమార్, రామ్ కుమార్, నాగేశ్వరరావు, అప్పలకొండ, కృష్ణారావు, కృష్ణ కిషోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పలు కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

## పాడేరులో పదవ తరగతి స్పాట్ కేంద్రాల వద్ద ఎపిటిఎఫ్ నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

పాడేరు,ఏప్రిల్6, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి జిల్లా పాడేరులో పదవ తరగతి స్పాట్ కేంద్రాల వద్ద అల్లూరి జిల్లా ఫాప్టో చైర్మన్ రావుల జగన్ మోహన, సెక్రెటరీ జనరల్ పి.కర్రన్న నాయకత్వంలో వివిధవిద్యారంగ, ఆర్థిక పరమైన సమస్యలు 12వ సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యలు పరిష్కరించాలని సి పి ఎస్/జి పి ఎస్ విధానాలు రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియ జేశారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏ ఇతర కార్యక్రమాలు లేకుండా చేయాలనీ, హైస్కూల్ ప్లస్‌లో వెంటనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలనీ, ఈహెచ్ఎస్ మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లుల విషయంలో ఉత్పన్నమవుతున్న సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అలాగే ఏంటిఎస్ టీచర్‌లకు పదవీ విరమణ వయస్సు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, ఏంఈఓలు బదిలీలు ఏంఈఓ,హెచ్ఎం పరస్పర బదిలీలు ఏంఈఓ 1 ఏంఈఓ2 జాబ్ చార్ట్‌లో అసంబద్ధాలు తొలగించాల తదితర 18 డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ పోరాటంలో భాగంగా అల్లూరి జిల్లా పాడేరు సిఏ హెచ్ స్కూల్ స్పాట్ కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య నాయకులు మహేశ్వరావు, గిడ్డి వరలక్ష్మి, వెంకట రమణ నాయుడు, వల్ల వెంకటరమణ (సలీం) ట్రైబల్ వెల్ఫేర్ టీచర్స్ అసోసియేషన్ నాయకుల, రాంబాబు, చిట్టిబాబు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త

గూడెం కొత్త వీధి మండలంలో మండల బీజేపీ అధ్యక్షులు కాకూరు శేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ జెండా ఎగురవేసి "మన ఊరు మన జెండా" అనే నినాదంతో అట్టహాసంగా జరిపారు. భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6వ తేదీ నా స్థాపించి నేటికీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47వ సంవత్సరానికి అడుగుపెడుతూ మండలంలో ఉన్న ముఖ్య నాయకులతో పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎంపీటీసీ రీమల రాజేశ్వరి, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి చల్లంగి అత్యుత్, జిల్లా నాయకులు ఎం రామ్ కిరణ్ కుమార్, బోండ్ల చిరంజీవి, లకే రాము,రీమల పాల్, ఏం సోమలింగం,జి.త్రినాథ్ పాల్గొన్నారు.

## నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత : డా.సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త




బొట్టు బొట్టు ను ఒడిసి పట్టుకునేలా ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలని నీటి భద్రత ప్రాముఖ్యత తెలుసుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జ్ డాక్టర్ సియ్యారి దొన్ను దొర పేర్కొన్నారు. నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమాన్ని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం ప్రతి నీటి బొట్టును భద్రపరుచుకోవాలన్నారు నీటి భద్రత అందరి బాధ్యత. ప్రధానంగా వర్షాలు పడుతున్న సమయంలో చెరువులు ఎక్కువగా నింపి వాటి ద్వారా భూగర్భ జలాలను పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనికి రైతులు సాగునీటి సంఘాలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. రణజిల్లెడలో మినీ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే పెద్దలబుడు, చిన్నలబుడు పంచాయతీలకు సాగు తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. అరకులోయ టౌన్షిప్, పద్మాపురం టౌన్షిప్ కు కూడా నీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే రణజిల్లేడ వద్ద మినీ రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ సిద్ధం చేయాలని ఇరిగేషన్ డిఈని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న చెక్ డ్యామ్ లో బలోపేతం చేయడం కొత్త చెక్ డ్యాములు నిర్మాణానికి డిపిఆర్లు సిద్ధం చేయడానికి సన్నద్ధం కావాలన్నారు. మాడగడ పంచాయతీ పరిధిలో ఉన్న అతిపెద్ద చెరువుకు మరమ్మత్తులు చేపట్టి దాని లోతు పెంచడం ద్వారా భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడుతుందన్నారు. ఈ చెరువు మరమ్మతులు చేపడితే వందల ఎకరాలకు నీరు అందించవచ్చు అన్నారు. అలాగే పద్మపురం పంచాయతీ రణజిల్లేడ వద్ద అతి పురాతన చెరువు వాడకలో లేకపోవడం వలన పూడికపోయిందని చెప్పారు. ఆ పూడిక పనులను పూర్తిచేస్తే ఎక్కువ నీటిని అక్కడ నిలువ చేసుకోవచ్చు అని సూచించారు. ఇరిగేషన్ అధికారులు సాగు నీటి సంఘాల సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరకు లోయ ఎంపీడీవో ఎ. లవ రాజు, జల వనరుల శాఖ డి ఈ ఈ ఎస్. జనార్ధన, అరకు లోయ మండల టిడిపి అధ్యక్షుడు మహదేవ్, మాజీ సర్పంచ్ పెటెలి దాసు బాబు, నియోజకవర్గ టి ఎన్ ఎస్ ఎఫ్ ప్రధాన కార్యదర్శి కిల్లో సిద్దు, మాజీ ఎంపీటీసీ వంతల వెంకట్రావు, బోయి దామోదర్, పూజారి మాణిక్యం, కిల్లో నరేంద్ర, కొర్ర బాబురావు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ లైన్ డిపార్ట్మెంటల్ అధికారులు, మరియు సాగినీటి సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాలు పంపిణీ: ఆర్డీవో లోకేశ్వరరావు



అనంతగిరి ఏప్రిల్ 6, ప్రభాతవార్త

రైతుల భూములకు భద్రత లక్ష్యంగా రాజా ముద్రతో పట్టాలు పంపిణీకి శ్రీకారం చుట్టిందని, ఆర్డీవో లోకేశ్వర రావు అన్నారు. మండలంలోని కాశీ పట్నం పంచాయతీ పల్లంవలస గ్రామం లోని సోమవారం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో లోకేశ్వర రావు పాల్గొని, ఎంపీపీ మితుల, జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, టీడీపీ నాయకులు చేతుల మీదుగా రైతులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంవిఎస్ ఆర్డీవో లోకేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా రాజముద్రతో పట్టాలు పంపిణీ మేలు జరిగిందని, అలాగే గ్రామంలోని రీ-సర్వే విజయవంతంగా పూర్తిచేసి, పట్టాలు పంపిణీకి కృషి చేసిన అధికారులను అభినందించారు. రాజముద్రతో పట్టాలు పంపిణీ వల్ల రైతులకు బ్యాంకు రుణాలు పొందడంలోనూ, భూ వివాదాల పరిష్కారంలోనూ ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పాసు పుస్తకం లో ఉన్నూరు= కోడ్ స్కాన్ చేసి అన్ని వివరాలు తెలుసుకోవచ్చు. భూ విస్తీర్ణం, ఖచ్చితమైన మ్యాప్ కూడా పొందుపరచడం జరిగింది. తమ చేతుల్లోకి అధికారిక పాసు పుస్తకాలు రావడంతో పల్లంవలస గ్రామ గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేశారు. తహసీల్దార్ వీరభద్రచారి, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ సన్యాసిరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎస్. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గాలి నరేంద్ర, యూత్ అధ్యక్షుడు డి. శ్యామ్, ఉపాధ్యక్షుడు భీమరాజు, రెవెన్యూ సిబ్బంది జగ్గాయమ్మ అనిల్ అశోక్ రైతులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి

పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త



ఈసారి ఆదివాసి ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడిస్తామని ఆ పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి పేర్కొ న్నారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడు కలు పాడేరులోనూ, జి.మాడుగుల మండలం లువ్వా సింగిలోనూ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాడేరు లోని పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను శాంత కుమారి ఆవిష్కరిం చారు. ముందుగా శాంత కుమారి స్వగృహంపై ఇంటింటా జండా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా బిజెపి జెండాను ఎగరవేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శాంత కుమారి గారులి మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిలో 90 శాతం నిధులు నరేంద్ర మోడీ,కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి పల్లెకు రహదారి నిర్మాణం చేపట్టాలన్న ఉద్దేశంతో గిరిజన ప్రాంతంలో గ్రామాలకు గ్రామాలు అనుసంధానం చేస్తూ వేల కోట్ల నిధులను వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రోడ్లు నిర్మిస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఎన్నడూ లేని విధంగా ఆదివాసి ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన ఎన్డీఏ ప్రభుత్వ పాలనలోనే అత్యధికంగా జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు, బిజెపి అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు తాంగుల సత్యవతి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు లకే అబ్బాయి దొర,, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాపిటి రాజు, యువమోర్చా నాయకులు మత్స్య కొండబాబు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి వేమన్న బాబు, మహిళా మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ లకే స్వాతిరాణి, బిజెపి మండల అధ్యక్షులు రేగం మహేష్, సుబ్రహ్మణ్యం, రాఘవేంద్ర, మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మి, ఆనంద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, డి.రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

అరకులోయ,ఏప్రిల్ 6, ప్రభాతవార్త



అరకులోయ లో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని అరకులోయ, దుంబ్రి గుడ మండలాల నాయకుల సమక్షంలో అరకులోయ మండల కేంద్రంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా విజిలెన్స్ సభ్యులు వంతల దేవదాసు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి, పార్టీ సిద్ధాంతాలు, సేవా భావం, దేశాభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటును గుర్తుచేశారు. ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి బీజేపీ చేస్తున్న సేవలను వివరించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డొంబు నాయుడు, జిల్లా కార్యదర్శి రాంచందర్, మాజీ ఉపాధ్యక్షులు మూర్తి, అరకు మండల అధ్యక్షులు మురళి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బలరాం, మైనారిటీ మోర్చా సోషల్ మీడియా ప్రతినిధి మూర్తి, దుంబ్రిగుడ ఉపాధ్యక్షులు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ఘనంగా 46వ బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

### బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక



పాడేరు ఏప్రిల్6,ప్రభాతవార్త

బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏకాత్మా మానవతావాదం అత్యోదయ సిద్ధాంతంతో దేశాభివృద్ధికి శ్రమిస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఎదిగిందని అని బీజేపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి, బీజేపీ పండిట్ దీన్ దయాల్ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 ఏఎస్ఆర్ జిల్లా ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు. వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా అయన పాడేరులో జెండా ఎగుర వేశారు. రవికుమార్ మాట్లాడుతూ 46వ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణు లకు, అభిమానులకు, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శిక్షణ ద్వారా కార్యకర్తలు మరింత సమర్థవంతంగా పని చేసి, ప్రజల సేవలో ముందుండాలన్నారు. బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాస పాపిటి రాజు సురేష్ పాల్గొన్నారు.

## విద్యార్థినులు పాఠ్యాంశాలపై అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ టి. నిశాంతి

పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త:



: తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధించే పాఠ్యాంశాల ను శ్రద్ధగా విని నిరంతరం అభ్యసించడం ద్వారా పఠనా సామర్థ్యాలను మెరుగుపరుచుకో గలుగుతారని విద్యార్థిను లకు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి హితవు పలికారు. సోమ వారం పాడేరు మండలంలోని గుత్తల పుట్టు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కుమ్మరిపుట్టు మోడల్ ప్రైమరీ బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలల్లో విద్యా బోధన ఏ విధంగా జరుగుతుందో తెలుసుకోవడానికి విద్యార్థినులకు పాఠ్యాంశాలపై అభ్యసనా సామర్థ్యాన్ని పరీక్షించడానికి తెలుగు పద్యాల ను, పాఠ్యాంశాలను విద్యార్థినులతో చదివించారు. విద్యార్థినులతో ఆమె మాట్లాడుతూ వివిధ సబ్జెక్టులలో విద్యార్థినుల అభిప్రాయాలను సబ్జెక్టుల వారీగా తెలుసుకున్నారు. గణితం పైన విద్యార్థినులు ఎక్కువ శ్రద్ధ పెట్టాలని, సైన్సు, సోషల్ సబ్జెక్టులపై అందరూ ఆసక్తి చూపించడం మంచి విషయమన్నారు. హిందీ సబ్జెక్టు పై ఎంత అవగాహన ఉందో తెలుసుకోవడానికి తరగతి గదిలో గోడలపై ఉన్న హిందీ చార్టులను చదివించారు. ప్రతిరోజు చదివే బుక్స్ తో పాటు స్కూల్ లైబ్రరీలో లభ్యమయ్యే జనరల్ నాలెడ్జ్ వంటి పుస్తక పట్టణ చేయాలి. పిల్లలకు అలాంటి మంచి అలవాటు అవగాహన ఉపాధ్యాయులు చొరవచూపాలన్నారు. విద్యతో పాటు, ఆరోగ్యం పైన అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థినులు పరీక్షల్లో మరింత మెరుగ్గా రాణించుటకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమగ్రమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటీడీఏ పీవో తిరుమాని శ్రీ పూజ, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రామకృష్ణారావు, పాఠశాలల, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి బిబి కే పరిమళ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రతపై అవగాహన కార్యక్రమం

### ఇరిగేషన్ శాఖ ఎస్ఎంఐ డిఇఎం, రాజేంద్ర కుమార్

హుకుంపేట ఏప్రిల్ 6ప్రభాత వార్త



"నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత" అని ఇరిగేషన్ ఎస్ఎంఐ డీఈ ఎం. రాజేంద్ర కుమార్, అన్నారు. మండలంలో అడ్డు మండ పంచాయతీ సన్యా సమ్మ పాలెం, కొట్నాపల్లి పంచాయతీ పెద్ద గరువు గ్రామాలలో నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత అనే అంశంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి వనరుల పరిరక్షణలో సాగునీటి సంఘాల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. రైతులు నీటిని అవసరానికి అనుగుణంగా మాత్రమే వినియోగించాలని, వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కాలువలు మరియు చెక్‌డ్యామ్‌ల సంరక్షణకు గ్రామస్థులు కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. చెక్‌డ్యామ్‌లు మరియు సాగునీటి వనరులు సక్రమంగా నిర్వహించబడితే భూగర్భ జలాలు పెరుగుతాయని, దీని ద్వారా రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. ఈ సమావేశం ద్వారా రైతులకు నీటి పొదుపు, నిర్వ హణ పద్ధతులపై స్పష్టమైన అవగాహన కలిగింది. విశాఖపట్నం ఎస్ఎంఐ ప్రతినిధి ఎం రాంజీ హుకుంపేట మండల వ్యవసాయ అధికారి సుధాకర్ టిడిపి మండల అధ్యక్షుడు శతక బొంజుబాబు నీటి సంఘం అధ్యక్షులు కైలాసరావు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డ శ్యాంమ్, బాకురు సర్పంచ్ వెంకటరమణ. టిడిపి నాయకులు పాడి బాలన్న, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పి శంకర్, నాయకులు పాల్గొన్నారు.

## పెదపాడు శీలం గింది వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుతో ఆయా ప్రాంత గిరిజనులు హర్షం

దుంబ్రిగూడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త



మండలంలోని పోతుంది పంచాయతీ పరిధిలోనున్న పెదపాడు, వంతెనకు మూడు పాయింట్ 83. లక్షలు చంప పట్టి కాజ్వే నిర్మాణానికి ఐదు లక్షలు నిధులు కూటమి ప్రభుత్వం మంజూరు చేయడంతో ఆయా ప్రాంత గిరిజనులు హర్ష వ్యక్తం చేశారని పోతంగి పంచాయతీ అధ్యక్షుడు ఎం.భీమరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోని అనేక ప్రభుత్వాలు ఉన్నప్పటికీ ఆయా ప్రాంతాల్లో ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి కాజ్వేల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టి ఆయా ప్రాంత ప్రజల రవాణా సౌకర్యానికి తోడ్పాటు ఇవ్వాలని అనేక వినతులు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం ఆయా ప్రాంతాల వారికి రహదారి సౌకర్య కల్పనకు నిధులు మంజూరు చేసి టెండర్ ప్రక్రియ కూడా చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. మరో నెల రోజుల్లోనే ఆయా పనులు ప్రారంభమై ఆయా ప్రాంతగిరి వాసులకు దీర్ఘకాలిక సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భీమరాజు చెప్పారు.




## పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



హుకుంపేట, ఏప్రిల్ 6,ప్రభాతవార్త

మండలంలో తాడిపుట్టు గ్రామపంచాయతీ పరిధిలోని ఉగ్రద గ్రామంలో రైతులకు పట్టాదారుల పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సోమేలి సత్యవతి, సూకూరు సెగ్మెంట్ ఎంపీటీసీ కిలగడ సింహాచలం ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం కింద పట్టాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు భూ హక్కులను రక్షించే చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఫోటోతో పట్టాలను అందించగా, ప్రస్తుతం ల్యాండ్ టైటిల్ చట్టాన్ని రద్దు చేసి, ప్రభుత్వ రాజముద్రతో పాటు పట్టాదారుల ఫోటోతో పాసుపుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. మండల డిప్యూటీ తహసిల్దార్ పొట్టంగి మోహన్ రావు, ఆర్ఐ సీతమ్మ, వీఆర్వో లక్ష్మి, సచివాలయ సర్వేయర్ పట్టబోయిన రవిశంకర్, పీసా ఉపాధ్యక్షులు ఆదేరి రాంబాబు, టీడీపీ నాయకులు సోమేలి లక్ష్మయ్య, వార్డు సభ్యులు సిదారి రాజారావు, మాజీ ఎంపీటీసీ వెన్నెల్ దేవుళ్లు, మాజీ సర్పంచ్ తూబురు దేవన్ రాజు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

హుకుంపేట, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



గ్రామలలోపార్టీ బలోపేతానికి కృషిచేస్తామని బిజెపి మండల అధ్యక్షులు సాంబే బాలకృష్ణ తెలిపారు.బీజేపీ పార్టీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47 సంవత్సరం అడుగుపెట్టిన సందర్భంగా హుకుంపేట లో అధ్యక్షతన ఆవిర్భావ కార్యక్రమం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్య క్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త తన వంతు కృషి చేస్తే రాబోయే పంచాయితీ ఎన్నికలలో తప్పక విజయం సాధిస్తామని అన్నారు. జిల్లా కార్యదర్శి మరియు సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ వంతాల గాసన్న మండల ప్రధాన కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య రాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు పాంగి. రామ చంద్ర మూర్తి, మండల ఉపాధ్యక్షులు గొల్లూరి. బాలన్న , మండల కోస అధికారి పాంగి గణేష్, జిల్లా గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శి బోయిన సింహాచలం, వెన్నెల సింహాద్రి , బడ్నాయిని అప్పన్న, బూతు కమిటీ అధ్యక్షులు పాంగి రాజారావు, హుకుంపేట మండల కిషన్ మోర్చ అధ్యక్షులు బోయపల్లి. మచ్చ రాజు, బూత్ కమిటీ అధ్య, బూత్ కమిటీ అధ్యక్షులు తాపుల అప్పలకొండ బాబు హుకుం పేట మండల కార్యదర్శి ధనసాని రామలింగం, జిల్లా కోశాధికారి కోర్ర ఆనంద్ పాల్గొనడం జరిగింది

## కలెక్టరేట్‌లోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి



పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త

జిల్లాలో ప్రజలకు సుస్థిర పాలన, సత్వర సేవలు అందించడమే మన లక్ష్యం అని నిర్దేశిం చిన సమయానికి అందరూ అందుబాటులో వారి వారి కార్యాలయం ఉండాలని అలా లేని వారిపై కార్యాలయ పరమైన తగు చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ టి. నిశాంతి తెలిపారు.సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల పనితీరు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరును ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ చేసిన విభాగాలలో అధికారులు సిబ్బంది టైమ్ రావాలని అలా రాని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యాలయాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పనులపై ఆరా తీశారు. కలెక్టరేట్ ఏ-సెక్షన్: పరిపాలనా పరమైన దస్త్రాల నిర్వహణను పరిశీలించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రభుత్వ పథకాల ప్రచారం, మీడియా సమన్వయంపై దిశానిర్దేశం చేశారు. చీఫ్ ప్లానింగ్ ఆఫీస్ జిల్లా అభివృద్ధి ప్రణాళికలు, గణాంకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డిఆర్డిఏ పిడి మురళి, డ్రామా పిడి విద్యాసాగర్, ముంచంగిపుట్, ఉక్కంపేట తాసిల్దారులు జిల్లా కలెక్టర్ వారికి మర్యాదపూర్వకంగా కలిసి బొకేలను అందజేశారు. జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి, కెఆర్ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి. నీలకంఠ రావు, సిపిఓ ప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపరిండెంటెంట్ లక్ష్మణరావు, సంబంధిత శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడే వినతులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 6,ప్రభాతవార్త



గూడెం కొత్తవీధి మండలంలో ఎం.పీ.డీ.వో కార్యాలయంలో గత నాలుగు వారాలుగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజల నుండి స్పందన కరువైంది గత నాలుగు వారాలుగా నిర్వహిస్తున్న ఒక్క వినతైన రాకపోగా, సోమవారం నిర్వహించిన ప్రజా సమస్య పరిష్కార వేదికకు మూడు వినతుల అందాయని ఎం.పీ.డీ.వో రమణబాబు తెలిపారు. అధికారులు వేచి చూస్తున్న ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో వినతులు రాకపోవడం గమనార్హం. మీ గ్రామ స్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్న స్పందనలో ఫిర్యాదు చేయవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమానికి పునాది

### పాడేరు మండలం, తుంపాడ గ్రామ చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,ఏప్రిల్6,ప్రభాతవార్త



జిల్లా లో నీటి కుంటలను గుర్తించి వాటి అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలి."నీరు.. ప్రగతి.. జల హారతి" నినాదంతో సాగునీటి సంఘాల బలోపేతం, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నీటి భద్రత-సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని పాడేరు నియోజకవర్గం తుంపాడ గ్రామంలో సోమవారం శ్రీకారం చుట్టారు. పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,జిల్లా కలెక్టర్ టి నిశాంతి, జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారితో కలసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముందుగా గ్రామంలోని చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్. సాగునీటి సంఘం సభ్యులు, స్థానిక రైతులతో మాట్లాడి పంటల సాగు, నీటి అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 11 మండలాలు ఉండగా ముందుగా 9 మండలాల్లో ఈరోజు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆయా మండలాల్లో ప్రజాప్రతినిధులు అధికారులు, నీటి సంఘ సభ్యులు పాల్గొంటారు అన్నారు.నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు కోసం శాస్త్రీయ విధానాలతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. జిల్లాలో గల చెరువుల్లో నీటి నిల్వలు మెరుగ్గా ఉన్నావి, లేనిది అధికారులు ముందుగా పరిశీలించి వివరాలు తెలుసుకోవాలన్నారు. వర్షాకాలనికి ముందు నీటి మట్టం ఎంత ఉంది, వర్షాకాలం తర్వాత నీటి మట్టం ఎన్ని మీటర్లకు తగ్గింది అనే విషయం గమనించి నీటిమట్టం తగ్గకుండా ఉండేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. చెరువుల వద్ద జంగిల్ క్లియరెన్స్, బండ్ బలోపేతం, డీసిల్టింగ్ వంటి పనుల ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే విధంగా రూపకల్పన చేయాలని వివరించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయి కమిటీలు ఏర్పడి జిల్లాలో ఉన్న చెరువులు వాటి నిలువలు, పనులపై వివరాలు సేకరించి 100 రోజులు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. చెరువు వీఎంఆర్డీఏ పరిధిలో ఉన్నందున చెరువు సుందరీక కరణ తోపాటు చుట్టూ మొక్కలు నాటి కార్యక్రమం కూడా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం అత్యంత కీలకమని, గ్రామస్థులు తమ సూచనలు అందించాలని కోరారు. ఇందుకు సంబంధించిన అధికారులు బాధ్యతగా పనిచేయాలని తెలుపుతూ, బాధితులు చేపట్టి మొదటిగాఈ ఊరు వచ్చి ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎప్పటికీ నాకు గుర్తుండిపోతుందని ఆమే పేర్కొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ జలధార కార్యక్రమాన్ని అందరూ సమష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్టర్ అధికారితిరుమాని శ్రీపూజ, పాడేరు మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,జిసిసి సభ్యుడు బొర్రా నాగరాజు,డ్వామా పీడీ విద్యాసాగర్, ఎంపీడీవో, తహశీల్దార్, ఎస్ఏంఐ ఈఈ రాజేశ్వరరావు , స్థానిక ఎంపీటీసీ, మాజీ సర్పంచ్, సాగునీటి సంఘాల సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసిన భర్త...

### ప్రాణం తీసిన సహజీవనం.. ఆమెకు 40 అతనికి 30..వివరాలు వెల్లడించిన పరవాడ డిఎస్పి.

ఎలమంచిలి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త




మద్యం మత్తులో తగాదాకు దిగిన భార్య భర్తలు భర్త భార్య ముఖంపై పిడుగులు గుద్దడం అస్వస్థకు గురై భార్య వందల కుమారి 40 ఆసుపత్రికి తరలించిగా మృతి చెందినట్లు పరవాడ డి.ఎస్.పి తెలిపారు. పరవాడ డిఎస్పి తెలిపిన వివరాలు ప్రకారం మృతురాలు అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం బొడ్డపొట్టు గ్రామానికి చెందినదిగా పాడేరు మండలం జీడిమెట్లకు చెందిన మగ్రి కామేష్ వందల కుమారి పెళ్లి చేసుకుని కొద్ది కాలంగా ఎలమంచిలి సమీపంలో స్క్రాప్ షాపులో ఖాళీ మద్యం సీసాలు వేరు చేసే పనిలో ఉన్నారని వీరికి షాపు యజమాని ప్రతి ఆదివారం వెయ్యి రూపాయలు ఖర్చులకు ఇస్తుండగా ఇద్దరూ మద్యం సేవించే అలవాటు ఉండటంతో ఆదివారం రాత్రి పూర్తిగా మద్యం తాగి గొడవ పడడంతో భర్త కామేష్ కుమారి ముఖంపై పిడికిలితో గుద్దడంతో అస్వస్థకు గురి కావడం ఆసుపత్రికి తరలించగా మృతి చెందిందని తెలిపారు. మృతురాలు ఇదివరకే పెళ్లి అయ్యి ఇద్దరు పిల్లలను భర్తను వదిలేయడంతో ప్రస్తుతం కామేష్ ను పెళ్లి చేసుకుని ఎలమంచిలిలో స్క్రాప్ దుకాణంలో పనిచేస్తున్నట్లు తెలిపారు. పట్టణములోని కొన్ని నెల క్రితం ఇదే తరహా స్క్రాప్ దుకాణంలో పనిచేసే భార్యాభర్తలు భర్త భార్యను స్క్రూ డ్రైవర్తో పొడిచి చంపిన సంఘటన మరొక ముందే మరొక సంఘటన జరగడం పట్టణంలో సంచలనాత్మకంగా మారింది. సంఘటనా స్థలాన్ని పరవాడ డిఎస్పి బి మోహన్ రావు, రాంబిల్లి సీఐ ప్రస్తుత ఎలమంచిలిఇంచార్జ్ సిఐ నరసింగరావు అనకాపల్లి క్లూస్ టీం తో సంఘటన స్థలాన్ని పరిశీలించి నిందితుని అడిగి వివరాలు సేకరించారు. కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడి చేస్తామని అధికారులు తెలిపారు.

## 26న అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభోత్స కార్యక్రమం

ఎస్.రాయవరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి ఆలయంను ఈ నెల 26వ తేదీ ప్రారంభోత్స కార్యక్రమంకు హాజరు కావాలని అనకాపల్లి నియోజక వర్గ శాసన సభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణను సోమవారం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు బొలిశెట్టి గోవిందరావు, సోమిరెడ్డి రాజు కొణతాల శ్రీనివాసరావు, కోయిలాడ కమల్ ఉన్నారు.

## జి.కోడూరులో ఘనంగా సంతోషి మాత అమ్మవారి 38వ విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం

### భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం

మాకవరపాలెం ఏప్రిల్ 6 ప్రభాతవార్త



మండలంలోని జి.కోడూరు గ్రామంలో శ్రీ సంతోషి మాత అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు 38 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయంలో భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక ఉత్సవాలు ఘనంగా నిర్వహించ బడినాయి. ఈమేరకు సోమవారం ఉదయం తెల్లవారు జాము నుంచే అమ్మవారి ఆలయం వద్దకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు, మంగళహారతులు, నైవేద్యాలతో ఆలయ ప్రాంగణం భక్తి పరవశంతో నిండిపోయింది. అమ్మవారి కటాక్షం కోసం మహిళలు, వృద్ధులు, యువత, చిన్నారులు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు అందు కుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్థులు సేవాభావంతో ముందుకు వచ్చి కార్యక్రమం విజయవంతం కావడానికి తమవంతు సహకారం అందించారు. ఈ ఉత్సవాలను శ్రీ సంతోషి దుర్గ ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో నిర్వహించడం విశేషం. అమ్మవారి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## చలివేంద్రాలు ప్రారంభించిన స్పీకర్ సతీమణి పద్మావతి

నర్సీపట్నం,ఏప్రిల్ 06,ప్రభాతవార్త



నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని సోమవారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుగానే వీటిని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వివిధ గ్రామాల నుంచి నర్సీపట్నం వచ్చే వ్యాపారస్తులకు, స్థానిక పాదచారులకు ఈ చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో చలివేంద్రాల నిర్వహణను నామినేటెడ్ పద్ధతిలో నచ్చిన వారికి అప్పగించేవారని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని పద్మావతి స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా మున్సిపల్ కౌన్సిల్ ఆమోదంతో ఎస్హెచ్జీ మహిళలకు వీటి నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. గత సంవత్సరం తరహాలోనే ఈ ఏడాది కూడా ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను ఎస్హెచ్జీ మహిళలకు ఉపాధి కల్పిస్తూ మొత్తం ఆరు కేంద్రాలను మంజూరు చేశామన్నారు. బలిఘట్టం, శారదానగర్, పెదబద్దేపల్లి, అబీద్ సెంటర్, ఎన్టీఆర్ ఆసుపత్రి ప్రాంతాలతో పాటు రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద ఉన్న వినాయక ఆలయం వద్ద ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఇదే క్రమం లో పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పద్మావతి పిలుపునిచ్చారు. చలివేంద్రాల నిర్వహణలోనూ, దైనందిన జీవితంలోనూ ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పర్యావరణహితమైన విధానాలను అవలంబించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కాపాడుకోవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైలా గోవింద్, చింటూ, మార్కెట్ రాజా, లాలం మురళీ, చౌదరి శ్రీను, శ్రీను, కన్నయ్య నాయుడు, రాజులనాయుడు, బాబులు నాయుడు, దశరథరామ్, పోతురాజు, దాసులతో పాటు మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## సృష్టి క్షేత్రం నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని విశేష పూజలు

నర్సీపట్నం,ఏప్రిల్ 06,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ పెద్ద చెరువు వద్ద సృష్టి క్షేత్రం పేరిట ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన 108 అడుగుల శివపార్వతుల విగ్రహాల నిర్మాణానికి అడ్డంకులు తొలగాలని కోరుతూ నర్సీపట్నం నియోజక వర్గంలోని ఆలయాల్లో సోమవారం విశేష పూజలు జరిగాయి. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సంకల్పంతో ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమానికి ఎలాంటి విఘ్నాలు కలగకూడదని ఆకాంక్షిస్తూ నర్సీపట్నం మున్సిపాలిటీ బిసి కాలనీ శివాలయంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు ఘనంగా జరిపించారు. అలాగే మున్సిపాలిటీలోని కాశీవిశ్వేశ్వర శివాలయంలో నాయకులు పైల గోవిందరావు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అలాగే నర్సీపట్నం మండలం చెట్టుపల్లి శ్రీఐశ్వర్యాంబికా సమేత అనంతేశ్వరస్వామి ఆలయంలో జెడ్పీటీసీ సుకల రమణమ్మ ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. వేములపూడి శివాలయంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి లాలం శ్రీరంగస్వామి, ఎంపీటీసీ బోళెం రాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గొలుగొండ, మాకవరపాలెం మండలాల్లో నాయకులు శివాలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నర్సీపట్నంలో నిర్మిస్తున్న సృష్టి క్షేత్రానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, వైసీపీ నాయకులు దుష్ట శక్తుల్లా మారి అడ్డుతగులుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు. 108 అడుగుల భారీ శివపార్వతుల విగ్రహాల ఏర్పాటుతో ఈ ప్రాంతం కేవలం మహోన్నత ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా, పర్యాటక కేంద్రంగా (టూరిజం హబ్) కూడా విశేషంగా అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతటి పవిత్రమైన కార్యక్రమానికి ఉద్దేశపూర్వకంగా సృష్టిస్తున్న అడ్డంకులు సత్వరమే తొలగిపోవాలన్న సదుద్దేశంతోనే ఈరోజు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించినట్లు వెల్లడించారు.



## గ్రంథాలయంలో దొడ్డి ప్రకాశరావుకి ఘన సన్మానం

నర్సీపట్నం,ఏప్రిల్ 06,ప్రభాతవార్త




నర్సీపట్నం శాఖా గ్రంథాలయంను గ్రంథాలయధికారిణి పీ.దమయంతి ఆహ్వానం మేరకు డి.ప్రకాశరావు సోమవారం సందర్శించారు. గ్రంథాలయాన్ని పరిశీలించి ప్రకాశరావు ఇక్కడ సదుపాయాలు చూసి హర్షం వ్యక్తం చేశారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పీ.ప్రభాకర్ మాట్లాడుతూ ప్రకాశరావు పెందుర్తి దగ్గర ఐటీఐ నిర్వహిస్తూ మరో పక్క తన సొంత నిధులతో వృద్ధాశ్రమంను నడుపుతున్నారన్నారు. ఈ వృద్ధాశ్రమంలో ఇప్పటికే 220 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. ఎంతో మంది తన ఆశ్రమానికి సహాయం చేస్తానన్నప్పటికీ చిరునవ్వుతో తిరస్కరించి తన సొంత నిధులతో ఆశ్రమాన్ని నడుపుతున్నారని తెలిపారు. తన ఐటీఐ విద్యార్థులతో 90 అడుగుల స్టార్ తయారు చేసి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ స్థానం సంపాదించారని గుర్తు చేశారు. అనంతరం ప్రకాశరావు మాట్లాడుతూ మనం నలుగురికి ఉపయోగపడే ఒక మంచిపని చేయాలన్నారు. తల్లిదండ్రులను చివరి వరకు చూడాలని చెప్పారు. మనం మంచిపని చేస్తే మనకు భగవంతుడు మంచే చేస్తారని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న యువతీయువకులను దీవించి మీరంతా అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. యువతీయువకులు తమ అభిప్రాయాలను ప్రకాశరావుతో పంచుకున్నారు. అనంతరం గ్రంథాలయాధికారి దంపతులు యువత కలిసి ప్రకాశరావును సన్మానించారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### పార్టీ జెండా ఆవిష్కరించిన ఎం.వి.ఆర్

అనకాపల్లి రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త బిజెపి నేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. బిజెపి నేత ఎంవిఆర్ స్థానిక నర్సింగరావుపేట తన నివాసం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలతో బైక్ ర్యాలీతో బైపాస్ రోడ్ లో ఉన్న ఎంపీ సీఎం రమేష్ కార్యాలయానికి తరలి వెళ్లారు. జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తో కలిసి ఎం వి ఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అక్కడనుండి గాజువాక రోడ్డు మార్గంలో వై జంక్షన్ వద్ద ఉన్న స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా పరమేశ్వరరావు, ఎం వి ఆర్ మాట్లాడుతూ అటల్ బీహార్ వాజ్పేయి ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోడీ మంచి పాలన అందిస్తూ ప్రపంచంలోనే మార్గదర్శకంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు పిల్ల రామకృష్ణ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూరుగుపాలెం ఏరియాలో శాఖా గ్రంథాలయం

మాకవరపాలెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం బూరుగుపాలెం ఏరియాలో నూతనంగా శాఖా గ్రంథాలయం ఏర్పాటు స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించినట్లు మండల టిడిపి అధ్యక్షులు ఆర్వై పాత్రుడు తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన మాకవరపాలెం మండలం బూరుగుపాలెంలో గ్రంథాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ మాకవరపాలెం మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయం నిర్వహించబడుతుందన్నారు. గౌరవ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో మాకవరపాలెంలో రెండవ శాఖా గ్రంథాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా బూరుగుపాలెం ఏరియాలో శాఖా గ్రంథాలని ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామాల యువతి యువకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్పీకర్ తెలిపినట్లు పాత్రుడన్నారు. దీనికి సంబంధించి స్పీకర్ ఆదేశాల మేరకు స్థల పరిశీలనలో భాగంగా బూరుగుపాలెంలో శిథిలాయవస్థలో ఉన్న పిఎసిఎస్ భవన ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు సర్పంచ్ అల్లు రామునాయుడు టీడీపీ నాయకులు కేతిరెడ్డి చిరంజీవి, రుత్తల నందకిషోర్, మళ్ల జైబాబు, శ్రీరంరెడ్డి రమణ, సుర్ల గౌరీ శంకర్రావు, రుత్తల వెంకటేశ్వరరావు(జమిందార్) లగుడు శీను లగుడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత

రాంబిల్లి ఏప్రిల్ 06 ప్రభాతవార్త



రాంబిల్లి మండలం గోకివాడ గ్రామంలో నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆవ చెరువు వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ఎం ఎన్ ఆర్ జి ఎస్ ఉపాధి హామీ పథకం 100 నుంచి 125 రోజులు పెంపుపై హర్షం వ్యక్తం చేస్తూ, నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అని ఎంపీడీవో ఎం.జయ మాధవి అన్నారు, నీటి వనరుల సంరక్షణ, చెరువులు, కాలువలు, కుంటలు వంటి నీటి వనరులను శుభ్రపరచడం మరమ్మతులు చేయడం నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని మాజీ మండల అధ్యక్షుడు వసంతవాడ వెంకటేశ్వర్లు (దినుబాబు) పేర్కొన్నారు, ఎన్డీఏ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధిని కోరుతుందని తెలిపారు, ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, ఉపాధి హామీ కూలీలు మరియు రైతులు పాల్గొన్నారు.

## వడపర్తి గ్రామంలో భూమి పాస్‌పుస్తకాల పంపిణీ

గొలుగొండ ఏప్రిల్ 6 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పట్టాదార్ పాస్ పుస్తకాలను కసిని పంచాయతీలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ నిర్వహించారు. వడపర్తి గ్రామంలో పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు,చీడిగుమ్మల పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కసిమి మాజీ సర్పంచ్ శ్రీను గ్రామ పెద్దలు గార్లపాటి బాబురావు కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ సిబ్బంది డిప్యూటీ తహసీల్దార్ చైన్లు , వీఆర్వో మణికంఠ కుమార్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో పిజిఆర్ఎస్‌కు 5 దరఖాస్తులు

ఎస్.రాయవరం ఏప్రిల్ 6 ప్రభాతవార్త



అడ్డురోడ్డు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవిన్యూ క్లినిక్‌లో 5 దరఖాస్తులు. తిమ్మాపురం పంచాయతీ పరిధిలో కోనవానిపాలెం గ్రామం వరకు విద్యుత్ వీధిలైట్లు ఏర్పాటుకు విద్యుత్ శాఖకు పంచాయతీ ద్వారా సుమారు రెండు లక్షల రూపాయలు చెల్లించిన ఇప్పటివరకు వీధిలైట్లు ఎందుకు వేయలేదని తాజామాజీ సర్పంచ్ కర్రి సత్యనారాయణ ఫిర్యాదు చేశారు. గుర్రాజుపేట గ్రామంలో తన ఇంటికి సంబంధంలేని మరో వ్యక్తికి విద్యుత్ మీటర్ ఇవ్వడంపై చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన వియ్యపు బంగారమ్మ అనే మహిళ ఫిర్యా దు, పలు భూ సమస్యలు తదితరు వాటిపై ఆర్డిఓ కార్యాలయం ఏవో నాగరాజు దరఖాస్తులు అందజేశారు.

## ఆర్వీనగర్, జికెవీధి ఆశీలు వసూలు వేలంపాట దక్కించుకున్న సాగిన రాజు, గెడ్డం నరేష్

గూడెం కొత్తవీధి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



జీకేవీధి, ఆర్వీనగర్ వారపు సంతల ఆశీస్సులు వసూలుకు వేలంపాట నిర్వహించారు. సోమవారం జీకేవీధి పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి గిరిబాబు ఆధ్వర్యంలో జీకేవీధికి సంబంధించి వేలంపాట నిర్వహించగా మొత్తం నలుగురు పోటీ పడ్డారు. అందులో పూజారిపాకలు గ్రామానికి చెందిన సాగిన రాజు రూ. 92 వేలకి పాట దక్కించుకున్నారు. ఆర్వీనగర్ వేలం పాట నిర్వహించగా అయిదు గురు పోటీ పడ్డారు. జీకేవీధి గ్రామానికి చెందిన గెడ్డం నరేష్ రూ.94 వేలకు పాట దక్కించుకున్నారు. జికెవిధి లో సాగిన రాజు, ఆర్వీనగర్ లో గెడ్డం నరేష్ ఏడాది పాటు ఆశీలు వసూలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రత్యేక అధికారి పేర్కొన్నారు. స్థానిక ఎంపీటీసీ రాజేశ్వరి చేతుల మీదుగా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు శేఖర్, గ్రామ పెద్దలు మొట్టడం రామారావు, లక్కీ రామచంద్రుడు పాల్గొన్నారు.

## 1.19 కోట్లతో యల్లయ్య గ్రయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

### ఎన్నికల హామీని నెరవేర్చిన ఘనాపాటి కొణతాల -నీటి భద్రత-సాగు నీటి వినియోగదారుల సంఘాల బాధ్యత -కార్యక్రమానికి అనూహ్యస్పందన

అనకాపల్లి,ఏప్రిల్ 6, ప్రభాతవార్త



శారదానదిపై శిధిలావస్థలో ఉన్న యల్లయ్య గ్రోయిన్ అభివృద్ధికి 1.19 కోట్లు ప్రత్యేక గ్రాంటును మంజూరు చేయించి సంబంధించిన పనులకు జిల్లా కలెక్టర్‌తో కలిసి స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సోమవారం శంకు స్థాపన చేశారు. నీటి భద్రత-సాగునీటి వినియోగ దారుల సంఘాల బాధ్యత అనే రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో బాగంగా నిర్వహించిన సమీక్షకు మంచి స్పందన వచ్చింది. హామీలు ఇచ్చే నాయకులు చాలా మంది ఉంటారు. కానీ.. వాటిని నూటికి నూరు శాతం నిలబెట్టుకున్న వారే మహానాయకులుగా మిగిలి పోతారు. ఆ కోవకే చెందుతారు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల ఎన్నికల్లో ఇచ్చిన హామీని రెండు సంవత్సరాల కాలం నిండకముందే నిలబెట్టుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా తుమ్మపాల గ్రామం వచ్చినప్పుడు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం గ్రోయిన్ పునరుద్ధరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఆ మాటను తన పదవీకాలం 20 నెలలు గడవక ముందే నిధులు తీసుకొచ్చి మంజూరు చేయించి ఇచ్చిన మాటకు సార్ధకతను చేకూర్చారని రైతుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతోంది. అనకాపల్లి నియోజకవర్గం నందు సుమారు 1500 ఎకరములకు సాగు నీరు అందించే శారదా నది పై తుమ్మపాల గ్రామం, ప్రమీల నగర్ స్మశాన వాటిక దగ్గరలో గల ఎల్లయ్య గ్రోయును మరమ్మత్తులు డి ఎం ఎఫ్ టి నిధులు సుమారు కోటి 19 లక్షల రూపాయలు పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమం సుమారు 100 రోజుల పాటు జరుగుతుందన్నారు. అనకాపల్లి నియోజవర్గంలో ఉన్న నీటి తీరువాకు సంబంధించి గోయిన్లు , ఆనకట్టలు , కాలువలు , చెక్ డ్యాములు , గేట్లు మరమ్మతులు చేపట్టేందుకు 2 కోట్ల 18 లక్షల రూపాయలతో ఒక ప్రతిపాదన కేంద్రానికి రాష్ట్రానికి పంపించినట్లు తెలిపారు. త్వరలోనే వాటికి సంబంధించినటువంటి ఆమోదాలు కూడా వస్తాయన్నారు. నీటి సంఘ రైతులకు అతి తక్కువ సమయంలోనే ఇది పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రోయును పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. దీంతో 150 నుండి 200 ఎకరాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆయేషా, ఎంపీడీవో, ఎమ్మార్వో, డి ఈ లు ఏఈలు, నీటిపారుదల శాఖ ప్రభుత్వ అధికారులు, నీటి సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## దేశ సేవలో 46 ఏళ్ల ప్రస్థానం

### భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

రాంబిల్లి ఏప్రిల్ 06 ప్రభాతవార్త



రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కారే రాముడు మాట్లాడుతూ దేశ సేవ, అభివృద్ధి, సుసంపన్న భారత నిర్మాణం అనే మహత్తర లక్ష్యాలతో ప్రయాణం ప్రారంభించిన ఈరోజు 46వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామన్నారు, 1980లో స్థాపించబడిన ఈ పార్టీ భారతీయ రాజకీయాల్లో ఒక శక్తివంతమైన శక్తిగా ఎదిగి ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటూ దేశ అభ్యున్నతికి కృషి చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ 46 ఏళ్ల ప్రయాణం కేవలం రాజకీయ ప్రయాణం మాత్రమే కాకుండా దేశ సేవకు అంకితమైన ఒక ఉద్యమం అని, గ్రామీణ అభివృద్ధి నుండి పట్టణ ప్రగతి వరకు పేదల సంక్షేమం నుండి ఆర్థిక పురోగతి వరకు ప్రతి రంగంలో ప్రజల జీవితాలను మెరుగుపరచాలని లక్ష్యంతో పార్టీ నిరంతరం పనిచేస్తుందని ఆయన గర్వంగా చెప్పారు, సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో దేశంలోని ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే సంకల్పంతో భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. సోషల్ మీడియా మాజీ కన్వీనర్ సూరాడా నూకరాజు, జనసేన పార్టీ అధ్యక్షుడు నాని, చింతకాయల కోదండరావ్, జిల్లా యువ మోక్ష కార్యదర్శి సూరాడ తేజ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ నిశాంతిని కలిసిన గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు

పాడేరు,ఏప్రిల్6, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా నూతన జిల్లా కలెక్టర్ నిశాంతిని మర్యాద పూర్వకంగా, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం ప్రతిందులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సంఘంరాష్ట్ర శాఖ ప్రెసిడెంట్ ఆర్. సూర్య నారాయణ, జిల్లా శాఖ ప్రెసిడెంట్, కె.చిట్టి బాబు, ప్రధాన కార్యదర్శి కే.రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రవికుమార్, రాష్ట్ర శాఖ సంయుక్త కార్యదర్శి కే. నాగేశ్వరావు, సభ్యులు విజేంద్ర, భానుమూర్తి, సల్మాన్ రాజు పడల్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ టి.నిశాంతికు పలు శాఖల అధికారులు శుభాకాంక్షలు

పాడేరు,ఏప్రిల్6, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.నిశాంతినీ కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులు కలిసి మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయా శాఖల అధికారులు కలెక్టర్‌కు పరిచయం అయ్యారు.

## నేడు విద్యుత్ సౌకర్యానికి అంతరాయం

(నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక సబ్‌స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు మంగళవారం విద్యుత్ సౌకర్యానికి అంతరాయం కలగనున్నదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజశేఖర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఉపమాక ఫీడర్ నందు పలు నూతన ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన నూతన లైన్లు ఏర్పాటు చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నది .ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆయా గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని నిలిపియడం జరుగుతుందని రాజశేఖర్ తెలిపారు. ఉపమాక, చందనాడ ,జానకయ్యపేట, పెద్ద తీనార్ల ,చిన్న తీనార్ల, కాగిత, బుచ్చిరాజుపేట ,దొండవాక, సిహెచ్ఎల్ పురం గ్రామాలకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కూచిపూడి నృత్యాలతో అలరించిన శ్రీ నూకంబిక మహోత్సవాలు

అనకాపల్లి,ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ నూకంబిక అమ్మ వారి రాష్ట్ర మహోత్స వాలు స్థానిక ఎన్టీఆర్ మైదానంలో శాసన సభ్యులు కొణతాల రామ కృష్ణ ఆధ్వర్యంలో జన సేన పార్టీ ఇంచార్జ్ రామ్కీ పర్యవేక్షణలో 21వ రోజు సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. అందులో భాగంగా విశాఖ వారిచే మాతృ శ్రీ సాయి కూచిపూడి డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ నాట్యాచార్యులు (రమ్య రిషిత శ్రీ) ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను అలరించగా నాట్య ఝరి సంగీత నృత్యాలయం (టి.సాహితీ రవళి) విశాఖపట్నం వారి భక్తి గీతాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. ప్రతి ఒక్కరు ఈ సాంస్కృతిక ప్రదర్శనలను ఆస్వాదిస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. రాష్ట్ర మహోత్సవాలు రెండో ఏడాది నిర్వహించడంపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్కీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ చైర్మన్ పీలా నాగ శీను, ఈవో శ్రీధర్, ధర్మకర్తల మండల సభ్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్లు తిమ్మ పాత్రుని చక్రవర్తి, సకల గోవింద్, గండేపల్లి మురళి, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరికృష్ణ పాల్గొన్నారు.

## పద్మనాభం మండలంలో 91 శాతం ఇంటి పన్నులు వసూళ్ళు

పద్మనాభం, ఏప్రిల్ 6 ,ప్రభాతవార్త



మండలంలో ఇరవై రెండు పంచాయతీలలో 91.85 శాతం ఇంటి పన్నులు వసూళ్ళు అయ్యాయని పంచాయతీ విస్తరణ అధికారి వెంకటరమణ చెప్పారు. అలాగే పదహారు పంచాయతీలో శతశాతం ఇంటి పన్నలు వసూళ్ళు అయ్యాయని ఆయన అన్నారు. అయితే 91 లక్షల 46 వేల రూపాయలు లక్ష్యం కాగా 84 లక్షల రూపాయలు వసూళ్ళు అయ్యాయని, చిన్నారావు జంక్షను సమీపంలో ఉన్న ఎ ఎస్ జ్యూటు మిల్లు పన్ను బకాయి 15 లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు ఉండగా 8 లక్షల 70 వేల రూపాయలు కట్టారని ఆయన అన్నారు. మిగిలినది కూడా త్వరలోనే వసూళ్ళు చేస్తారని అన్నారు.

7skl13:7skl13.qxd 06-04-2026 23:00 Page 1



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాతపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం పెద్దలక్ష్మీపురం పంచాయతీలో బీజేపి రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. "మన ఊరు మన జెండా" కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే అది కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలందరూ బీజేపీ వెంటే నడవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ అనంతరం గ్రామ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేసి పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని కురిగాం సచివాలయ సిబ్బంది



కొత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయానికి కార్యాలయానికి చేరుకోవాల్సిన సచివాలయ సిబ్బంది తమ ఇష్టారాజ్యంగా సమయపాలన లేకుండా వ్యవహరిస్తున్నారు. పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండల పరిధిలోని కురిగాం సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై స్థానికుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. కార్యాలయ పనివేళలతో నిమిత్తం లేకుండా సిబ్బంది తమకు నచ్చిన సమయానికే విధులకు హాజరవుతుండటంతో, దూర ప్రాంతాల నుండి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు గంటల తరబడి కార్యాలయం బయటే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై గతంలో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారి పర్యవేక్షణ లోపం కారణంగా సిబ్బంది వైఖరిలో ఎటువంటి మార్పు రావడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సిబ్బంది విధులకు ఆలస్యంగా రావడాన్ని గమనించిన యువ నాయకుడు శేపాన విక్రమ్ సచివాలయానికి చేరుకుని సిబ్బంది యొక్క హాజరు పట్టికను పరిశీలించగా మొత్తం 11 మంది సిబ్బందికి గాను కేవలం నలుగురు మాత్రమే సమయానికి వచ్చి మిగతా ఏడుగురు సిబ్బంది సమయానికి రాకపోవడంతో వారిని తీవ్రంగా నిలదీశారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి, కురిగాం సచివాలయంలో బయోమెట్రిక్ హాజరును , సమయపాలనను కఠినంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం మున్సిపాలిటీ స్థానిక బస్టాండ్‌లో అలాగే అమిన్ సాహెబ్ పేటలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సాలిన ఢిల్లీరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి వి.కృష్ణ ప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సాలిన పద్మ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మంగి లక్ష్మి, బీజేపీ జిల్లా యువమోర్చ జనరల్ సెక్రటరీ ధనుష్ రంగా బీజేపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అమిన్ సాహెబ్ పేటలో కొత్తగా జెండా చప్టా కట్టడంలో సిమ్మయ్య, నారాయణ చురుకుగా పాల్గొన్నారు.

## హ్యాండ్ రైటింగ్ పోటీలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో చెన్నై మ్యాక్స్ అకాడమీ గుడ్ హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. గుడ్ హ్యాండ్ రైటింగ్‌లో విజేతలకు స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా స్కూల్ విద్యార్థులకు గుడ్ హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణను ఇచ్చి వారి చేతిరాతను బాగుగా మెరుగుపరిచి అభివృద్ధి చేశామని అలాగే వచ్చే సంవత్సరంలో మెమొరీ టెస్ట్‌ను నిర్వహించి వారిలో ఉన్న జ్ఞాపకశక్తిని మెరుగుపరిచి మంచి విద్యను అందిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డికి జ్ఞాపిక అందజేశారు. మ్యాక్స్ అకాడమీ సిబ్బంది తేజ, చలపతిరావు స్కూల్ మేనేజర్ కే.సి.పూరి ఉపాధ్యాయులు పద్మజ, శాంతి, రాజలక్ష్మి, రవి, కృష్ణ, శ్రీధర్, యశోద,జయలక్ష్మి, పార్వతి, స్నేహ, మీనా, ప్రియదర్శిని, శిరీష, ప్రమీల, ఇంటరాక్ట్ క్లబ్ సెక్రటరీ డి.హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసమే నీటిభద్రత : ఎమ్మెల్యే కూన



బూర్జ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : రైతుల పంట పొలాలకు సాగునీరు అందించి వారికి మేలు చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే, పి యు సి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం బూర్జ మండలంలోని కాలపర్తి పంచాయతీ పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల వనరుల శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాకరంగా చేపట్టిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేసే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా జూలై 26వ తేదీ వరకు వంద రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మార్క్ ఫెడ్ స్టేట్ డైరెక్టర్ అన్నెపు రామకృష్ణ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు, బూర్జ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బగాది శ్రీరామ్ మూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు పీరుకట్ల ప్రభాకర్ రావు, పేరుకట్ల సీత బాబు, నీటి వనరుల శాఖ అధికారులు జె. ఈ దాలయ్య, తహసిల్దార్ పద్మావతి ఎంపీడీవో తిరుపతిరావు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో మే 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, రాజీకి అనుకూలమైన కేసులు పరిష్కరించుకోవాలని, రాజీయే రాజమార్గం అని జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిణి సోమవారం తెలిపారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని, ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని, రాజీయే రాజమార్గమని, రాజీకి వీలైనన్ని ఎక్కువ కేసులును జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఆమె తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్ట ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని ఆమె తెలియజేశారు.

## ఐటీడీఏ ప్రజాగ్రీవెన్స్‌కు 11 వినతులు



సీతంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : సీతంపేట ఐటిడిఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్‌కు 11 వినతులు వచ్చినట్లు ఏపీవో జి.చిన్నబాబు తెలిపారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి. ప్రాజెక్టు ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ పి.నారాయుడు జిసిసి డివిజనల్ మేనేజర్ దాసరి కృష్ణ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే



పాతపట్నం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో గల ఎర్ర చెరువు వద్ద ప్రభుత్వ ఆదేశాలతో సోమవారం జల వనరుల శాఖ నిర్వహించిన నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీటి భద్రత, రైతుల కొరకు చేపట్టిన ఈ బృహత్తర యజ్ఞంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పజలందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఆర్. వెంకటరా మన్, మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నీటి సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



రణస్థలం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బీజేపీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రజా సంక్షేమానికి ఆపార్టీ కట్టుబడి ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జీరు గురునాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని నారువ గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో సోమవారం బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలోనే సంక్షేమ పాలన సాధ్యమని అందువలన పార్టీ శ్రేణులంతా బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు దారపు శ్రీను, నిద్రబంగి రాము, నిద్రబంగి ఆదినారాయణ, నిద్రబంగి సుందరరావు, నిద్రబంగి కేశవ, బాకి రాము, కంబపు అప్పలనాయుడు, జీరు రమణ, జీరు గురువులరెడ్డి, జీరు రమేష్, నిద్రబంగి రాజారావు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం నీట సంరక్షణ మనందరి బాధ్యత : అచ్చెన్న



సంతబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం రైతన్న భరోసా కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. మండలంలోని నౌపడ పోర్టు నిర్వాసితుల కాలనీ వద్ద నీటి భద్రత సాగు నీటి సంఘాల భాద్యత కార్యక్రమంకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సాగునీటి సంఘాలు సమర్థవంతంగా పని చేస్తే రైతులకు మెరుగైన నీటి పంపిణీ సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనుల్లో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయని మంత్రి ఆరోపిం చారు. దీనివల్ల రైతులకు నీరు రాక నానా ఇబ్బందులు పడ్డారని, కుటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు సకాలంలో వంశధార నీరు సరఫరా చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. నీటి భద్రత, నీటి సంఘాల బాధ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో కృష్ణమూర్తి, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ శాఖాధికారులు, టీడీపీ మండల అధ్యక్షులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి, మాజీ అధ్యక్షులు జీరు భీమరావు, మాజీ పిఎసియస్ అధ్యక్షులు అట్టాడ రామ్ ప్రసాద్, పిఎసియస్ అధ్యక్షులు కూచెట్టి కాంతారావు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



మెళియాపుట్టి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : మండలంలోని జాడపల్లి గ్రామంలో 110వ బూత్‌లో మండల ఉపాధ్యక్షులు వైశ్యరాజు శ్రీనివాస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ సీనియర్ నాయకులు డాక్టర్ సలానా శరత్ కుమార్ మాట్లాడుతూ దేశం ముందు పార్టీ తర్వాత వ్యక్తి చివరికి అనే నినాదంతో అంత్యోదయ లక్ష్యాలతో పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ప్రపంచంలోనే అగ్ర నాయకుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో సుస్థిరమైన పరిపాలన జరుగుతుందని కొనియాడారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కూడా మన ఊరు మన జెండా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని బిజెపిని బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సలానా రాఘవరావు, వనజంగి రమేష్, నక్క వెంకటరావు, తాడేల భూపతి, పోలాకి మురళి, భోగేశ్వరరావు, శశి, లోడగల శ్రీను, బొచ్చు పాపారావు మరియు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న దోనుబాయి ప్రధాన రహదారి

### పట్టించుకోని అధికారులు



సీతంపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే దోను భాయ్ సీతంపేట ప్రధాన రహదారి చెరువును తలపిస్తుంది. కనీసం రహదారులు భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గుంతల మయంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ ఆ దిశగా అమలు జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎస్ ఘాటి సమీపంలో ఘాట్ రోడ్డు మధ్యలో పెద్ద గుంత ఏర్పడింది. నిత్యం ఈ గుంతలో నీరు నిల్వ ఉండడం వలన తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గతంలో అనేకసార్లు ఆర్ అండ్ బి అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి ప్రయోజనం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతల మయంగా మారిన రహదారి మరమ్మత్తులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్



రణస్థలం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా ఎదుగుతుందని, దేశాభివృద్ధి కేవలం భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రం జే ఆర్ పురంలో నిర్వహించిన బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కుటుంబ వారసత్వ రాజకీయాలకు విరుద్ధమని, సామాన్య కార్యకర్తకు కూడా సముచిత స్థానం కల్పించే ఏకైక ప్రజాస్వామ్య పార్టీ అని కొనియాడారు.16 కోట్ల మంది సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా బీజేపీ అవతరించిందని ఆయన పేర్కొన్నారు. అవినీతిలో కాంగ్రెస్ ప్రథమ స్థానంలో నిలిచిందని, దేశాన్ని పేదరికంలోకి నెట్టిందని ఆయన ఆరోపించారు. ఇందుకు విరుద్ధంగా గత 12 ఏళ్ల ఎన్డీయే పాలనలో మోదీ నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది, బాధ్యతాయుతమైన జవాబుదారీతనం కలిగిన ప్రభుత్వాన్ని చూస్తున్నామని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని వికసిత భారత్ గా తీర్చిదిద్ది, ప్రపంచానికి విశ్వగురువుగా పరిచయం చేయడమే బీజేపీ ప్రధాన కర్తవ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీజేపీ నాయకులు పైడి వేణుగోపాలం, సిరిపురపు తేజేశ్వరరావు, పైడి సింధూర, పోకతోట సింహాచలం, యువ నాయకులు తేజబాబు, చౌదరి బాబ్జి, జనసేన ఇంచార్జ్ డాక్టర్ విశ్వక్సేన్, టీడీపీ మండల అధ్యక్షులు బెందు మల్లేశ్వరరావు, కుమారాపు రవికుమార్, బీజేపీ లావేరు మండల అధ్యక్షులు లుకలాపు అప్పలనాయుడు, మహంతి అనంత్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలల భద్రతే శక్తి టీమ్ లక్ష్యం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : బాలబాలికల స్వీయ రక్షణపై విద్యార్థులకు భద్రతా చిట్కాలు అందించడమే శక్తి టీం ముఖ్య ఉద్దేశమని టెక్కలి డివిజన్ శక్తిటీం సభ్యులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీవి జ్ఞాన్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హెల్ప్ నెంబర్ల గురించి వివరించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి, మైనర్లు వాహనాలు నడపడం నేరమని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనంనడపడం ఎంత ప్రమాదకరమో విద్యార్థులకు వివరించారు. వేధింపులు, గృహహింస, పోక్సో కేసులపై కూడా అవగాహన కల్పిస్తూ, ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు ఎం.గిరిధర్, డి.శ్రీనివాసరావు, కె.చామంతి, కోచింగ్ సెంటర్ నిర్వహకులు ఎన్.జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశు బీమా సొమ్ము అందజేత



కంచిలి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : శ్రీరాంపురం ఎంపిఏసి బెందళం చిరంజీవికి పాడి పశు భీమా సొమ్ము 34000 రూపాయలు నామినీకి విశాఖ డెయిరీ సూపర్ వైజర్ నాయుడు, డాక్టర్ పవన్ అందించారు.

## ఉన్నత చదువులకు పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్యారాణి



జలుమూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : జలుమూరు పీహెచ్సీ వైద్యాధికారిణి సంధ్యారాణి పీజీ చదువు కొరకు వెళ్తున్న సందర్భంగా వైద్య సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించారు. వైద్యాధికారిణి సుజాత మాట్లాడుతూ మనం చేసిన సేవలకు గుర్తింపు వస్తుందని ఆమెను కొనియాడుతూ సత్కరించారు. వైద్యాధికారిణి సంధ్యారాణి స్థానంలో కొత్తగా జలుమూరు వైద్యాధికారిణిగా ఎస్.అహల్య బాధ్యతలు చేపట్టారు. సంధ్యారాణిను పలువురు వైద్యాధికారులు, సిబ్బంది ప్రశంసించారు. అనతి కాలంలోనే మంచి సేవలు సంధ్యారాణి అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గుప్పెడుపేట వైద్యాధికారి సుధీర్, నిమ్మడ వైద్యాధికారులు సురేష్, నితిన్, జలుమూరు సిహెచ్ఓ పద్మావతి, పీహెచ్ యన్.పద్మావతి, హెచ్ ఎస్ చిన్నరాజులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సీనియర్ అడ్వకేట్ జీవరత్నంకు ఘన నివాళి



పాతపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ప్రముఖ న్యాయవాది లింగాల జీవరత్నం (88) మృతి పట్ల పాతపట్నం బార్ అసోసియేషన్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సోమవారం సంతాపం వ్యక్తం చేశారు. ముందుగా కోర్టు హాల్‌లో మేజిస్ట్రేట్ రోషిణి ఆధ్వర్యంలో న్యాయవాదులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, జీవరత్నం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం బార్ రూమ్‌లో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ న్యాయవాదులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. లింగాల జీవరత్నం తన సుదీర్ఘ న్యాయవాద వృత్తిలో ఎంతో క్రమశిక్షణతో మెలిగేవారని, విధి నిర్వహణలో ఆయన కనబరిచిన నిబద్ధత నేటి యువ న్యాయవాదులకు ఆదర్శప్రాయం అని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, యు.దాలయ్య, ఎం.రమణ, సీనియర్ అడ్వకేట్స్ వి.తిరుపతిరావు, ఏజీపీ సత్యనారాయణ, సూర్యం, ప్రకాష్, చిరంజీవి, రామ్మోహన్, బార్ సభ్యులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## జీఎంఆర్ఐటీ కళాశాలలో పరీక్షల పేరుతో ఫీజుల దోపిడీని ఆపాలి



రాజాం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : రాజాంలో గల జిఎంఆర్ ఐటి కళాశాలలో పరీక్షల పేరుతో అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.రమేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి పేరు గలది పేదలకోసం ప్రారంభించినది అని చెప్పుకునే గ్రంధి మల్లికార్జునరావు జిఎంఆర్ సంస్థల్లో ఒకటైన జిఎంఆర్ ఐటి కళాశాలలో అనేక రూపాల్లో విద్యార్థుల నుండి ముక్కు పిండి మరి ఫీజులు దోపిడి చేసే పరిస్థితి విపరీతంగా పెరిగినది. దీనిలో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సెమిస్టర్ పరీక్షల సందర్భంగా ఫీజులు గుంజుకునేందుకు యాజమాన్యం పకడ్బందీగా ఉంది. గత ప్రభుత్వం విద్యార్థుల ఖాతాల్లో ఫీజు రియంబర్స్మెంట్ వేస్తాము అది కళాశాల చెల్లించండి అని తెలియజేసింది. అనంతరం ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం నేరుగా కళాశాల ఖాతాలోనే ఫీజు రియంబర్స్మెంట్ వేయడం జరుగుతుంది. కావున విద్యార్థులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు, రూపాయి కూడా విద్యార్థి కళాశాలకు కట్టవలసిన పనిలేదని తెలియజేసింది. అయితే గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు ఖాతాల్లో జమ అవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ అలాగే విద్యార్థుల పేరుమీద ప్రభుత్వం మారిన తర్వాత కళాశాల ఖాతాలో పడవలసిన ఫీజు రియింబర్స్మెంట్ పడకపోవడం ఈ పర్యవసానం ఒత్తిడిగా మారి అధిక బారాలను విద్యార్థులపై పడేటట్టు చేస్తుంది. ఇప్పుడు విద్యార్థులు పరీక్షలు రాయాలంటే తప్పనిసరిగా పూర్తి ఫీజును చెల్లించాలని జిఎంఆర్ఐటి కళాశాల యాజమాన్యం విద్యార్థులపై అధిక ఒత్తిడి పెడుతుంది. ఒకవైపు ప్రభుత్వం స్పందించక, ఇంకోవైపు యాజమాన్యాలు ఒత్తిడి పెంచుతుండగా విద్యార్థులు తల్లిదండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టవలసిన పరిస్థితి వస్తుంది. దుర్మార్గంగా విద్యార్థులపై ఫీజులు దోపిడీ చేస్తున్న జిఎంఆర్ ఐటి విద్యా సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల విద్యార్థులు ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని దీనికి ప్రభుత్వం యంత్రాంగమే బాధ్యత పడాల్సి ఉంటుందని తెలియజేశారు.

## చెత్తకు నిప్పు.. ప్రజలకు తప్పని తిప్పలు




సంతకవిటి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : గోవిందపురం గ్రామం నుంచి సేకరించిన చెత్తను గ్రీన్ అంబాసిడర్లు నిర్ణీత కేంద్రానికి తరలించల్సి ఉంది. అయితే వాస్తవానికి ఆ గ్రామం నుంచి తీసుకొచ్చిన చెత్తను రాగోలు చెరువు స్మశాన వాటికలో డంపింగ్ చేసి నిప్పుంటిస్తున్నారు. దీనివల్ల అక్కడి పరిసర ప్రాంతాలు పొగతో కమ్ముకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది పర్యావరణానికి హానికరం, కాలంతో పాటు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అదే పనిని అమలు చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. చెత్త సేకరణ సంపద సృష్టి కేంద్రాన్ని పూర్తిగా పక్కన పెట్టి గాలికి వదిలేయడంతో ప్రభుత్వం ఉద్దేశ్యం నెరవేరడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెత్త నిర్వహణ వ్యవస్థను సక్రమంగా అమలు చేసి, చెత్త సేకరణ సంపద సృష్టి కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకు రావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి రాజు చొరవ





కొత్తూరు, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న సామాజిక వేత్త, ఎంపీహెచ్ డెవలపర్స్ అధినేత, టీడీపీ యువ నాయకుడు భామిడి రాజు మరోసారి తన చురుకుదనాన్ని ప్రదర్శించారు. శ్రీకాకుళం జిల్లా పరిషత్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఒండ్రుజోల గ్రామానికి చెందిన యువకులతో కలిసి కార్యక్రమానికి హాజరైన భామిడి రాజు, ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను వివరంగా తెలియజేశారు. అనంతరం మండల రెవెన్యూ అధికారిని కలిసి, ప్రజల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. తదనంతరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను ఆయన నివాసంలో భామిడి రాజు తన బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సామాజిక, అభివృద్ధి అంశాలపై వారు చర్చించినట్లు సమాచారం. కార్యక్రమంలో ఒండ్రుజోల గ్రామ యువకులు, స్థానిక నాయకులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్కలలో నీటిభద్రత , జలవనరుల సంరక్షణ కార్యక్రమం



కంచిలి, ఏప్రిల్ 6 ప్రభాత వార్త : నీటి భద్రత జలవనరుల సంరక్షణకు 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఎక్కల గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చెరువులు నింపి భూగర్భ జల మట్టాన్ని పెంచడం లక్ష్యంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రతి నీటి బొట్టు కూడా వేస్ట్ చేయకుండా ఏ విధంగా కాపాడుకోవాలని సలహాలు సూచనలు ఇస్తూ చెరువు అభివృద్ధి పట్ల నీటి సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు బాధ్యత తీసుకోవాలని ఇది రైతులకు ఎంతో ఉపయోగకరమని ఉన్నతాధికారులు సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పైల పురుషోత్తంరెడ్డి, మదీనా ప్రదీప్, వాసాల రమేష్ రెడ్డి, పైల సూర్యనారాయణ, పైల రామారావు, బొడ్డ హరిబాబు, పూర్ణ, లక్ష్మినారాయణ, ఎక్కల నీటి సంఘం అధ్యక్షులు బర్ల మోహనరావు, చందు, శివ, దళినాయుడు, లోకనాథం, పంచాయతీ కూటమి కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాశనగర్ కాలనీ వాసులకు సర్టిఫకెట్ల అందజేత



కోటబొమ్మాళి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : స్థానిక మేజరు పంచాయతీ పరిధిలో గల ప్రకాశనగర్ కాలనీలో గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు సోమవారం జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, టీడీపీ మండల అధ్యక్షుడు బోయిన సత్యశ్రీనివాస్ చేతులు మీదుగా లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికేట్లును అందజేశారు. తమకు ఇల్లు ఉన్నప్పటికి ఆ ఇల్లుపై ఎలాంటి హక్కులు లేవని లబ్ధిదారులు ఇటీవల మంత్రి అచ్చెన్నాయుడుకు వివరించటంతో ఆయన రెవెన్యూ అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికేట్లు అందించాలని చెప్పడంతో వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు, కొత్తమ్మతల్లి చైర్మన్ కోరాడ గోవిందరావు, దేశం నేతలు దేవాది సింహాద్రమ్మ, మజ్జి కష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో కురుల జాగ్రత్తలు..



చాలామంది వేసవి కాలంలో చర్మ సంరక్షణ విషయంలో తీసుకున్న జాగ్రత్తలు తీసుకోరు. దాంతో చెమట కారణంగా కుదుళ్లలో సమస్యలు రావడం, ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడం వల్ల మనం ఉపయోగించే ఏసీలు, కూలర్ల వల్ల జుట్టు నిర్జీవమైపోవడం.. అక్కడ జరుగుతాయి. అందుకే ఈ కాలంలో కురుల సంరక్షణ ముఖ్యమే అంటున్నారు నిపుణులు. మరి, వేసవిలో జుట్టు ఆరోగ్యానికి ఉపకరించే కొన్ని హెయిర్ ప్యాక్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..!

**తేనెఆలివ్ నూనె..** పావు కప్పు తేనెను తీసుకొని సన్నని సెగపై గోరువెచ్చగా వేడి చేయాలి. దీనికి పావు కప్పు ఆలివ్ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు అప్లై చేసి వేడి నీటిలో ముంచిన టవల్ను చుట్టుకోవాలి. అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమంలో ఆలివ్ నూనెకి బదులుగా కొబ్బరి నూనెను కూడా వాడవచ్చు. ఈ హెయిర్ ప్యాక్ జుట్టు పొడిబారడాన్ని తగ్గించి మృదువుగా చేస్తుందంటున్నారు నిపుణుల

**ఉసిరితో..!** ఎండ వల్ల జుట్టు పొడిబారడం, చివర్లు చిట్లడం.. లాంటి సమస్యలతో పాటు జుట్టు కూడా ఎక్కువగా రాలుతుంది. ఈక్రమంలో కొన్ని ఉసిరి కాయలను తీసుకుని మెత్తని ముద్దలా చేసుకోవాలి. ఈ ముద్దను కుదుళ్లకు పట్టించి, మృదువుగా రుద్దుకోవాలి.

**మినపప్పుతో..!** అర కిలో మినపప్పుకి ఒక చెంచా మెంతులు కలిపి మెత్తని పొడిలా చేసుకోవాలి. దీనికి అర కప్పు పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేయాలి. ఇది కూడా జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. ◻

# సంతోషానికి శత్రువు ఒత్తిడి



దంపతుల మధ్య స్నేహం, గౌరవం, ఒకరిపై మరొకరికి ప్రేమ ఉంటేనే సంపూర్ణ సంతోషం. బిజీ జీవితాల్లో ఎదురవుతోన్న ఒత్తిళ్లు వీటిపై ప్రభావం చూపుతాయి. అందుకే ఇద్దరూ కలిసి పరిష్కారం దిశగా కృషి చేసే ఒత్తిడి దూదిపింజలా దూరమవు తుంది. లేదంటే అది భార్యాభర్తల మధ్య సంతోషానికి శత్రువుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. దైనందిన జీవితంలో ఉద్యోగం, కుటుంబ బాధ్యతల ఒత్తిడి దంపతు లిద్దరిపైనా ఉంటుంది. దీన్నుంచి తప్పించుకోవాలంటే జీవనశైలిలో మార్పులు తప్పనిసరి. ఆహారం, వ్యాయామం, నిద్ర సరిగా ఉండేలా చూస ుకోవాలి. అప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండగలం. ఎన్ని బరువు బాధ్యతలున్నా.. భార్యాభర్తలు తమకంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. సమస్య వచ్చిన ప్పుడు తప్పు ఎదుటివారిదే అని నిరూపించడానికి ప్రయత్నించ కుండా, పరిష్కారం దిశగా ప్రయత్నించాలి. అప్పుడే ఒకరిపై మరొకరికి పూర్తి భరోసా ఏర్పడుతుంది. ప్రేమ మరింత పెరుగుతుంది.

**ఆకర్షణ ఉండేలా...** భార్యాభర్తల మధ్య ప్రేమ, స్నేహంతోపాటు ఆకర్షణ కూడా ఉండాలి. వివాహమైన కొత్తలో జీవిత భాగస్వామిపై ఉండే ఆకర్షణ తగ్గకుండా చూసుకునే బాధ్యత ఇరువురిపైనా ఉంది. ఒకరి అభిప్రాయాలకు మరొకరు విలువ, గౌరవం ఇవ్వాలి. అప్పుడే మానసి కంగానూ ఒకరికొకరు దగ్గరవగలరు. ఎక్కువగా లోచించడం. బయటి సమస్యలనూ ఇంటికి తేవడం చేయొద్దు. ఆ ఒత్తిడి వల్ల విడుదలయ్యే కార్టిసాల్ హార్మోను ప్రభావం 'సెక్స్ హార్మోన్ల పై పడి దాంపత్య జీవనంపై ఆసక్తి తగ్గుతుంది. దంపతు లిద్దరూ కలిసి అర గంట ధ్యానం, వ్యాయావం చేయండి. ఇది ఇరువు రినీ ద్దగర చేయటమే కాదు ఒత్తిడినీ తరిమేస్తుంది. కలిసి అందమైన, ఆహ్లాదకర మైన ప్రదేశాలకు వెళుతూ ఉంటే మనసూ తేలిక పడుతుంది. ఇద్దరి మధ్య దాంపత్య బంధం బల పడుతుంది. ◻

## చెలి చిట్కా

- మురికిగా వున్న నీరు కలు షితమయిన బలం కాకుండా వాటర్‌ఫిల్టర్ లోని నీటిని త్రాగటం ఆరోగ్యకరం.
- ముత్యాలు ధరించిన తర్వాత చెమటవాసన పోవడానికిమెత్త నిబట్టతో తుడవాలి. ◻

# నీటి వనరులను సంరక్షించుకోవాలి..



వేసవి అనగానే మొదట గుర్తొచ్చేది నీళ్లే! ఈకాలంలో ఏర్పడే ప్రధాన సమస్య నీటి కొరతే మరి, గొంతు తడుపుకోవ డానికి గుక్కెడు నీళ్లకోసం తహతహలాడే పల్లెలకు దేశంలో కొదవే లేదు. నీటి వనరులను సంరక్షి ంచుకోవాల్సి న, ప్రతి బిందువునీ ఒడిసిపట్టుకోవాల్సి న అవసరాన్ని తెలియజేసేవే ఈ అవగాహన కల్పిస్తూ ప్రభుత్వం 'జల మహోత్సవం' పేరుతో ఓడిస్తోంది. దీనికి కేంద్ర బిందువుగా స్త్రీలనే ఏంచుకుంది. ఎఫ్ జల మహోత్సవ్... జాతీయ స్థాయి అవగాహన కార్యక్రమం. నీటి ఆదా, కార్య క్రమం ప్రారంభమైంది. నీటి కరవు అనగానే బారులు తీరుతూ నడుస్తూ వెళ్లేవాళ్లూ, చిన్నచిన్న చెలమల్లోని లోతైన బావుల్లోని నీటిని సేకరించేవాళ్లూ గుర్తిస్తారు కదూ! రెండుచోట్లా కనిపించేది ఆడవాళ్లు, చిన్నపిల్లలే. అంటే ఇంట్లోవాళ్ల దాహం రాలన్నా, ఇతర అవసరాలకైనా ఆమె బిందె పట్టుకుని కదలక తప్పదన్నమాట. ఆ వెళ్లే దూరం ఎక్కువైతే ఒకటి స్థానంలో రెండు మూడు కుండలు చేరతాయి. చాలా చోట్ల దీన్ని మహిళల బాధ్యతగానే చూస్తారు. చాలా వరకు దేశంలోని గ్రామాల పరిస్థితి ఇదే! మగవాళ్లు సంపాదన కోసం వెళతారు. వంట, శుభ్రత ఇలా ఏదైనా నీళ్లతో ముడిపడినదే. కాబట్టి, వాటిని సేకరించాల్సి న బాధ్యత గృహిణుల మీదే పడుతుంది. ఒక సర్వే ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే 76 మంది మహిళలు వేసవిలో నీటి వేటకు బయల్దేరతారు. మామూలుగా అయినా ఇంటికి సరఫరా లేక బయటి నుంచి తెచ్చుకునే వాళ్ల సంఖ్య 41 శాతం పైమాటే అంటోంది నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే, దీనికోసం వారుకేటాయించే సమయం వారానికి 300 నిమిషాలకు పైనే ఎక్కువ దూరం నడిచే వారి సంగతేంటో ఆలోచించండి. శారీరక ఇబ్బందులతోపాఉ రక్షణ సమస్యలు. ఈ క్రమంలో తల్లులకు సాయంగా, చూసుకునేవాళ్లు లేక వెంట వెళ్తూ స్కూలు మానేసే పిల్లలూ ఎక్కువే. ఏంటి దీని లక్ష ్యం?

వనరులను సరిగా వినియోగించుకోవడం, అందరికీ తాగునీరు అందేలా చేయడం వంటి వాటిపై అవగాహన కల్పిస్తారు. గ్రామీణ, పట్టణ, రాష్ట్రస్థాయిల్లో నీటి పరిరక్షణపై ప్రత్యేక మీటింగ్‌లు నిర్వహించడం, శిక్షణనివ్వడం వంటివి చేస్తారు. నీటి సమస్య ప్రధానంగా ఆడవాళ్లకే. కాబట్టి, ఆ కష్టాలు తెలిసిన వాళ్లకే ప్రాధాన్యమివ్వాలి అనుకుంది ప్రభుత్వం. కాబట్టే, మహిళా మహోత్సవ్న ప్రాధాన్యతగా తీసుకొచ్చింది. అంతేకాదు, దీనిద్వారా మహిళా సాధికారతని పెంచాలను కుంది. అందుకే, నీటి నాణ్యతను తనిఖీ చేయడం, గ్రామీణ నీటి కమిటీలు, నీటి వనరుల నిర్వహణ బాధ్యతలనీరు వాళ్లకే అప్పగిస్తున్నారు. దీనివల్ల ఇవన్నీ సక్రమంగా జరుగుతాయన్న ఆలోచన ఒక కారణమైతే... మహిళల్లో ఆత్మవిశ్వాసం, నిర్ణయాధికారం పెరుగుతాయన్నది మరో కారణం. ◻

# దైవాన్ని చేరాలంటే..

సాధకులు సదా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నిస్తారు. ఇతరులు ఏవైనా ఇబ్బంది కలిగించినా సహనం చూపి ఔదార్యాన్నీ, ఔన్నత్యాన్నీ చాటుకుంటారు. ముఖ్యంగా ఈర్ష్య, ద్వేషాలు మనిషినిదిగజారుస్తాయి. ఉద్వేగ స్థితిలో మనసు మాట విన్నామంటే పిల్లవాడు చెప్పిన సలహా పండితుడు పాటించినట్లుంటుంది. 18 క్షణాలు పాటు ఆలోచనారహిత స్థితని సాధిస్తే ఆత్మజ్ఞానం సిద్ధించినట్లే అన్నాడో ఆధ్యాత్మికవేత్త. అదంత సులభం కాదు మరి. అందుకెంతో సాధన అవసరం. కోపతాపాలు శరీరంతోపాటు మనసునూ ప్రభావితం చేస్తాయి. కోపం, కామం విశ్వామిత్రుణ్ణి సైతం సాధనలో ఆటంకపరిచాయి. వందల సంవత్సరాల కఠోర తపస్సు నిరుప యోగమైంది. బ్రహ్మ ప్రత్యక్షమై నబ్రహ్మర్షిత్వం ఇచ్చినా వశిష్ఠుడే చెప్పాలని పట్టుపట్టాడు. అంటే అక్కడ తనస్సు నిరుపయోగమైంది. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వం ఇచ్చినా వశిష్ఠుడే చెప్పాలని పట్టు పట్టాడు. అంటే అక్కడ అహం అంగీకరించలేదు. తీవ్ర తపస్సువల్ల లోకానికి ముప్పు వాటిల్లుతుందని వశిష్ఠుడు వచ్చి చెబితే అప్పుడు తపస్సు విరమించాడు. విజయ గర్వితుడయ్యాడు. తర్వాత నిజానిజాలు గ్రహించి తనకున్నా అతడే గొప్పవాడని తెలుసుకున్నారు. ఎదుటివారి సంపద, పదవి, గౌరవాలు చూస్తే ఈర్ష్య కలుగుతుంటుంది. రాజసూయ యాగంతో పాండవులకు లభించిన సంపద, గౌరవాలు చూసి అసూయ చెందిన దుర్యోధనుడు వైరానికి దిగడంతో కురుక్షేత్రసంగ్రామం సంభవించింది. వినాశనానికి దారితీసే అసూయను తృప్తితో, అశాంతి కలిగించే ద్వేషాన్ని ప్రేమతో జయించాలి. ప్రేమ శత్రువులను కూడా మిత్రులుగా మారుస్తుంది. సుఖాలకు ఆనందం, దుఃఖాలకు విచారం సాధకుడికికూడదు. అవి ద్వితీత స్థితి వస్తేనే సాధకుడి ప్రయాణం గాడిలో పడినట్లవు తుంది. అలాగే పుట్టుకను మరణం వెంటాడుతుందనే ఆలోచన భయాన్ని కలిగిస్తుంది . అది సహజమని అర్థం చేసుకొని ఆధ్యాత్మికంగా పురోగమిస్తే ప్రేమ, సహనం, కరుణ శాంతి లభిస్తాయి. జీవుడు ఒకరేనన్న భావన ఏర్పడాలి. ఆ అద్వైతంలోంచి సర్వవ్యాపకత్వం వస్తుంది దగ్గరకు చేరుస్తుంది. ◻

# బరువు తగ్గించే పైనాపిల్ టీ ..



చాలామంది మహిళలను వేధించే సమస్యల్లో బెల్లీ ఫ్యాట్ ఒకటి. అనేక అనారోగ్యాలకు హేతువైన ఆ సమస్యను తొలగించుకోవాలన ుకుంటున్నారా! అయితే ఈ పండు టీని ప్రయత్నించండి. ముందుగా అనాసపండును తీసుకుని శుభ్రంగా కడిగి ముక్కలుగాకట్ చేసుకోవాలి. ఓ గిన్నెలో సరిపడా నీళ్లు తీసుకుని అందులో పైనాపిల్ ముక్కలతోపాటు ఓ చిన్న అల్లం ముక్క వేసి ఉడికించండి. ఆ తర్వాత కొంచెం బ్రౌన్ షుగర్, దాల్చిన చెక్క, లవంగాలు, వెనిలా ఎసెన్స్ వేసి మీడియం మంటమీద మరికొద్దిసేపు కాచి ఓ కప్పులోకి వడకట్టుకుంటే సరి. పైనాపిల్ టీ తయారైనట్లే. ఈ టీ నేచురల్ ఎనర్జీ డ్రింక్‌గా పనిచేస్తుంది. ఇందులోని విటమిన్ సి ప్రొటీన్ విచ్ఛిన్నంలో సాయపడి శక్తిని అందిస్తుంది. ఇందులోని పోషకాలూ, పీచూ అన్నీ కలిసి రక్తంలో గ్లూకోజ్ స్థాయుల్ని నియంత్రి స్తాయి. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించుకోవాలంటే ఈ పైనాపిల్ టీని రోజూ తీసుకోండి. పైనాపిల్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు ఒత్తిడితో పోరాడి గుండె జబ్బులు రాకుండా చేస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. అంతేకాదు కెలొరీలు కూడా తక్కువగా ఉంటాయి. కాబట్టి పొట్ట భాగంలోని కొవ్వుని తగ్గించడంలో ఇది సాయపడుతుంది. ◻

# నేలపై పడుకుంటే ప్రయోజనం

పనులన్నీ పూర్తయ్యాయి. ఒళ్లంతా అలసిపోయినా నిద్ర మాత్రం దరిచేరదు. పని భారంతో తెలియని కోపం, విసుగు. ఎవరితోనూ గొడవలేదు, బాధపడే సంఘటనలూ జరగలేదు.. అయినా మనసు భారంగా తోస్తుంది. మనకీ లక్షణాలు తరచూ కనిపించేవే కదూ! అలాంట ప్పుడు నేలపై పడుకుని చూడమంటున్నారు నిపుణులు.

ఎందుకంటే.. యోగా చేసేవారికే కాదు, చేయనివారికీ పరిచయమున్న ఆసనం.. శవాసనం. నేలమీద వెల్లకిలా పడుకొని, చేతులు, కాళ్లను దూరంగా ఉంచడమే! ఎంత సులువైన ఆసనమో కదా! ఇది కండరాల మధ్య ఉన్న ఒత్తిడిని తగ్గించేస్తుంది. అంతెందుకు నేల ఎంత గట్టిగా ఉంటుంది! పడు కోవడా నికి ఒకింత కష్టమే కానీ.. ఆ గట్టిదనం తెలియకుండానే భరోసానిస్తుందట. అందుకే మనసూ శాంతపడుతుంది.



ప్రకృతి చేసే మాయే వేరు. నేలపై పడుకున్న ప్పుడు మనసు ఆ వైబ్రేషన్లను గమనిస్తుం టుందట. తద్వారా దానితో ముడిపడినట్లు భావించి తెలియకుండానే మనసు తేలికపడుతుంది. అంతేకాదు, ఆందోళనలో ఉన్నప్పుడు ఒకసారి నేలమీద పడుకోండి. అసంకల్పిత ప్రతీకారచర్యను శాసించే నాడులు ఒక్కసారిగా ఉ త్తేజితమై, ఒత్తిడి హార్మోన్లను నియంత్రిస్తాయి. దాంతో మనసు కుదుట పడుతుంది. ఒక వస్తువును కూర్చొనో, నిల్చొనో, తెలిసో తెలియకో గమనిస్తూనే ఉంటాం. కింద పడుకొని చూస్తున్నప్పుడు అది మనసుకి కొత్త కణంలో కనిపిస్తుందట. ఆ గమనించే క్రమంలో కూడా ఒత్తిడి దూరమవుతుందట. అందుకే కొత్త ఆలోచనలు రావట్లేదు అనిపించినా, మనసు భారంగాతోచినా, ఒత్తిడి నలిపేస్తున్నా నేల మీద పడుకోమంటున్నారు నిపుణులు. అయితే.. శ్వాసనీ, శరీరంలోని ప్రతి అవయవాన్నీ గమనించుకుంటూ కూడా ఉండగలగాలి మరి. అప్పుడే మరింత ప్రయోజనం. ◻

# తెర

## 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది



"లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ" కాన్సెప్ట్ కొత్తగా ఉంది. ప్రేక్షకులు ఆదరించి సక్సెస్ చేయాలని కోరుకుంటు న్నాను: నిర్మాత దిల్ రాజులవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అందరూ రిలేట్ అయ్యే సినిమా. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఆడియన్స్ చాలా కొత్త కథ ఎక్స్ పీరియన్స్ చేస్తారు: హీరో ప్రదీప్ రంగనాథన్ వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో అలరిస్తున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ హీరోగా, విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో రూపొందిన క్రేజీ లవ్ స్టోరీ"లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించగా, కృతి శెట్టి హీరోయిన్‌గా నటించారు. డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా దిల్ రాజు గారు ఇచ్చిన ఆఫర్ నాకు చాలా నచ్చింది. అయితే ప్రదీప్ హీరోగా ఆయన నిర్మాణంలో సినిమా చేస్తే నేను కచ్చితంగాచేస్తాను. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ప్రదీప్ 'లవ్ టుడే' సినిమా చూసినప్పుడే ఇది తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుందని అనిపించింది. అందుకే తెలుగులో రిలీజ్ చేశాం. హీరో ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ రోజుల్లో మనం ప్రతిదీ గూగుల్ లేదా చాట్ జీపీటీని అడుగుతున్నాం. మన రిలేషన్‌షిప్స్, ఎమోషన్స్, ఆరోగ్యం అన్నింటికీ ఫోన్ మీదే ఆధారపడుతున్నాం. ఎస్.జె. సూర్య మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఏప్రిల్ 10న సినిమా రిలీజ్ అవుతోంది. అనిల్‌గారు థాంక్స్.

## 'గాయపడ్డ సింహాం' గుర్తుండిపోతుంది: జేడీ చక్రవర్తి



'గాయపడ్డ సింహం'లో నేను చేసిన ధర్మ పాత్ర, కమల్ హాసన్ గారు కూడా చేసివుండరు. అంత గొప్ప వేరి యేషన్స్ వున్న క్యారెక్టర్. నా కెరీర్‌లో గుర్తుండి పోతుంది: ప్రెస్ మీట్ లో జేడీ చక్రవర్తి తరుణ్ భాస్కర్ 'గాయపడ్డ సింహం' నుంచి రెట్రో స్టైల్, డార్క్ హ్యూమర్ తో బ్రూటల్ ధర్మగా జేడి చక్రవర్తి గ్లింప్స్ రిలీజ్‌తరుణ్ భాస్కర్ మోడరన్ ఎంటర్‌టైనర్ గాయపడ్డ సింహం అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్‌ను సృష్టిస్తోంది. కొత్త దర్శకుడు కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ పతాకాలపై పవన్ సాదినేని సమర్పణలో కళ్యాణ చక్రవర్తి మంతిన, భాను కిరణ్ ప్రతాప, విజయ్ కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి హీరోయిన్స్. మేకర్స్ ఇప్పుడు మరొక కీలక పాత్ర.. జేడి చక్రవర్తి బ్రూటల్ ధర్మగా పరిచయం చేస్తూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. అతని పేరుకు తగినట్లుగా గ్లింప్స్ చిల్లింగ్, స్టైలిష్ గా వుంది. నల్లటి కళ్లజోడు, బంగారు గొలుసుతో అతని లుక్ హుందాగా, ఆకట్టుకునే రెట్రోగ్యాంగ్‌స్టర్ వైబ్‌ను కలిగిస్తోంది. జేడీ చక్రవర్తి బ్రూటల్ మేకోవర్, ప్రజెన్స్, రెట్రో ఫ్లేర్ 'బ్రూటల్ ధర్మ'ను ప్రత్యేకంగా నిలబెట్టాయి, ఇది సినిమా ప్రధాన హైలైట్‌లలో ఒకటిగా ఖచ్చితంగా ఉంటుంది.

## 'డెకాయిట్' గుర్తుండిపోతుంది: మృణాల్ ఠాకూర్



**కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?**

కథ విన్నప్పుడు సరస్వతి, హరి ఎందుకు డెకాయిట్స్‌గా మారారో అనేది నాకు చాలా ఆసక్తికరంగా అనిపించింది. అది మీరు బిగ్ స్క్రీన్ మీద చూడాలి. ఇది ఒక డిఫరెంట్ లవ్ స్టోరీ. ఈ సినిమాలో రూబారు" పాట ఇప్పటికే పెద్ద హిట్ అయింది.

**సీతారామంలో మీ క్యారెక్టర్‌కు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఇప్పుడు డెకాయిట్ సినిమా ఎలాంటి అనుభవం ఇస్తుంది?**

ఈ సినిమాని శేష్ కోసం థియే టర్‌కు వచ్చి చూడాలని కోరుకుంటు న్నాను.

**సీత క్యారెక్టర్‌కు సరస్వతి క్యారెక్టర్‌కు ఎలాంటి పోలికలు ఉన్నాయి?**

ఈ రెండు పూర్తిగా భిన్నమైన పాత్రలు. సీత లాంటి పాత్రలో నన్ను ఇప్పటికే ఆడియన్స్ చూశారు.

**హిందీ తెలుగులో షూట్ చేయడం గురించి?**

ఈ సినిమా రెండు భాషల్లో షూట్ చేశాం. సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ అన్నీ స్ట్రైట్ తెలుగు సినిమాలు. **అనురాగ్ కశ్యప్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

అనురాగ్ గారు అద్భుతమైన డైరెక్టర్. యాక్టర్‌గా కూడా చాలా వెర్సటైల్. ఈ సినిమాలో ఆయన పెర్ఫార్మెన్స్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది.

**శేష్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

శేష్ గారు స్వయంకృషితో ఎదిగిన స్టార్. అలాంటి సెల్ఫ్‌మేడ్ స్టార్‌తో పనిచేయడం గొప్ప అనుభవం. ఆయన సినిమాకు సంబంధించిన ప్రతి విషయాన్ని చాలా జాగ్రత్తగా చూసుకుం టారు.

**అన్నపూర్ణ స్టూడియోస్ సుప్రియ గారితో సినిమా చేయడం ఎలా అని పించింది?**

సుప్రియ గారు వెరీ నైస్ ప్రొడ్యూసర్. ఒకసారి నేను షూటింగ్ కోసం ముంబై నుంచి హైదరాబాద్ రావాలి.

**ట్రైలర్‌లో ఒక చేజింగ్ సీక్వెన్స్ ఉంది. అందులో మీరు డ్రైవింగ్ చేశారు... ఆ అనుభవం?**

నాకు డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం. మా ఇంట్లో కార్ డ్రైవ్ చేసిన మొదటి అమ్మాయి నేనే. యాక్షన్ సినిమాలు నాకు చాలా ఇష్టం. ఈ సినిమాలో అలాంటి యాక్షన్ చేసే అవకాశం దొరికింది.

**షూటింగ్ ఎక్స్ పీరియన్స్?**

ఈ సినిమాకు వర్క్‌షాప్ కూడా చేశాం. కానీ ఆ విషయాలు ఇప్పుడు చెప్పలేను. ఎక్కువగా అవుట్‌డోర్‌లో షూట్ చేశాం. ముఖ్యంగా రోడ్లపై డ్రైవింగ్ సీక్వెన్స్‌లు చాలా థ్రిల్లింగ్‌గా ఉన్నాయి.

## 'డోంట్ స్లీప్' ఫస్ట్ లుక్



మలయాళ సినిమా తన సహజమైన కథనం, సాంకేతిక నైపుణ్యంతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అగ్రశ్రేణి మలయాళ చిత్రనిర్మాతలు ఇప్పుడు ప్రముఖ తెలుగు స్టార్లతో కలిసి పనిచేస్తున్నారు. 'మిన్నల్ మురళి' ఫేమ్ బాసిల్ జోసెఫ్, అల్లు అర్జున్‌తో ఒక సినిమాకు దర్శకత్వం వహించడానికి సిద్ధమవుతుండగా, 'కిష్కింధ కాండం', 'ఏకో' చిత్రాలతో పేరుగాంచిన దిన్‌జీత్ అయ్యతన్, ప్రభాస్‌తో ఒక ప్రాజెక్ట్‌కు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తెలుగులో యూనిక్ సైకలాజికల్ థ్రిల్లర్ వస్తోంది. గతంలో మలయాళతమిళ ద్విభాషా థ్రిల్లర్ మమ్ముట్టి 'స్ట్రీట్ లైట్స్'కి దర్శకత్వం వహించిన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్, ఇప్పుడు ఖిచౌర్య పాతంఖిలో ఆకట్టుకున్న ఇంద్ర రామ్ హీరోగా నటి స్తున్న ఈ కొత్త చిత్రంతో తెలుగులో దర్శకుడిగా అరంగేట్రం చేస్తున్నారు. వి. చూడామణి ఈ చిత్రాన్ని వి డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2 గా నిర్మిస్తున్నారు. ఈరోజు, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించారు. 'డోంట్ స్లీప్' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో వస్తున్న ఈ సైకలాజికల్ థ్రిల్లర్, "The longer you sleep, the closer he gets" అనే ట్యాగ్‌లైన్ క్యురియాసిటీని పెంచింది. ఫస్ట్‌లుక్ పోస్టర్ లో రవీంద్ర విజయ్ పాత్ర, తుపాకీతో మంచు పర్వతాల మీదుగా ఇంద్ర రామ్‌ను వెంబడిస్తుండగా, ముందు భాగంలో హీరో కళ్ళు మూసుకుని, నుదుటిపై కట్టుతో కనిపించడం ఆసక్తికరంగా ఉంది.

## 'మైసా' రష్మిక బర్త్ డే స్పెషల్



నేషనల్ క్రష్ రష్మిక లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మైసా. దర్శకుడు రవీంద్ర పుల్లే దర్శకత్వంలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆకట్టుకున్న టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌లు, టీజర్ తో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. రష్మిక పుట్టినరోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్‌లో రష్మిక గాయాలతో నిండిన, యుద్ధం చేసినట్లుగా కనిపించే లుక్‌లో కనిపిస్తోంది. ఆమె ముఖం మీద మట్టి, పొగ, రక్తపు మరకలు కనిపిస్తుండగా, ముక్కు, చెంపలు, నుదుటిపై ఉన్న గాయాలు ఆమె పాత్ర ఎదుర్కొన్న క్రూరత్వాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. అయినప్పటికీ, ఆమె కళ్లలో కనిపించే ఆగ్రహం, తీవ్రత మాత్రం ఏమాత్రం తగ్గలేదు. ఆ పాత్రకు అవసరమైన రా ఫెరోసిటీని అద్భుతంగా ప్రతిబింబిస్తోంది. గొండ్ తెగల సాంస్కృతిక నేపథ్యంతో తెరకెక్కుతున్న 'మైసా" సినిమాలో రష్మికను ఇప్పటివరకు ఎప్పుడూ చూడని విధంగా, ఓ శక్తివంతమైన గొండ్ మహిళగా కనిపించనున్నారు. ఎమోషన్స్, హైఆక్టేన్ యాక్షన్ మేళవింపుతో, ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో భారీగా తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేష్ కీలక పాత్రలలో నటిస్తున్నారు.

## 'వంద దేవుళ్ళు' టీజర్ విడుదల



బిచ్చగాడు లాంటి బ్లాక్ బస్టర్ తరువాత మల్టీ టాలెంటెడ్ విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కాంబోలో మళ్లీ"వంద దేవుళ్ళు అనే సినిమా రూపుదిద్దు కుంరూపు దిదుకుంటుంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, పాటలు అందరిలోనూ సినిమాపై బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇక తాజాగా"వంద దేవుళ్ళు మూవీ నుంచి టీజర్‌ను రిలీజ్ చేశారు. ఈ టీజర్‌ను గమనిస్తే ఏదో ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ చుట్టూ కథ తిరుగుతున్నట్టుగా అనిపిస్తుంది. అసలు ఆ చుక్క ఏంటి? ఊర్లో ఏం జరిగింది? ఊరి ప్రజలు దేని గురించి మాట్లాడుకుంటు న్నారు? ఏ పని చేస్తే పరువు పోయింది? అసలు అందరూ ఏ విషయం గురించి మాట్లాడుకుంటు న్నారు? అనే ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసేలా టీజర్‌ను కట్ చేశారు. ఇక ఈ టీజర్‌లో అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకునే అంశాలున్నాయని అర్థం అవుతోంది. మాస్, యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్నింటిని కలగలపి ఓ అద్భుతమైన సెంటిమెంట్‌తో"వంద దేవుళ్ళు తెర కెక్కించా రని స్పష్టంగా తెలుస్తోంది.

## రైతుల అభ్యున్నతికి సాగునీటి సంఘాల పాత్ర కీలకం : రవిశేఖర్



నెల్లిమర్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : రైతుల అభివృద్ధికి సాగునీటి సంఘాల పాత్ర ఎంతో కీలకమని టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశంకర్ అన్నారు. మండలంలోని సతివాడలో సోమవారం నిర్వహించిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత" కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రవిశేఖర్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి సాగునీటి సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, భద్రపరచడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడాలని సూచించారు. రైతులు సమన్వయంతో పని చేస్తూ నీటి పంపిణీని సముచితంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా సాగునీటి సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, తెలుగు యువత మండల కమిటీ అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు, రెల్లి వెంకటేష్, కెల్ల వెంకటరమణ, కంచి నాయుడు, ఎంపీడీవో కే. రామకృష్ణ రాజు, ఉపాధి హామీ పథకం ఏపీఓ చప్పా రామారావు నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ పథకం వేతనదారులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్/ డిజిటల్ అరెస్టుల నియంత్రణపై అవగాహన



రామభద్రపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : సైబర్ నేరాలు/ డిజిటల్ అరెస్టులు వంటి మోసాలు బారిన పడకుండా ఉండడానికి రాంబద్రపురం పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వివిధ నేరల పై యువత అవగాహన పెంచుకొని నేరములను జరగకుండా నిరోధించాలని అన్నారు, మీరు మీ సొంత జ్ఞానంతో నేరలను అదుపు చేస్తే మీ తల్లితండ్రులకు ప్రజలకు మంచి చేకూర్చే వారు అవుతారు అని అన్నారు. సైబర్ మోసగాళ్లు మీ పేరు మీద పార్సలు ఉన్నదని అందుల డ్రగ్స్ ఉన్నాయని లేదా మీ ఆధార్ కార్డుతో పార్సెల్ బుక్ అయిందని ముంబై/ బెంగళూరు ఎయిర్ పోర్ట్ నుంచి పోలీస్ అధికారులమని చెప్పి ఫోన్ చేస్తున్నామని నమ్మించి ఆన్లైన్లో మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాము అని, మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులన్నీ కూడా తనిఖీ చేయాలి, తనిఖీ చేసి సదరు నగదు జెన్యూను ఆ , కాదా తెలుసుకోవాలని చెప్పి బాధితుల అకౌంట్ నుండి డబ్బులు సైబర్ నేరస్థుల అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేయించుకుంటున్నట్లు, డిజిటల్ అరెస్టు అనేది చట్టంలో ఎక్కడా లేదని ఆన్లైన్లో అరెస్ట్ అనేది జరగదని సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసాల గురించి వివరించడం జరిగింది. బొబ్బిలి రూరల్ శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

## పిచ్చికుక్కల స్వైరవిహారం... భయాందోళనలో ప్రజలు



చీపురుపల్లి, మార్చి 6, ప్రభాత వార్త : మండలంలోని పేరిపి, రావివలస, ఇటకర్లపల్లి పంచాయతీల పరిధిలో గత వారం రోజులుగా పిచ్చి కుక్కలు స్వైర విహారం చేయడంతో పలువురు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్సలు పొందుతు న్నారు. సోమవారం నాడు పలు గ్రామస్తుల ఫిర్యాదుల మేరకు చీపురుపల్లి మండలం పేరుపి గ్రామానికి చెందిన గోలివెందల శ్రీను అనే వ్యక్తి మొహం పైన పిచ్చికుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలయ్యారు. చీపురుపల్లి ప్రభు త్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సలు అనంతరం ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో విజయనగరం నుండి విశాఖపట్నం కేజీహెచ్చుకు వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన గోలివెందల సత్యవతి, కరణం సత్తెమ్మ, చందక అప్పన్న అనే వృద్ధినితోపాటు తొత్తర జయశ్రీ అనే బాలిక పైన కూడా పిచ్చికుక్కల దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలై చికిత్సలు పొందుతున్నారు. అదేవిధంగా ఇటకర్లపల్లి గ్రామానికి చెందిన గొర్ల బుజ్జి అనే వ్యక్తి కూడా కుక్కల దాడిలో గాయపడ్డారు. గాయపడ్డ వారంతా చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సలు నిర్వహించుకొని డాక్టర్ల సలహాల మేరకు వైద్య సహాయం అందుకుంటున్నారు. మండలంలోని పేరు పి. రావివలస పంచాయతీ కార్యదర్శులను వివరణ కోరగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని వివరించారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చీపురుపల్లికి స్వర్ణం



చీపురుపల్లి, మార్చి 6, ప్రభాతవార్త : రాష్ట్ర 13వ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2026లో రెప్‌ఎక్స్ట్రీమ్ జిమ్ క్రీడాకారుడు వైవి దుర్గాప్రసాద్ అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణ పథకాన్ని సాధించారు.విజయనగరం జిల్లా జీఎంఆర్ స్పోర్ట్స్ అరేనాలో జీఎంఆర్ ఐటీ నిర్వహించిన 13వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో చీపురుపల్లికు చెందిన రెప్‌ఎక్స్ట్రీమ్ జిమ్ క్రీడాకారుడు వై.వి. దుర్గాప్రసాద్ అద్భుత ప్రతిభ కనబరిచారు. మాస్టర్1 విభాగంలో 66 కిలోల బరువు కేటగిరీలో మొత్తం 370 కిలోల బరువును లిఫ్ట్ చేసి స్వర్ణపతకాన్ని సాధించి విజేతగా నిలిచారు. జరిగిన ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు మాస్టర్స్ విభాగాల్లో పోటీ పడ్డారు. ఈ పోటీలను విజయనగరం జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట : ఎమ్మెల్యే



పార్వతిపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: పురపాలక సంఘంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పురపాలక సంఘం బెలగాం నారాయణ స్కూల్ వద్ద గల స్మశానవాటికకు రహదారి, ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. పది లక్షల రూపాయల వ్యయంతో స్మశాన అభివృద్ధికి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పురపాలక సంఘంలోని 30 వార్డుల్లో ప్రజలకు అవస రమైన సౌకర్యాలు అన్నిటినీ దశల వారీగా కల్పిస్తామన్నారు. పట్నంలో కాలువల లేని ప్రాంతాల్లో 15 కోట్ల రూపాయలతో 22 కిలోమీటర్ల కాలువల నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నరన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ పావని, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలపై 15న పాదయాత్ర



నెల్లిమర్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : తమ సమస్యలు పరిష్కారం డిమాండ్ చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటికి మే 15న పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు సమగ్రశిక్షా ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఏంఈఓ కార్యాలయం వద్ద పాదయాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సమగ్రశిక్షా జేఏసీ రాష్ట్ర నాయకులు ఆరికతోట రామకృష్ణ మాట్లాడుతూ సమగ్రశిక్షా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర జేఏసీ పాదయాత్రకు మే 15వ తేదీన పిలుపు నిచ్చిందని తెలియజేశారు. ఈ పాదయాత్ర విజయవాడ ప్రకాశం బ్యారేజ్ నుంచి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటికి ఉంటుందని తెలిపారు. గత 7 సంవత్సరా లుగా సమగ్రశిక్షా ఉద్యోగులకు ఒక్క పైసా కూడా జీతం పెరగలేదని తెలిపారు. అలాగే యువగళం పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీలో భాగంగా సమగ్రశిక్షా ఉద్యోగులకు కనీసం ఎంటిఎస్ కూడా కల్పించలేదని తెలియజేశారు. కేవలం జీతం మీదే ఆధారపడ్డ సమగ్రశిక్షా ఉద్యోగులకు ఎలాంటి భృతి కల్పించలేదని, వయసు దాటిన ఉద్యోగులకు ఖాళీ చేతులతోనే సాగనంపుతున్నారని, అలాగే సర్వీసులో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబానికి కూడా ఎలాంటి భరోసా లేకపోవడం దారుణమని ఆయన వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని విజయనగరం జిల్లాలో పని చేస్తున్న కేజీబీవి ఉద్యోగులతో సహా సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరూ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఎల్డిఎ ఎన్. భారతి, ఎంఐఎస్ ప్రశాంతి, మెసెంజర్ గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ .. నో డ్రైవింగ్



బలిజిపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : స్థానిక పోలీస్ శాఖ ఎస్సై వై.సింహాచలం సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్వతీ పురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్‌వి మాధ వరెడ్డి ఆదేశాల మేరకు రోడ్డుపైన ప్రయాణం చేసే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. కావున వాహనదారులకు అవగాహన కల్పిస్తూ నో హెల్మెట్ నో డ్రైవింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దీనిపై గోడ పత్రికలు కూడా విడుదల చేయడం జరిగింది.

## బిల్లుల చెల్లింపుల్లో కార్యదర్శి నిర్లక్ష్యం



బలిజిపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బలిజిపేట పంచాయతీ పనులు పూర్తిచేసిన బిల్లులు కానీ వైనం సెక్రటరీ వైఫల్యం సర్పంచ్ రాగలత బలిజిపేట గ్రామంలో 2025 జూన్ నుంచి ఇప్పటివరకు బిల్లులు పెండింగ్ ఉండిపోయాయి .. దీనికి కారణం సెక్రటరీ వైఫల్యమని బలిజిపేట గ్రామ సర్పంచ్ బండారు రాగలత తెలిపారు. గ్రామంలో సుమారు 2 2 వర్కులు పలు గ్రామ అభివృద్ధికి సుమారు 55 లక్షల రూపాయలు పంచాయతీ తీర్మానం ప్రకారం పనులు నిర్వహించగా అవి ఎప్పటికీ కూడా రికార్డు చేయలేని పూర్తిగా రికార్డ్ అయినవి కూడా బిల్లు చేయకుండా ఉండిపోయావని సోమవారం స్థానిక మండల పరిషత్ అధికారికి పని వివరములు, మూల్యముతో కలిపి ఒక వినతి పత్రాన్ని ఎంపీడీవో కృష్ణవేణికి సర్పంచ్ బండారు రాగలత అందజేశారు. తమరు గ్రామంలో పనులను పరిశీలించి త్వరితగతన బిల్లులు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో వేడుకున్నారు.

## ముక్తేశ్వర స్వామి సన్నిధిలో మంత్రి సంధ్యారాణి



పాచిపెంట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : గత నెలలో మండలంలో మోసూరు గ్రామంలో (నూతనంగా ప్రతిష్ట చేసినశివాలయం) ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారము రాష్ట్ర గిరిజన సంక్షేమ , స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్మాణము కొరకు అహర్నిశలు కృషిచేసిన చల్ల కనక బాబు ఆహ్వానం మేరకు మంత్రి ముక్తేశ్వర స్వామి ఆలయ దర్శనానికి విచ్చేసిన మంత్రి సంధ్యారానికి గ్రామస్తులు స్వాగతం పలికారు. ముక్తేశ్వర స్వామి దర్శించుకున్న మంత్రికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి దంపతులు స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించి స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. అనంతరం సాలూరు నియోజకవర్గ ప్రజానీకం మరియు ఆయురారోగ్య సుఖసంతోషాలు కల్పించమని ఆ నీలకంఠుని ప్రార్థించారు. ఉత్తరాంధ్రలో ఏకైక ఆలయం మోసూరు ముక్తేశ్వర స్వామి ఆలయంలో కంచు నందీశ్వరుని విగ్రహం ప్రతిష్టచేయడం విశేషం ఈ ఆలయం యొక్క ప్రత్యేకత అని వేద పండితులు చెప్పినట్లు ఆలయ నిర్మాణ నిర్వాహకులు మరియు టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు చల్ల కనక బాబు మంత్రికి వివరించారు, భక్తులు కోరికలు కంచు నందీశ్వర స్వామి చెవిలో భక్తులు కోరికలు చెప్పినట్లయితే ఆ కోరికలు నెరవేరుతాయి అని పూర్వీకుల మాటనీ తెలిపారు. మంత్రి వెంట పాచిపెంట టిడిపి అధ్యక్షులు జి. యుగంధర్, ఏఎంసి చైర్మన్ ముఖి సూర్యనారాయణ సాలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు నిమ్మది చిట్టి, రూరల్ టిడిపి అధ్యక్షుడు ఆముదాల పరమేశ్వరరావు ఏఎంసి డైరెక్టర్ పి నర్సింగరావు, మోసూరు పిఏసిఎస్ అధ్యక్షులు సింహాచలం కర్రీవలస టిడిపి యువ నాయకుడు గంట భాస్కరరావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరునే కొనసాగించాలి

దత్తిరాజేరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును కొనసాగించి జిరాంజి చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు అన్నారు. సోమవారం చుక్క పేట గుచ్చిమి పెదమానాపురం గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులును కలిసి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ ఈనెల పది నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్ల పల్లి వరకు జరిగే పాదయాత్రకు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు బండ్లపల్లిలో జరిగే భారీ బహిరంగ సభకు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దాని స్థానంలో ఎలాంటి హక్కులు లేనటువంటి వి.బి జిరాంజీ పథకాన్ని తీసుకువచ్చి కూలీలు పొట్ట కొట్టారని ఆయన విమర్శించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం వాటా 90 శాతం భరించి రాష్ట్రం 10 మాత్రమే భరించేదని ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40 వాటాను కేంద్రం అప్పజెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేసే ప్రమాదం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం ఒకవైపు కార్పొరేట్లకు ఊడగం చేస్తూ వారి ఆస్తులు పెంచుతూ మరోవైపు చట్టాలు మార్చి పేదోలు కడుపు కొట్టడానికి పూనుకుందన్నారు. గోకులం షెడ్‌లో నిర్మించుకున్న వారికి చెల్లించవలసిన 300 కోట్లు నిలిచిపోయా అన్నారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వంలో జిల్లా ముందుండాలి : గిరడ



బొబ్బిలి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : క్రియాశీలక సభ్యత్వంలో జనసేన పార్టీ జిల్లా స్థాయిలో ముందు వరుసలో ఉండాలని బొబ్బిలి నియోజకవర్గం జనసేన అధ్యక్షులు గిరడ అప్పలస్వామి పార్టీ కార్యకర్తలు ఉద్దేశించి అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జనసేన క్రియాశీలక సభ్యత్వాలు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిరడ అప్పలస్వామి మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన సమయం దాటేలోగా 7 వేల క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేశామని దానిలో 3000 నేనే సొంతంగా జాయిన్ చేశానని అన్నారు. కార్యకర్తలు క్రియాశీలక సభ్యత్వాలు నమోదులో ఉత్సాహంగా ఉన్నారని ఏప్రిల్ 10వ తేదీ ఫైనల్ డేట్ ఇస్తే ఆ 3000 మందిని కూడా జాయిన్ చేయడానికి మా కార్యకర్తలు కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పైల హరి ఊరు సంతోష్ కుమార్ కిరణ్ కుమార్ రామలక్ష్మి గణేష్ సభ్యత్వాలను నమోదు చేయడంలో అత్యధిక కృషి చేస్తున్నారని అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా నేను దాన్ని పరిష్కరిస్తూ వారందరినీ ముందుకు నడిపిస్తానని అన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో జలసంరక్షణ : ఎమ్మెల్యే



బొబ్బిలి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతో జలసంరక్షణ ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే రంగారావు అన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ 6 నుండి 100 రోజులు పాటు నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. భూగర్భ జలాల పెంపు చెరువులు కాలువల సంరక్షణ నీటి వృధా నివారణలో సుమారు 60 వేలమంది సాగునీటి సంఘాల సభ్యులకు కీలక బాధ్యతలను ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అప్పగించారు. కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి అనంత పురం జిల్లా తాడిపత్రిలో యాడికిలో జరిగిందన్నారు. కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా సీతారాంసాగర్ చుట్టుచెరువు ఎంబన వలస అలజింగ్ దగ్గర చెరువు నందు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు సత్యనారాయణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాలతో రైతులకు మేలు



దత్తిరాజేరు, ఏప్రిల్ 6, ప్రభాత వార్త : సాగునీటి సంఘాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని టిడిపి పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ బోడ సింగిసత్యనారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి సోమవారం దత్త గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం భద్రపరచడం ద్వారా భవిష్యత్తు తరాలకు నీటి కొరత లేకుండా ఉంటుందని సూచించారు. రైతుల సమన్వయంతో పనిచేస్తూ నీటి పంపిణీ సమచితంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా సాగనీటి సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గ్రామస్తులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఏవో శివాజీ డిటి రత్నకుమారి ఇరిగేషన్ ఏఈ ఏపీవో కామేశ్వరరావు వీఆర్వో రాజేష్ శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## జిందాల్ వ్యవహారంలో భారీ అవకతవకలు : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త.. బొడ్డవర ప్రాంతంలో జిందాల్ కంపెనీ తీసుకున్న భూముల విషయంలో జరిగిన అక్రమాలపై స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల పక్షాన నిలబడి తాను చేస్తున్న పోరాటం జిందాల్ ప్రాజెక్టు వల్ల స్థానికంగా కలగబోయే నష్టాలను వివరించారు. జిందాల్ భూ కేటాయింపుల్లో ఎన్నో లోపాలు ఉన్నాయని గత తొమ్మిది నెలల క్రితం వరకు తనకు గానీ ప్రభుత్వానికి గానీ అధికారులకు కూడా తెలియదని అందరూ జిందాల్ మాయలో పడిపోయారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం ఇచ్చిన వివాదాస్పద జీవోలను ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు అమలు చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, కార్పొరేట్ శక్తులకు పాలకులు ఎందుకు సహక రిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. 2008లో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.బినామీల పేరుతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని రెవెన్యూ అధికారులు రికార్డులు సృష్టించడం వల్లనే రైతులకు అన్యాయం జరిగిందని ఆయన పేర్కొన్నారు.రైతుల సమస్యలపై ప్రతి సోమవారం తనను కలుస్తున్నారని, మరియు గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదులు ఇస్తున్నారని, వారి కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఉచిత మెగా వైద్యశిబిరానికి అనూహ్య స్పందన




సాలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఈ నెల 14వ తేది డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని పట్టణ పెద్దవీధి అంబేద్కర్ భవనంలో అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు. సాంబయ్య ఇంకా స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ ఆధ్వర్యంలో మిమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యం తో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.పి.భంజ్ దేవ్ చేతులు మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి అంజలి ఘటించి వైద్య శిబిరం ప్రాంభించారు.ఈ మేరకు మిమ్స్ మెడికల్ వైద్య బృందంతో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అలాగే సుమారు వందమంది రోగులకు అవసరమైన సలహాలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గొంప ప్రకాష్,చిరంజీవిరావు, టి.జయరాజ్,మిమ్స్ హాస్పిటల్ పిఆర్ఓ శ్రీనివాసరావు,డా.మనోజ్, నీలిమ,వంశీ,నారాయణ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## పశు వైద్యాధికారులకు రక్షణ కల్పించాలని నిరసన



గరివిడి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : విధి నిర్వహణలో ఉన్న పశువైద్యులు, పశువైద్యాధికారులు, పశువైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరుతూ గరివిడి పశువైద్య కళాశాల పశువైద్య విద్యార్థులు, కలశాల ప్రొఫెసర్లు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే విధానమైన పాలసీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇండియన్ వెటర్నరీ అసోసియేషన్ పిలుపు మేరకు చేపట్టిన నిరశనలో నిరశన కారులైన పశువైద్య విద్యార్థులు ,ప్రొఫెసర్లు మాట్లాడుతూ కర్నాటక జూలో విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ సమైక్య రెడ్డి జంతువులు దాడిలో గాయపడి మృత్యువాత పడ్డారు. అలాగే గుజరాత్ జూలో ఏనుగులు దాడిలో డాక్టర్ వైశాక్ అనే అధికారి మృతిచెందారని వారు పేర్కొన్నారు. వారికి ప్రభుత్వం నుండి మేలైన పరిహారం ఇతర సౌకర్యాలు కల్పించ లేదని వారు ఆక్షేపించారు. విధి నిర్వహణ లో ఉన్న వైద్యాధికారులు మృతి చెందినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విచారకరమని ,దేశ వ్యాప్తంగా వైద్యాధికారులకు రక్షణ కల్పిస్తూ, వారి కుటుంబాలకు ఆదుకునే చట్టాలు ,ఆర్థిక చేయూత అందించే విధంగా పాలసీలు రూపొందించాలని డిమాండ్ చేశారు. నిరశనలో పశు వైద్యకళాశాల ఇంచార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ మాలకొండయ్య, విద్యార్థి వ్యవహారాల అధికారి వై ఆర్ అంబేద్కర్, టెక్నికల్ అధికారి డాక్టర్ మురళీ ధర్, డాక్టర్ గంగునాయుడు, పశువైద్య విద్యార్థులు ప్రభృతులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో పశువైద్య విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఇంచార్జి అసోసియేట్ డీన్ సూచించారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే తోయక

కురుపాం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ప్రజా దర్బార్ వలన ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారము అవుతున్నాయని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరిఅన్నారు. సోమవారం గుమ్మలక్ష్మీపురంలో తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినతి పత్రాల ఎమ్మెల్యేకు సమర్పించారు. గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలు, సంక్షేమ పథకాల అమలు వంటి వివిధ అంశాలపై ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే వాటిని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రెండు పూటలా పనిచేసి తగిన వేతనం పొందండి : ఎంపీడీవో



వేపాడ,ఏప్రిల్ 6, ప్రభాతవార్త: ఉపాధి వేతన దారులు రెండు పూటలు పనిచేసి పనికి తగిన వేతనం పొందాలని ఎంపీడీవో సి హెచ్ సూర్యనారాయణ కోరారు. సోమవారం బాణాది,జాకేరు సచివాలయం పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు ఎంపీడీవో పరిశీలించారు. వేతనదారులకు ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. అలాగే సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. పెండింగ్ ఉన్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను వెంటనే పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ రథం ప్రతి గ్రామానికి నెలకు ఒక రోజు వస్తుందని ఆరోజు ప్రజల దగ్గర ఉన్న ప్లాస్టిక్, పనికిరాని వస్తువులు స్వచ్ఛ రథంనకు అందిస్తే వారికి ఇంట్లో ఉపయోగపడే వస్తువులు అందిస్తారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని పంచాయతీ కార్యదర్శులకు సచివాలయం సిబ్బందికి సూచించారు.

## రైతుల అభివృద్ధికి సాగునీటి సంఘాలు అవసరం



భోగాపురం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : భోగాపురం గ్రామంలో నిర్వహించిన నీటి భద్రత సాగునీటి సం ఘాల బాధ్యత కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్య క్రమంలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టిడిపి ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, రైతుల అభివృద్ధికి సాగునీటి సంఘాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడం, భద్రపరచడం ద్వారా భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా చూడా లని సూచించారు. రైతులు సమన్వయంతో పనిచేస్తూ నీటి పంపిణీని సముచితంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా సాగునీటి సదుపాయాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. గ్రామస్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కలెక్టర్ రామసుందర్ రెడ్డి ఎంపిడిఓ స్వరూపారాణి జనసేన నాయకులు పడాల శ్రీను టీడీపీ గ్రామ అధ్యక్షుడు బొద్ద హరిబాబు యూనిట్ ఇంచార్జ్ బొద్ద రమణబాబు తెలుగుయువత పసుపులేటి లోకేష్ పల్లంట్ల జగదీష్ పల్ల రాంబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్. కోట మండల ప్రత్యేకాధికారులు వీరే..

లక్కవరపుకోట, ఏప్రిల్ 6, ప్రభాత వార్త: గ్రామపంచాయతీల్లో సర్పంచులకు ఈనెల 2వ తేదీతో వారి పదవీకాలం ముగియడంతో వారి స్థానాల్లో ప్రభుత్వం ప్రత్యేక అధికారుల నియామకం చేపట్టింది. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ఆదేశాల మేరకు లక్కవరపుకోట మండలంలోని 31 గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీఓ ఎ.భాస్కరరావు ఓ ప్రకటనలో తెలిపారు. కళ్ళేంపూడి, ఎల్.కె.ఎస్.పురం గ్రామ పంచాయతీలకు ఎంపీడీఓ ఎ.భాస్కరరావు, భీమాలి పంచాయతీకి మండల ఇంజనీరింగ్ అధికారి (పి.ఆర్) జి.వీరలక్ష్మి, చందలూరు, గనివాడ, గేదెలవానిపాలెం, కల్లేపల్లి గ్రామపంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓ (పి.ఆర్) కె.వి.ఎస్.ఎస్.కుమార్, అలాగే గంగుపూడి, కొట్యాడ, శ్రీరాంపురం, తామరపల్లి పంచాయతీలకు గానూ ఇరిగేషన్ ఏ.ఈ కే.హనుమంతరావు, గొల్జాం, ఖాసాపేట, లింగంపేట పంచాయితీలకు డిప్యూటీ ఎంపీడీఓ(ఎస్.జి.ఎస్.డబ్ల్యూ) కే.మహాలక్ష్మినాయుడు, కే.యం.పాలెం, మల్లివీడు పంచాయతీలకు పశు వైద్యాధికారిణి ఎం.తులసి, లచ్చంపేట, పోతంపేట గ్రామపంచాయతీలకు ఏఓ(పి.ఆర్ ఆర్.డి) ఎమ్.వి.ఎ.దొర, అలాగే లక్కవరపుకోట, మార్లాపల్లి, నర్సంపేట, తలారి గ్రామపంచాయతీలకు గానూ ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ ఆర్.సన్యాసిరావు, దాసుళ్ళపాలెం, కిత్తన్నపేట, రంగారాయపురం గ్రామపంచాయతీలకు గాను పశు వైద్యాధికారి ఎస్.దేవరాజు, అలాగే జమ్మాదేవిపేట, రంగాపురం గ్రామపంచాయతీలకు పశు వైద్యాధికారి ఎస్.సత్యనారాయణ, అలాగే రేగ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిగా తహసిల్దార్( ఎఫ్.ఎ.సి) టి.రమేష్, రెల్లిగవిరమ్మపేట, సంతపేట, వీరభద్రపేట గ్రామ పంచాయతీలకు గానూ మండల వ్యవసాయ అధికారి వి.హరికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు పేర్కొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

మెరకముడిదాం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలంలో క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని బుధరాయవలస ఎస్ఐ జె.లోకేష్ కుమార్ అన్నారు.సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు.ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధమని ఇది ఆర్థికంగా, సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందన్నారు.ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.క్రికెట్ బెట్టింగ్‌ల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. శ్రమించకుండా వచ్చే నగదు వెనుక అనేక నష్టాలు దాగి ఉండడంతో పాటు కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు.యువత,విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు.మండల వ్యాప్తంగా బెట్టింగ్ లపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కావునా పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. అలాగే అనుమానిత వ్యక్తుల మొబైల్ ఫోన్స్ నందు బెట్టింగ్ యాప్స్ గురించి తనిఖీలు చేసి ప్రత్యేక మెగాను ఉంచడమైనది, బెట్టింగ్ కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే స్టేషన్ కి ఫిర్యాదు చేయాలని కోరారు.


**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

**e-Proc. Short / NIT No.948/01/E/TO/2026-27, Dt.02-04-2026**

Supply delivery of Computer / Stationary items, S/D Fixing of Bobcat Vehicles Tyres Rims, Development of existing Burial ground (15th Fc), Desilitation of Drain, precast Prestressed Compound Wall, CC Road, CC Drain etc., under General fund Est Cost Rs. 69.71 Lakhs.

| | | |
|---|---|---|
| Download start date & time | Dt.07-04-2026 from 3.30 P.M. | Dt.07-04-2026 from 3.30 P.M. |
| Download end date & time | Dt.15-04-2026 upto 3.30 P.M. | Dt.22-04-2026 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.15-04-2026 upto 4.00 P.M. | Dt.22-04-2026 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.15-04-2026 after 4.30 P.M. | Dt.22-04-2026 after 4.30 P.M. |

**Contact Nos. 9849908295, 9849907020.**
Further details can be seen at www.apeprocurement.gov.in
COMMISSIONER

07-04pg10.qxd:07-04pg10.qxd 1/1/02 6:10 AM Page 1



# ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో మెడల్స్ హంట్ : ఫైనల్లో ప్రీతి పవార్



కాంస్యంతో సరిపెట్టిన నిఖత్ జరీన్

**ఉలాన్ బాతర్:** మంగోలియాలోని ఉలాన్‌బాతర్‌లో జరుగుతున్న 2026 ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్లు జోరుచూపుతున్నారు. ప్రీతి పవార్‌తో పాటు పలువురు ఫైనల్ చేరారు. సెమీస్‌కు చేరుకోవడం ద్వారా మహిళల 51 కేజీల విభాగంలో మెడల్ ఖాయం చేసుకున్న హైదరాబాదీ బాక్సర్, మాజీ ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్.. ఫైనల్ చేరడంలో విఫలమైంది. సెమీస్‌లో చైనాకు చెందిన పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ వు యు చేతిలో పరాజయం ఎదురైంది. ఆరంభంలో చక్కగా డిఫెండ్ చేసిన నిఖత్‌జరీన్.. చైనా బాక్సర్ దాడికి ఎదురునిలవలేకపోయింది. ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బోర్గోహైన్.. మహిళల 75కిలోల విభాగంలో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అజీజా జోకిరోవా చేతిలో పరాజయం పాలైంది. మహిళల 80 కేజీల విభాగంలో ఒలింపియన్ పూజా రాణి కూడా ఓటమితో కాంస్యపతకాలతో సరిపెట్టారు.

మహిళల 54 కేజీల విభాగంలో ఫైనల్ చేరిన ప్రీతి పవార్..పారిస్ ఒలింపిక్ కాంస్య పతక విజేత ఏజీ ఇమ్ (కొరియా)ను ఓడించింది. ఇమ్‌తో జరిగిన పోరులో ప్రీతి పవార్ మూడు రౌండ్లలోనూ ఆధిపత్యం చెలాయించింది. రెఫరీల ఏకగ్రీవ నిర్ణయంతో 5-0 తేడాతో విజయం సాధించింది. స్వర్ణం కోసం ప్రీతి పవార్... మూడుసార్లు బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ సియావోవెన్‌తో తలపడనుంది. 2026 ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్స్‌కు చేరిన బాక్సర్లు కామన్వెల్త్ గేమ్స్, ఆసియా గేమ్స్‌కు నేరుగా అర్హత సాధిస్తారు.అరుంధతి 4-1తో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఓయ్షా టోయిరోవాపై విజయం సాధించి ఆకట్టుకుంది. ఫైనల్లో కజకిస్తాన్ బాక్సర్ బకిత్ సెయిడిష్‌తో తలపడనుంది. మహిళల 48, 57 కిలోల విభాగాల్లో ప్రపంచ ఛాంపియన్లు మీనాక్షి హుడా, జాస్మిన్ లాంబోరియాలతో సహా పలువురు భారతీయ బాక్సర్లు సెమీఫైనల్స్‌లో పోటీపడనున్నారు. పురుషుల విభాగంలో లోకేశ్ (85 కేజీలు), ఆకాశ్ (75 కేజీలు), హర్ష్చౌధరీ (90 కేజీలు) సెమీఫైనల్లోకి దూసుకెళ్లారు. తద్వారా కనీసం కాంస్య పతకాలను ఖరారు చేసుకున్నారు.



## డ్రాలతో సరిపెట్టిన ప్రజ్ఞానంద
# మలిదశపై భారీ ఆశలు

**పెయియా (సైప్రస్):** క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద డ్రాలతో కొనసాగుతున్నాడు. ఫాబియానో కరువానా (అమెరికా)తో జరిగిన ఏడో రౌండ్ గేమ్‌ను ప్రజ్ఞానంద 38 ఎత్తుల్లో డ్రాగా ముగించాడు. అతనికిది అయిదో డ్రా. ప్రస్తుతం ప్రజ్ఞానంద 3.5 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నాడు. క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో ఇంకా ఏడు రౌండ్లు మిగిలిఉన్నాయి. మొదటి దశలో డ్రాలతో సరిపెట్టిన ప్రజ్ఞానంద... పరిస్థితిని తన వైపుకు తిప్పుకోవడానికి రెండోదశలో మిగిలిన ఏడు గేమ్‌ల్లో విజయాలతో దూసుకుపోవడంపై దృష్టి సారించాడు. ఎనిమిదో రౌండ్‌లో డచ్ ఆటగాడు అనీష్ గిరితో తలపడనున్నాడు. ప్రస్తుతం ఇద్దరూ కూడా 3.5 పాయింట్లతో సమవుజ్జీగా ఉన్నారు. తొలి రౌండ్‌లో అనీష్ గిరిపై విజయంతో ప్రారంభించిన ప్రజ్ఞానంద, రెండో విజయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఎనిమిదో రౌండ్‌లో ప్రజ్ఞానంద తెల్ల పావులతో గిరితో తలపడనుండగా, సిందరోవ్ ఎసిపెంకోతో పోరాడాల్సి ఉంది. ఇప్పటివరకు, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన జవోఖిర్ సిందరోవ్ ఐదు గేమ్‌లు గెలిచి, మిగిలిన రెండు గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అమెరికాకు చెందిన ఫాబియానో కరువానా 4.5 పాయింట్లతో తరువాతి స్థానంలో ఉన్నాడు.









# జైశ్వాల్, సూర్యవంశీ జోడీకి ముంబై సవాల్

## గువహాటి వేదికగా థ్రిల్లర్ మ్యాచ్ • బలాబలాల్లో సమానం • విజయం ఎవరి వశం?

**గువహాటి:** కాసుల క్రికెట్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నేడు ఉత్కంఠ పోరు జరగనుంది. వరుస విజయాలతో జోరు మీదున్న రాజస్థాన్ రాయల్స్... 5సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్‌తో బర్సపారా స్టేడియంలో తలపడనుంది. లోకల్ టాలెంట్‌తో దుమ్మురేపుతున్న రాజస్థాన్ రాయల్స్.. ఐపీఎల్ కొత్త సీజన్‌ను గ్రాండ్‌గా ఆరంభించింది. తొలి మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై గ్రాండ్ విక్టరీ కొట్టిన ఆర్ఆర్... అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ఉత్కంఠభరిత పోరులో ఆరు పరుగుల తేడాతో గెలుపొందింది. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ అంచనాలకు తగట్లు చక్కని శుభారంభాలు ఇస్తున్నారు. ఇద్దరూ గొప్పఫామ్‌తో పరుగుల వేటలో ఉన్నారు. కెప్టెన్ రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ కూడా ఫామ్‌లో ఉండడం కలిసివచ్చే అంశం. హార్డ్ హిట్టర్ హెట్మెయర్ తన స్థాయికి తగ్గ మెరుపు ఇన్నింగ్స్ చూపితే తిరుగుండదు. అయితే ముంబై బౌలింగ్ వీరికి సవాల్‌గా మారనుంది. సూపర్ ఆల్‌రౌండర్లు ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా అర్చర్, బర్గర్‌లతో కూడిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ వైవిధ్యంగా ఉంది.

| ఐపీఎల్‌లో నేటి మ్యాచ్ | |
|---|---|
| రాజస్థాన్ రాయల్స్ V/S ముంబై ఇండియన్స్ | రాత్రి 7.30 గం.లకు |

మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో ఓటమితో ముంబై ఇండియన్స్ బరిలోకి దిగుతోంది. గత మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యం జట్టు కొంపముంచింది. రోహిత్‌శర్మ, ర్యాన్ రికల్టన్, తిలక్‌వర్మ, నమన్ ధీర్ బ్యాటింగ్‌కు పనిచెప్పాల్సి ఉంటుంది. కేకేఆర్‌పై ఛేజింగ్‌లో చూపిన తెగువ మరోసారి రిపీట్ చేయాలని చూస్తోంది. సూర్యకుమార్ గత మ్యాచ్‌తో ఫామ్‌లోకి వచ్చాడు. హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌కు అందుబాటులోకి వస్తే బ్యాటింగ్ మరింత పటిష్టమవుతుంది. మరో సూపర్ ఆల్‌రౌండర్ మిచెల్ సాంట్నర్ ఇటు బౌలింగ్, అటు బ్యాటింగ్‌లో జట్టుకు కొండంత అండ. ఇక జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, శార్దూల్ ఠాకూర్‌లతో కూడిన పేస్ అటాక్ ఏ జట్టుకు లేని విధంగా అత్యుత్తమంగా ఉంది.

**హెడ్ టు హెడ్**

రాజస్థాన్ రాయల్స్‌తో పోలిస్తే ముంబై ఇండియన్స్ ఒకింత బలమైన జట్టు. రెండు జట్లలోనూ హార్డ్‌హిట్లర్లు ఉండడంతో క్రికెట్ అభిమానులకు పరుగుల విందు ఖాయం. ఇరు జట్లు ఇప్పటివరకు 31 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. ముంబై ఇండియన్స్ 16 మ్యాచ్‌ల్లో, రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఒక మ్యాచ్‌లో ఫలితం రాలేదు.

**పిచ్ రిపోర్ట్**

గువహాతి పిచ్‌పై స్వింగ్ ఉంటుంది. సీమర్లు.. బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. బౌండరీలు కాస్త చిన్నగా ఉండడంతో భారీ స్కోర్లు ఖాయం. రెండోసారి బ్యాటింగ్ చేసే జట్టుకు అనుకూలంగా ఉంటుంది.

**రాజస్థాన్‌రాయల్స్ (అంచనా):** యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), షిమ్రాన్ హెట్మెయర్, ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాండ్రే బర్గర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ; **ఇంపాక్ట్ ప్లేయర్:** రవి బిష్ణోయ్

**ముంబై ఇండియన్స్ (అంచనా):** రోహిత్ శర్మ, ర్యాన్ రికెల్టన్(వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్, నమన్ ధీర్, షెర్ఫానే రూథర్ ఫోర్డ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, ట్రెంట్ బౌల్ట్,జస్ప్రీత్ బుమ్రా; **ఇంపాక్ట్ ప్లేయర్:** దీపక్ చాహర్

# భారత్ టెన్నిస్ జట్టుకు సానియా విష్



**ఢిల్లీ:** బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా/ఓషియానియా గ్రూప్-1 టెన్నిస్ టోర్నీలో పాల్గొనే భారత టెన్నిస్ జట్టు దేశం గర్వపడే విజయాన్ని అందుకోవాలని సానియా మీర్జా ఆకాంక్షించారు. జట్టుకు బెస్ట్ విషెస్ చెప్పారు.దేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. మీరందరూ బాగా రాణించాలని, మీరు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని, నూటికి నూరు శాతం కృషి చేసి కప్ సాధించాలని తాను ఆశిస్తున్నట్లు సానియా తెలిపింది. బిల్లీ జీన్ కింగ్ కప్ ఆసియా/ఓషియానియా గ్రూప్-1 టోర్నీకి ఢిల్లీ ఆతిథ్యం ఇస్తోంది. నేటినుండి 5 రోజుల పాటు న్యూఢిల్లీలోని డీఎల్‌టిఎ స్టేడియంలో జరగనుంది. అంకితా రైనా, సహజ యమలపల్లి, వైష్ణవి అడ్కర్, శ్రీవల్లి భమిడిపాటి, రుతుజ భోస్లే, వైదేహి చౌధరి... భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహిళల టెన్నిస్ ప్రపంచ కప్‌గా పిలువబడే ఈ టోర్నమెంట్‌లో ఆరు దేశాలు రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో పోటీపడతాయి, ఇందులో అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు నవంబర్‌లో జరిగే బిల్లీ జీన్ కింగ్ కప్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తాయి. ఆతిథ్య దేశం భారత్‌తో పాటు ఇండోనేషియా, రిపబ్లిక్ ఆఫ్ కొరియా,మంగోలియా, న్యూజిలాండ్, థాయిలాండ్ బరిలోకి దిగుతున్నాయి. వరల్డ్ గ్రూప్ ఆశలను సజీవంగా ఉంచుకోవడానికి భారత్ మొదటి రెండు స్థానాల్లో నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# సింధూ, లక్ష్యసేన్‌పై టైటిల్ ఆశలు



**నింగ్‌బో:** చైనాలోని నింగ్‌బోలో నేటి నుంచి బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్ జరగనుంది. భారత డబుల్స్ జోడీ చిరాగ్ శెట్టి, సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి గాయం కారణంగా వైదొలిగారు. భారత స్టార్ షట్లర్లు లక్ష్యసేన్, పీవీ సింధూపైనే ఆశలన్నీ. ఆల్‌ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచిన లక్ష్యసేన్... ఈ టోర్నీలోనూ సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. 61 ఏళ్ల నిరీక్షణకు తెరదించి టైటిల్ సాధించడంపై దృష్టి సారించాడు. 1965 ఆసియా ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్‌లో దినేష్ ఖన్నా విజేతగా నిలిచాడు. అప్పటినుంచి ఈ టైటిల్ భారత షటర్లను ఊరిస్తూనే ఉంది. లక్ష్యసేన్... తొలి రౌండ్‌లో హాంకాంగ్‌కు చెందిన లీ చెక్ యూతో తలపడనున్నాడు.

ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్‌షిప్, స్విస్ ఓపెన్‌లకు దూరమైన రెండుసార్లు ఒలింపిక్స్ మెడలిస్ట్ పీవీ సింధూ...కొద్ది విరామం తర్వాత ఈ టోర్నీలో బరిలోకి దిగుతున్నది. మలేషియాకు చెందిన వాంగ్ లింగ్ చింగ్‌తో తొలి రౌండ్‌లో పోటీపడనుంది. సింధూతో పాటు ఉన్నతి హూడా, తన్వి శర్మ, మాల్వాక బన్సోద్.. మహిళల సింగిల్స్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. కాగా భుజం గాయం నుంచి కోలుకుని తిరిగివస్తున్న హెచ్.ఎస్.ప్రణయ్.. తొలి రౌండ్‌లో క్వాలిఫయర్‌తోతలపడనుండగా, కిదాంబి శ్రీకాంత్ సింగపూర్‌కు చెందిన ఎనిమిదో సీడ్ లోహ్ కీన్ యూతో పోటీపడతాడు. యూఎస్ ఓపెన్ ఛాంపియన్ ఆయుష్ శెట్టి, చైనాకు చెందిన ఐదవ సీడ్ లీ షి ఫెంగ్‌తో తలపడనున్నాడు.

# లాభాలతో స్టాక్ మార్కెట్ల కళకళ

## యుద్ధవిరమణ ప్రతిపాదనలతో సెన్సెక్స్, నిఫ్టీకి ఊతం

**ముంబయి, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలో లాభాలతో కళకళలాడాయి. శాంతి చర్చలతో అమెరికా, ఇరాన్ మధ్యఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టవచ్చన్న సానుకూల అంచనాలు ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ఈ సానుకూల పరిణామాలతో అన్ని రంగాల్లో కొనుగోళ్ల మద్దతు లభించింది. సోమవారం ట్రేడింగ్ ముగిసేసరికి, సెన్సెక్స్ 787 పాయింట్లు లాభపడి 74,106.85 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, నిఫ్టీ 255 పాయింట్లు వృద్ధి చెంది 22,968.25 వద్ద ముగిసింది. అమెరికా, ఇరాన్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికేందుకు ఒక ప్రతిపాదన సిద్ధమైనట్లు వచ్చిన నివేదికలు మార్కెట్లకు ఊతమిచ్చాయి. రెండు దశల్లో ఈ ఒప్పందం కుదరనుండగా, 15 నుంచి 120 రోజుల్లో తుది కాల్పుల విరమణ ఒప్పందంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

అణు కార్యక్రమాలపై పరిమితులు, ఆంక్షల ఉపశమనం వంటి అంశాలు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గితే ప్రపంచ మార్కెట్లు స్థిరపడతాయని, ముఖ్యంగా ఇంధన ధరలు అదుపులోకి వస్తాయని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. నిఫ్టీలో



ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, టైటాన్ కంపెనీ షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. కన్‌స్ట్రక్షన్, బ్యాంకింగ్ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి.నిఫ్టీ మిడ్‌క్యాప్ 1.52శాతం, స్మాల్‌క్యాప్ 1.29 శాతం మేర లాభపడ్డాయి. అయితే, ముడిచమురు ధరల్లో అస్థిరత కారణంగా ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ మాత్రం కొంత వెనుకబడింది.యాక్సిస్‌బ్యాంకు 3.94శాతం, ఎల్‌అండ్‌టి 3.19, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.68శాతం చొప్పున పెరిగాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రం 3.41శాతం క్షీణించి షేరుధర 1304.75కి చేరింది.

బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.30శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ కూడా 1.10శాతం ఎగబాకింది. విదేశీ కరెన్సీ మార్పిడి మార్కెట్‌లో డాలరుతోరూపాయి మారకం విలువలు 93.03కి చేరింది. అంతకుముందురోజు 93.18 నుంచి గణనీయంగా పటిష్ఠపడింది. ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ జూన్‌నెల సెటిల్‌మెంట్‌కోసం 1.02శాతం పెరిగి రూ.1,51,207కి చేరాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు 57 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 108.46 డాలర్లుగా కొనసాగింది.ఈస్టర్‌డే కావడంతో యూరోపియన్ మార్కెట్లు మూతపడ్డాయి. జపాన్ దక్షిణకొరియా స్టాక్స్ గణనీయంగా పెరిగాయి. బ్యాంకింగ్ రంగంలో హెచ్‌డిఎఫ్‌సి ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు,ఎయు స్మాల్ ఫైనాన్స్‌బ్యాంకు, ఆర్బీఎల్ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకోబ్యాంకు, ఎల్‌అండ్‌టి, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు భారీ లాభాలు పొందాయి.

# 33 పైసలు బలపడిన దేశీయ కరెన్సీ



**ముంబయి, ఏప్రిల్ 6:** డాలరుతో రూపాయి మారకం విలువలు బలపడుతున్నాయి. సోమవారం ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజి ట్రేడింగ్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 33 పైసలు బలపడి 92.85వద్ద ముగిసింది. ఆర్‌బిఐ కట్టడి నిబంధనలు, డాలర్ల నిల్వలపైనా ఆంక్షలు విధించడంతో రూపాయి కొంత బలపడింది. బ్యాంకులు నికర ప్రారంభ నిల్వ డాలర్ల పొజిషన్లు 100 మిలియన్ డాలర్లుగా నిర్ధారించింది. ప్రపంచ దేశాల్లో ఉద్రిక్తతలు, అనిశ్చితిలు ఉన్నప్పటికీ ఆర్బీఐ విధించిన ఆంక్షలు ఫలితాలిచ్చాయి. ఫోరెక్స్ ట్రేడర్లు మాట్లాడుతూ దేశీయంగా ఇటీవలికాలంలో తీవ్ర ఒత్తిడికి లోనయింది. ఈక్విటీ మార్కెట్లనుంచి ఎక్కువ విత్‌డ్రాలే డాలర్‌ను పటిష్టంచేసాయని, ముడిచమురుధరలు పెరగడం, ధరలు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేయడం వంటి వాటితో రూపాయి ఒత్తిడికి లోనయినట్లు వెల్లడించారు. ఫోరెక్స్ కౌంటర్లలో రూపాయి 93.13 వద్దప్రారంభం అయిత క్రమేపీ పటిష్టం అవుతూ 92.85వద్దకు చేరింది. చివరకు 33 లాభపడింది. గతవారాంతంలో రూపాయి భారీగా లాభపడింది. 152 పైసలు లాబపడి డాలరుతో రూపాయి మారకం 93.18గా కూడా నమోదయింది. ఆర్బీఐ చేపట్టిన కార్యాచరణ ఫలితాలిస్తున్నాయి. డాలర్ పొజిషన్లు ఏప్రిల్ 10 గడువు విధించింది. రానున్న కాలంలో డాలరుతో రూపాయి మారకం విలువలు 91.50 నుంచి 92 రూపాయలుగా ఉంటుందని సిఆర్‌ఫోరెక్స్ అడ్వయిజర్స్ ఎండి అమిత్‌పభారి వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ ధోరణులు, వాణిజ్యలోటు, కరెంటుఖాతాలోటు, ఆర్థిక పరిపుష్టి వంటివికూడా రూపాయి పటిష్టతకు దోహదంచేస్తాయని ఆయన అన్నారు.



# రికార్డుస్థాయిలో డిజిటల్ చెల్లింపులు

**ముంబయి, ఏప్రిల్ 6:** భారత్‌లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త రికార్డులు సాధిస్తోంది. 2025సంవత్సరంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ ద్వారా జరిగిన లావాదేవీలు 33 శాతం వృద్ధిచెంది 228.5 బిలియన్లకు చేరాయి. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ.299.74 ట్రిలియన్లుగా నమోదైంది. వరల్డ్‌లైన్ సోమవారం విడుదల చేసిన తన నివేదికలో వెల్లడించింది. వ్యాపారులకు జరిపిన చెల్లింపులు 34 శాతం పెరిగి 143.82 బిలియన్లకు చేరాయి.

మరోవైపు, యూపీఐ సగటు లావాదేవీ విలువ (యావరేజ్ టికెట్ సైజ్) 9 శాతం తగ్గి రూ.1,314కు చేరింది. ముఖ్యంగా వ్యాపారుల వద్ద జరిపే చెల్లింపుల సగటు విలువ రూ.592కు పడిపోవడం గమనార్హం. గతంలో నగదుతో జరిపిన వీధి వ్యాపారుల వద్ద కొనుగోళ్ల వంటి చిన్న చిన్న చెల్లింపులు కూడా డిజిటల్ పరిధిలోకి వస్తున్నాయని ఇది సూచిస్తోందని నివేదిక పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల కోసం మౌలిక సదుపాయాలు కూడా భారీగా పెరిగాయి. 2025లో యూపీఐ క్యూఆర్ కోడ్‌ల సంఖ్య 15 శాతం పెరిగి 731.38 మిలియన్లకు చేరింది. భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ పరిణితిలో కొత్తదశకు చేరుకుంటోందని వరల్డ్‌లైన్ ఇండియా సీఈవో రమేష్ నరసింహన్ తెలిపారు.

మరోవైపు,భారత్ బిల్‌పే ద్వారా జరిగే రికరింగ్ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి. దీని లావాదేవీల సంఖ్య 40 శాతం పెరిగి 3.05 బిలియన్లకు, వాటివిలువ 93శాతం వృద్ధితో 14.84 ట్రిలియన్లకు చేరింది.ఎడ్యుకేషన్ ఫీజులు, బీమా, ఈఎంఐల వంటివి దీని ద్వారా చెల్లించడం పెరుగుతోందని నివేదిక వివరించింది. ఇదే సమయంలో క్రెడిట్ కార్డు లావాదేవీలు 27 శాతం పెరగ్గా, చిన్న లావాదేవీలు యూపీఐకి మళ్లడంతో డెబిట్ కార్డుల వాడకం 23 శాతం తగ్గింది.

# 30 రోజుల వ్యాలిడిటీతో టెల్కోలు రెడీ

**ముంబయి, ఏప్రిల్ 6:** వినియోగదారులను ఆకట్టుకునేందుకు టెల్కోలు కొత్త కొత్త ఆఫర్లుప్రవేశపెడుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వరంగంలోని బిఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్‌ప్లాన్ మళ్లీప్రారంభించింది. కేవలం ఒక్కరూపాయికే 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2 జిబి డేటా అపరిమిత కాల్స్‌ను ప్రకటించింది. ఐపిఎల్ సీజన్ కావడంతో డేటా వినియోగంఎ క్కువ ఉంటుందన్న లక్ష్యంతో టెల్కోలు అదనపు బెనిఫిట్లు అందిస్తున్నాయి. బిఎస్ఎన్ఎల్ అయితే కొత్త కస్టమర్లకు మాత్రమే ఈ ప్లాన్ వర్తింపచేస్తోంది.

ఇక టెల్కోల్లో అగ్రగామిగా కొనసాగుతున్న రిలయన్స్‌జియో యూజర్లకు 30రోజుల వ్యాలిడిటీతో రీఛార్జి ప్లాన్ ప్రారంభించింది. రోజుకు 1.5 జిబి డేటా అపరిమిత కాల్స్‌తోపాటు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. రూ.339 రీఛార్జితో నెలరోజుల వ్యాలిడిటీ ఉంటుందని వెల్లడించింది. పార్లమెంటులో ఆప్ ఎంపి రాఘవ్‌ఛద్దా 28 రోజుల వ్యాలిడిటీపై ప్రశ్నలు వేయడంతో ఇపుడు టెల్కోలు 30 రోజుల వ్యాలిడిటీకి మారుతున్నాయి.ముందుగా బిఎస్ఎన్ఎల్ ఆతర్వాత జియోలు ఈ ప్లాన్లు అమలుచేస్తున్నాయి.



కొన్ని కంపెనీలు 30రోజులు వ్యాలిడిటీ ఉన్నప్పటికీ పరిమితంగానే అందిస్తు న్నాయి. ఇతరత్రా ఎయిర్‌టెల్, వొడాఫోన్‌ఐడియా, ఎంటిఎన్ఎల్ కంపెనీలు నెలరోజుల వ్యాలిడిటీ ఉన్న రీఛార్జి ప్లాన్లు ప్రకటించేందుకు సిద్ధం అవుతు న్నాయి. అదనపు సదుపాయాలు, టాక్‌టైమ్, డేటా వంటి ఆఫర్లతో ఈ కొతనత రీఛార్జి ప్లాన్లు వస్తున్నాయి.

# బులియన్ మార్కెట్‌పై మధ్యప్రాచ్య యుద్ధం ఎఫెక్ట్

**ముంబయి, ఏప్రిల్ 6:** బులియన్‌మార్కెట్‌పై మధ్యప్రాచ్యం ఉద్రిక్తతల ప్రభావం ఎక్కువగానే ఉంటున్నది. మార్కెట్లలో 24 కేరట్ల పదిగ్రాముల బంగారం సోమవారం రూ.1,50,660గా కొనసాగితే 22 కేరట్ల బంగారం పదిగ్రాములు రూ.1,38,100 గాను 18కేరట్ల బంగారం 1,12,990గాను కొనసాగింది.దేశంలోని ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరు, హైదరాబాద్, కేరళ, పూణెనగరాల్లో ఇవే ధరలు కొనసాగుతుంటే ఢిల్లీలో మాత్రం తులంబంగారం 15,0810,చెన్నైలో 1,52,620గా కొనసాగింది. ఇక వెండిపరంగా చూస్తే దేశంలో సగటు ధరలు కిలో ఒక్కింటికి 2.60 లక్షలుగా ఉంది. ఈధరలు చెన్నై, హైదరాబాద్‌లలో ఒకే విధంగా ఉంటే ముంబయి, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరు నగరాల్లో రూ.2,50 లక్షలుగా మాత్రమే కొనసాగుతున్నాయి.

కిలో ఒక్కిం టికి ఐదువేలు పెరిగినట్లు



అంచనా. ఈ నెల ఒకటో తేదీ ఒక్కరోజు మాత్రమే రూ.15 వేలు పెరిగిన వెంట ఆపై కొంతమేర తగ్గుతూ వచ్చి సోమవారం నాటికి రూ.2.50 లక్షలవద్ద స్థిరపడింది. ఎంసిఎక్స్‌లో బంగారం ధరలు రూ.1,51,113 గా కొనసాగాయి.

ఎంసిఎక్స్‌లో వెండి ధరలు మేనెల ఫ్యూచర్స్ రూ.2,35,150గా కొనసాగాయి. ముందురోజుతో పోలిస్తే 2655 పెరిగిందని అంచనా. అలాగే అమెరికాలోకూడా పసిడిధరలు గ్రాము 154 డాలర్లుగా కొనసాగాయి.

## డెల్లాయిట్ ఇండియా ట్యాలెంట్ సర్వే
# ఈ ఏడాది జీతాల పెంపు 9.1శాతం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** భారత కార్పొరేట్‌రంగంలో ఈసారి ఉద్యోగుల జీతాలు 9.1శాతంపెరగవచ్చని గత ఏడాది 9శాతంతో పోలిస్తే స్వల్పంగా పెరుగుతుందని డెల్లాయిట్ ఇండియా ట్యాలెంట్ ఔట్‌లుక్ 2026లో ప్రకటించింది. జనవరి ఫిబ్రవరినెలల్లో నిర్వహించిన సర్వే ఆధారంగా వివిధ సంస్థలనుంచి అభిప్రాయ ఏకరణ జరిపింది. ఏడురరంగాలు, మరో 27 సబ్ సెక్టార్లనుంచి ఈ సర్వే నిర్వహించింది. ఎక్కువగా ముఖ్యంగా మానవ వనరుల విభాగం అధికారులు, సీనియర్ హెచ్ఆర్ లీడర్లతోనే ఈ సర్వే నిర్వహించింది. కంపెనీల్లో కూడా పనితీరు రేటింగ్స్‌లో మార్పులు ఉన్నాయని గుర్తించింది. అత్యధిక రేటింగ్ ఐదు పాయింట్ల పనితీరు స్కేలు 2025లో ఏడుశాతంగా ఉంటే 2024లో పదిశాతం ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తేల్చింది.

ఉద్యోగులకు 2025లో కేటగిరీల వారీగా 14శాతం వరకూ కూడా ప్రమోషన్‌లు లభించాయి. అదే అంతకుముందు సంవత్స



రంలో 12శాతంగా మాత్రమే ఉంది. ఇక ఉద్యోగులు తరచూ కంపెనీలు మారుతున్న ధోరణులు 2025లో 17.6శాతంగా ఉంది. అదే 2024లో 17.4శాతం నుంచి కొంతమేర మెరుగుపడినట్లు డెల్లాయిట్ సర్వేలో తేలింది. ఇటీవలికాలంలో వేతన పెంపు అనేది స్వల్పస్థాయిలోనే ఉంది. సెక్టార్ల వారీగా చూస్తే ఫార్మారంగంలో రికార్డు స్థాయిలో ఉంది. 2026లో 10.1శాతం, 2025లో 9.8 శాతంగా ఉంది. ఇక లైఫ్ సైన్సెక్ రంగంలో జీతాల పెంపు 9.9 శాతంగా ఉంది. ఉత్పత్తి రంగ కంపెనీలు సగటు వేతన పెంపు 9.8 శాతంగా ఉంది. 2025లో6 9.6శాతంగా ఉంది.

ఆటోమోటివ్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ ఉత్పత్తిదారులు 10.3 శాతంగా వేతనాలు పెంపు అందుకోగలిగారు. ఆర్థికసేవలరంగంలో మొత్తం 9.1శాతంగా పెంపుదల ఉంది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు కూడా 9.5శాతంగా ఉన్నాయి. అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల్లో మాత్రం రికార్డుస్థాయిలో ఉన్నాయి. 9.4శాతంగా ఉంది. టెక్నాలజీరంగంలో ఐటి కంపెనీలు 9.2శాతం మాత్రమే ఇచానచయి. ఐటి సేవలరంగ కంపెనీలు మాత్రం 6.9శాతానికి కుదించాయి. మొత్తం కార్పొరేట్‌రంగంలో తరచూ ఉద్యోగులు మారుతున్న వైఖరి 2025లో 17.6శాతంగా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.